




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 09 ఆదివారం మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 173

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







## 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

- ఫ్యూచర్ సిటీకి తెలంగాణ మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్
- నాగార్జునసాగర్ హైవే నుండి శ్రీశైలం హైవే మధ్య 7 మండలాలు 1,355 గ్రామాలను కలుపుతూ 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటి నిర్మాణం
- 1ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో వేలాది మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు
- 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామాల విస్తరణకు ఆర్ఆర్ఆర్

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ మంత్రివర్గం ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కోసం నాగార్జునసాగర్ హైవే నుండి శ్రీశైలం హైవే మధ్య 7 మండలాలు, 1,355 గ్రామాలను కవర్ చేస్తూ 30వేల ఎకరాలను అభివృద్ధి చేసేందుకు తాజాగా ఆమోదం తెలిపింది. హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిమితులను తెలంగాణలోని 11 జిల్లాలు, 104 మండలాలు, 1,355 గ్రామాలకు విస్తరించేందుకు ఔటర్-రింగ్ రోడ్ పరిమితుల మధ్య, ప్రాంతీయ రింగ్ రోడ్ బయట 2 కి.మీ వరకు విస్తరించడానికి ఈ మంత్రివర్గం పచ్చ జెండా ఊపింది. 6డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం 6 గంటల పాటు జరిగిన చర్చల తర్వాత మంత్రివర్గ నిర్ణయం తరెవెన్యూ మంత్రి పొంసుకుందని గులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణను మూడు జోన్‌లుగా విభజించా మని, ఇక్కడ తెలంగాణ ప్రధాన ప్రాంతం పరిమితుల్లో ఉందని అన్నారు. నుండి వరకు అలాగే దాని బయట 2 కి.మీ. బఫర్ జోన్‌గా గుర్తించబడిం దని, దీనిని తెలంగాణ పట్టణ ప్రాంతంగా గుర్తించి మిగిలినది గ్రామీణ తెలంగాణగా ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ శివార్లలోని 7 మండలాల్లోని 56 గ్రామాలను ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాంతంలో కొత్తగా విలీనం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెచ్ఎండీఏ పరిధిలోకి 332 కొత్త రెవెన్యూ గ్రామాలు చేరుతున్నాయని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల్లో విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యంలో వెనుకబడిన తరగతులకు (బిసి) 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రవేశపెట్టడంతో పాటు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టాలని కూడా నిర్ణయించారు. గురువారం జరిగిన ఆరు గంటల మంత్రివర్గ

## కాంగ్రెస్‌లో కోవర్టులు



- కాంగ్రెస్‌లో బీజేపీ ఏజెంట్లు?..బాంబ్ పేల్చిన రాహుల్‌గాంధీ!
- పార్టీలో ఉంటూ బీజేపీకి పనిచేస్తున్న వారిని గుర్తించాం
- గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు
- అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ ప్రసంగం

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రజల అంచానాలను అందుకోలేకపోవడానికి కాంగ్రెస్ నేతలే కారణమని ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పార్టీలో ఉంటూ బీజేపీకి పనిచేస్తున్న వారిని గుర్తించాలని ఆయన చేసిన సూచన సంచలనం రేపుతోంది. అటు గుజరాత్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సరైన దిశానిర్దేశం చేయలేకపోతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు పార్టీలో అంతర్మథనంలో పడింది. అహ్మదాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ప్రసంగించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ గత 20-30 ఏళ్లుగా ప్రజల అంచనాలను ఎందుకు అందుకోలేకపోయింది? దీనికి సమాధానం ఒక్కటే అని అన్నారు. గుజరాత్ నాయకత్వం, కార్యకర్తలు, జిల్లా, బ్లాక్ అధ్యక్షులలో రెండు రకాల నాయకులు ఉన్నారు. ఒక వర్గం నిజాయితీగా పనిచేస్తూ, ప్రజలను గౌరవిస్తూ వారి కోసం పోరాడు తున్నారు. పార్టీ సిద్ధాంతాన్ని తమ గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగుతున్నారు. ఇక రెండో రకం ప్రజలతో సంబంధాలు కొనసాగిం చకుండా వారితో దూరంగా ఉంటూ, కనీసం గౌరవం కూడా ఇవ్వరు. వీరిలో సగం మంది బీజేపీతో టచ్‌లో ఉన్నారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా బీజేపీ అధికారంలో ఉంది. ఈ పాలనలో రాష్ట్రం ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదని రాహుల్ విమర్శించారు. గుజరాత్ ప్రజలు కొత్త విజన్ కోసం ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తోందని రాహుల్ పేర్కొన్నారు. అయితే, ప్రజలకు సరైన మార్గం చూపించడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన అంగీకరించారు. బీజేపీకి 'బి-టీమ్' కాదని


## అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం

- మహిళలకు ఢిల్లీ ప్రభుత్వం శుభవార్త..
- మహిళా సమృద్ధి యోజనను
- త్వరలో అమలు చేస్తామన్న ఢిల్లీ సీఎం
- మంత్రివర్గం ఆమోదం: రేఖా గుప్తా

7



## ఇజ్రాయెల్ టూరిస్ట్‌పై సామూహిక అత్యాచారం



- ఒక విదేశీ పర్యాటకురాలితో సహా ఇద్దరు మహిళలపై అత్యాచారం
- వారితో పాటు వచ్చిన ముగ్గురు వ్యక్తులను కొట్టి నీటిలో
- పడేసిన గుర్తు తెలియని దుండగులు..ఒకని మృతదేహం లభ్యం
- ఘటనను సీరియస్‌గా పరిగణించిన కర్నాటక ప్రభుత్వం
- దర్యాప్తు కోసం ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటు

3

## వందే భారత్‌కు మహిళా సారథ్యం

- భారతీయ రైల్వే చరిత్రలో సువర్ణాధ్యాయం
- వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును పూర్తిగా మహిళా సిబ్బందితో నడిపిన రైల్వే శాఖ

2



## వివేకా కేసు సాక్షి రంగన్న బాడీకి రీపోస్టుమార్టం

- వాచ్ మెన్ రంగన్న మృతిపై అనుమానం వ్యక్తం చేసిన భార్య
- సిట్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం..
- సిట్ ఆధ్వర్యంలో రీ పోస్టుమార్టం

2



## టన్నెల్‌లో భీతావహ పరిస్థితి

- ఘటనాస్థలం ప్రమాదకరంగా ఉంది
- టన్నెల్ 14 కిలోమీటర్లలో చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు తీవ్ర ఆటంకాలు
- రెస్క్యూ బృందాలకు సైతం ప్రమాదం పొంచి ఉంది
- రోబోల సాయంతో సహాయక చర్యలు ముమ్మరం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి




**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో గల్లంతైన 8 మంది సిబ్బంది కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ 14 కిలోమీటర్లలో చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆ ప్రాంతంలో తవ్వకాలు చేపడితే రెస్క్యూ బృందాలకు సైతం ప్రమాదం పొంచి ఉందని వెల్లడించారు. రెస్క్యూ బృందాలకు ప్రమాదం పొంచి ఉన్నందున రోబోల సాయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఈ క్రమంలో రెండు మూడు రోజులుగా జరుగుతున్న సహాయక చర్యల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ వద్ద ఏర్పాటు చేసిన టీబీఎం నమూనాను మంత్రి ఉత్తమ్ పరిశీలించారు. కార్మికులను బయటకు తీసుకొచ్చే ప్రణాళికను కల్నల్ పరీక్షిత్‌మెహ్రా మంత్రికి వివరించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కనిపెట్టేందుకు కొనసాగుతున్న చర్యలపై సమీక్షించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలోనే సొరంగాల్లో ఈ తరహా క్లిష్టమైన ప్రమాదం ఎక్కడా జరగలేదన్నారు. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా సొరంగాల నిర్మాణాలు, సహాయ చర్యల్లో పాల్గొన్న నిపుణుల సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు తీసుకుని ముందుకు వెళ్తున్నామని మంత్రి తెలిపారు. 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో 13.950 కిలోమీటర్ల వరకూ సహాయక బృందాలు వెళ్లగలుగుతున్నాయన్నారు. అయితే, చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టడం అత్యంత ప్రమాదకరంగా మారిందని మంత్రి వివరించారు. రెస్క్యూ టీంలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు సహాయక చర్యల్లో రేపటి నుంచి రోబోలను వినియోగించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక, కేరళ నుంచి వచ్చిన జాగిలాలతో అన్వేషిస్తూ సొరంగంలో ఒకే చోట ముగ్గురు ఉన్నట్లుగా కొన్ని ప్రాంతాలు గుర్తించామని తెలిపారు.

## మార్కాపురంను జిల్లా చేస్తాం

- మార్కాపురంలో చంద్రబాబు పర్యటన
- మహిళా దినోత్సవ కార్యక్రమాలకు హాజరు
- త్వరలో పార్టీ పదవుల భర్తీ..కష్టపడిన వారికి ప్రాధాన్యం
- ఇప్పటికప్పుడు నేతల పనితీరుపై నివేదికలు తెప్పిస్తున్నా
- స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం

2



**మార్కాపురం-నవభూమిబ్యూరో**

ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ మార్కాపురంలో పర్యటించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని వెల్లడించారు. మార్కాపురంను జిల్లా చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసినా, మార్కాపురంను ప్రకాశం జిల్లాలోనే ఉంచారు. ఇవాళ చంద్రబాబు కొత్త జిల్లాపై స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఇక పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు భర్తీ చేస్తామని, కష్టపడిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు నాయకుల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు వెల్లడించారు. అన్ని ఎన్నికల్లో మనం గెలిస్తే కార్యకర్తలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ గెలవడం ద్వారా రాష్ట్రంలో సుస్థిరపాలన వస్తుందని చెప్పారు.

కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టూ పసుపు రంగేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. నాయకులు వెళ్లిపోవచ్చేమో కానీ కార్యకర్తలు ఒక్క అడుగు కూడా అటూ ఇటూ వేయరని అన్నారు. కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆలోచిస్తున్నామని చెప్పారు.

కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్పినా నిర్వహించడంలేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో మీటింగులు జరిపినా... కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తేనే ఆప్యాయత కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. మిమ్మల్ని కళ్లెదుట చూసుకుంటే మాట్లాడుతుంటే అనుబంధం పెరుగుతుందని అన్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన కారు

- ఒకే ఫ్యామిలీలో ముగ్గురు మృతి
- వరంగల్ జిల్లా సంగం మండలం తీగరాజుపల్లి వద్ద ప్రమాదం
- స్వస్థలానికి బయలు దేరిన ప్రవీణ్ కుటుంబం
- మార్గమధ్యంలో ప్రవీణ్‌కు గుండెపోటు..అదుపు తప్పిన కారు
- ఎస్సారెస్పీలోకి దూసుకెళ్లిన కారు.మహిళను కాపాడిన స్థానికులు



**వరంగల్-నవభూమిబ్యూరో**

వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామం వద్ద ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఆర్ఎస్పీ కాలువలోకి వేగంగా వచ్చిన కారు దూసుకెళ్లింది. భార్య, భర్త, తమ ఇద్దరు పిల్లలతో వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, భర్త మరణించగా.. మహిళను స్థానికులు కాపాడారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మేచరాజుపల్లికి చెందిన సోమవారపు ప్రవీణ్ (34) తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి(4), కుమారుడు ఆర్యవర్ధన్ సాయి(5)తో కలిసి హనుమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్ కు గుండెనొప్పి వచ్చింది. ఈ నేపథ్యంలో చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా.. నొప్పి ఎక్కువైంది. ఈ క్రమంలోనే కారు అదుపుతప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో కుమారుడు మృతి చెందగా, అతని మృతదేహాన్ని బయటకు తీశారు. కారుతో సహా ప్రవీణ్, చైత్యసాయి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. స్థానికుల సయాంతో కృష్ణవేణి ప్రాణాలతో బయటపడింది. కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించిన పోలీసులు.. గత ఈతగాళ్ల సాయంతో కారుతో సహా కొట్టుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయిని గుర్తించారు. జేసీబీ సాయంతో కారును బయటకు తీసుకొచ్చారు. ప్రవీణ్, చైత్రసాయి

## ఆర్టీసీ అద్దె బస్సులకు పచ్చజెండా

2

## బోరుగడ్డ అనిల్ కోసం తీవ్ర గాలింపు

- ఫేక్ సర్టిఫికెట్‌తో బెయిల్
- బెయిల్ తీసుకొని పరారీ
- తెలుగురాష్ట్రాల్లో గాలింపులు
- హైదరాబాద్‌లో సెల్‌సిగ్నల్?

2




**అమరావతి-నవభూమిబ్యూరో**

వైసీపీ సానుభూతిపరుడు, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్ కోసం పోలీసులు తీవ్ర గాలింపు చేపట్టారు. తల్లికి అనారోగ్యం ఉందంటూ హైకోర్టులో బెయిల్ తీసుకుని, ఆ తర్వాత దాని పొడిగింపు కోసం ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ సమర్పించి బెయిల్ తీసుకున్న బోరుగడ్డ అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఆయన కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. స్వస్థలం గుంటూరుతో పాటు తెలుగు రాష్ట్రాల్లో బోరుగడ్డ ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. ఫేక్ మెడికల్ సర్టిఫికెట్ పెట్టి బోరుగడ్డ అనిల్ కుమార్ బెయిల్ తీసుకుని పారిపోతుంటే ప్రభుత్వం, పోలీసులు, ప్రభుత్వ లాయర్లు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా బోరుగడ్డకు ఫేక్ సర్టిఫికెట్ అని తెలియక హైకోర్టు బెయిల్ పొడిగించేందుకు సిద్ధమైనప్పుడు ప్రభుత్వ లాయర్ దాన్ని చెక్ చేసుకోకుండా అలా ఎలా ఒప్పుకున్నారన్న దానిపై ఇప్పుడు అనుమానాలు మొదలయ్యాయి. దీంతో బోరుగడ్డకు వ్యతిరేకంగా హైకోర్టులో వాదించిన ప్రభుత్వ లాయర్ పై ఇప్పుడు ప్రభుత్వం ఆరా తీస్తోంది. మరోవైపు బోరుగడ్డ అనిల్ కుమార్ ఏపీలో పరారయ్యాక అజాతంలోకి వెళ్లిపోయినట్లు గుర్తించారు. ఆయన గతంలో తిరిగిన

## కోడెల కుటుంబంపై తప్పుడు ఫిర్యాదు ఇచ్చా

- నేను కోడెల కుటుంబంపై ఇచ్చిన ఫిర్యాదులో వాస్తవం లేదు
- ఆంధ్రా మాజీ రంజీ క్రికెటర్ నాగరాజు
- రైల్వేలో ఉద్యోగం పేరిట రూ.15 లక్షలు తీసుకున్నారని ఫిర్యాదు
- తాజాగా నరసరావుపేట కోర్టుకు హాజరైన నాగరాజు
- కోడెల కుటుంబం ఏ తప్పు చేయలేదని వెల్లడి
- విజయసాయి, గోపిరెడ్డి బెదిరించారని ఆరోపణ

2


**నరసరావుపేట-నవభూమిబ్యూరో**

ఆంధ్రా రంజీ మాజీ క్రికెటర్ నాగరాజు నేడు నరసరావుపేట కోర్టుకు వచ్చాడు. గతంలో కోడెల శివప్రసాద్, ఆయన కుమారుడు శివరామ్ పై నాగరాజు ఫిర్యాదు చేశాడు. రూ.15 లక్షల లంచానికి సంబంధించిన ఈ కేసు విచారణ నిమిత్తం నాగరాజు తాజాగా కోర్టుకు హాజరయ్యాడు. విజయసాయి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిల ఒత్తిడి కారణంగానే కోడెల కుటుంబంపై ఫిర్యాదు చేశానని నాగరాజు వెల్లడించాడు. కోడెలపైనా, ఆయన కుమారుడిపైనా కేసు పెట్టాలని తీవ్రంగా ఒత్తిడి చేశారని వివరించాడు. కేసు పెట్టకపోతే రంజీల్లో ఆడనివ్వబోమని బెదిరించారని వాపోయాడు. తాను కోడెల కుటుంబపై ఇచ్చిన ఫిర్యాదులో వాస్తవం లేదని నాగరాజు స్పష్టం చేశాడు. తప్పుడు కేసు పెట్టినందుకు తనను కోడెల అభిమానులు క్షమించాలని కోరాడు. నరసరావుపేట, పరిసర ప్రాంతాల అభివృద్ధిలో కోడెల శివప్రసాద్ కృషి మరువలేనిదని కొనియాడాడు.

తనకు రైల్వే శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని తన నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని కోడెల శివప్రసాద్, ఆయన కుమారుడు శివరామ్



## వామ్మో.. అసలు బిర్యానీ తినగలమా



**జగిత్యాల-నవభూమి:** ఆహార నాణ్యత విషయంలో హెటల్స్, రెస్టారెంట్ నిర్వాహకులు తమ తీరును మార్చుకోని పరిస్థితి. పలు మార్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి ఫుడ్ తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించని అనేక హెటళ్లను సీజ్‌లు కూడా చేశారు. కొద్ది రోజులు ఫుడ్ సేఫ్టీ అధికారుల హడావుడి నడిచినా.. మళ్లీ షరామామూలే అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు హెటల్ నిర్వాహకులు. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకున్న వీరు.. కస్టమర్లకు ఫుడ్ సర్వ్ చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా, హెటళ్లను సీజ్ చేసినా వారి బుద్ధి మాత్రం మార్చుకోవడం లేదు. ఫుడ్ తయారీలో ప్రాణాంతక రసాయనాలు వాడటం, ఎక్స్‌పైరీ అయిన పదర్థాలు ఉపయోగించడం చేస్తున్నారు. అంతే కాకుండా ఆహారంలో పురుగులు, బొద్దింకలు రావడం కూడా మామూలై పోయింది. తాజాగా జగిత్యాల జిల్లాలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఓ వ్యక్తి బిర్యానీ తినాలని ఓ రెస్టారెంట్‌కు వెళ్లారు. ప్లేట్‌లో ఉన్న బిర్యానీని తిందామని చూడగా అక్కడ కనిపించింది చూసి అవాక్కయ్యారు. ఫుడ్ తయారీలో హెటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం పట్ల కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలేం జరిగింది.. బిర్యానీలో ఏం బయటపడిందో ఇప్పుడు చూద్దాం.

ఇదీ విషయం..జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఇష్ట రెస్టారెంట్‌లో దారుణం వెలుగు చూసింది. ఓ కస్టమర్.. రెస్టారెంట్‌కు వచ్చి బిర్యానీని ఆర్డర్ చేశాడు. టేబుల్ వద్దకు వచ్చిన బిర్యానీని తిందామని అనుకునేలోపు అందులో కనిపించింది చూసి సదరు కస్టమర్ షాక్‌కు గురయ్యాడు. చికెన్ బిర్యానీలో బొద్దింక కనబడటంతో కస్టమర్ నివ్వెరపోయాడు. ఇదేంటంటూ రెస్టారెంట్ సిబ్బంది, మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని

## హరిపిరాల వాసి దాస కవితకు డాక్టరేట్



**హైదరాబాద్-నవభూమి:** ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి కవిత అర్థశాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ పట్టాను పొందారు. మహబూబాబాద్ జిల్లా హరిపిరాల గ్రామానికి చెందిన దాస కవిత తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించి, ఉన్నత విద్య ఉస్మానియా యూనివర్సిటీలో చదివారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో పాటు పట్టుదలతో ఉస్మానియా యూనివర్సిటీ నుండి (ఎకనామిక్స్) అర్థశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీజీ టీచర్‌గా పని చేస్తున్న కవిత 'ప్రాబ్లమ్స్ అండ్ ప్రాస్పెక్ట్స్ ఆఫ్ ప్రధాన మంత్రి ముద్ర యోజన (పీఎంఎంవై) స్కీం ఇన్ తెలంగాణ స్టేట్ స్టడీ ఆఫ్ సెలక్టెడ్ డిస్ట్రిక్ట్స్' అనే అంశంపై ప్రొఫెసర్ ఎం. రాములు పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేయడం జరిగింది. చిన్నప్పటి నుంచి ఏదైనా సాధించాలనే ఉద్దేశంతో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని కష్టపడి చదవడం ద్వారానే నేడు డాక్టరేట్ అవ్వడం సంతోషంగా ఉందని కవిత ఈ సందర్భంగా తెలిపారు. తన చదువుకు సహకరించిన ప్రొఫెసర్ రాములు, ఇతర ప్రొఫెసర్లకు, వీసీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఫొటోలు తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు..

### ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల అసభ్యకర ప్రవర్తన



**తొర్రూరు-నవభూమి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పదో తరగతి విద్యార్థులు.. ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న సమయంలో వారిని వెనుక నుంచి ఫొటోలు తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అమ్మాయిల ఫోటోలు కూడా తీసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారని పేర్కొన్నారు.

ఇటీవల, ఓ ఉపాధ్యాయురాలు బోధన పూర్తయ్యాక విద్యార్థులను ప్రశ్నలు అడిగేందుకు వారి బెంచ్ దగ్గర కూర్చున్నప్పుడు.. కొంతమంది విద్యార్థులు గోప్యంగా మొబైల్ ద్వారా ఆమె ఫొటోలు తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసినట్లు సమాచారం. గత కొంతకాలంగా పాఠశాలలో ఈ వ్యవహారం కొనసాగుతునప్పటికీ.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ విద్యార్థి మొబైల్‌ను పదో తరగతి విద్యార్థిని తన తండ్రికి కాల్ చేయడానికి తీసుకోగా, అందులో ఈ ఫొటోలు బయటపడ్డాయి. దీనిపై విద్యార్థినులు స్పందించి ఉపాధ్యాయురాలికి తెలియజేయగా, ఆమె వెంటనే ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే, విషయం బయటికి రాకుండా చూసినట్లు సమాచారం.ఇలా విద్యార్థులు పాఠశాలు మొబైల్ ఫోన్లు తీసుకురావడం, వాటిని దుర్వినియోగం చేయడం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధానోపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే అంశంపై తొర్రూరు ఎస్సై ఉపేందర్ ను వివరణ కోరగా తమకు ఎలాంటి రాలేదని, తాను కేవలం మోటివేషన్ క్లాసులు నిర్వహించేందుకు పాఠశాలకు వెళ్లానని తెలిపారు. ఈ సంఘటన పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో క్రమశిక్షణ పెంపొందించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## ఫేక్‌కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలి ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ పిలుపు




**హైదరాబాద్-నవభూమి:** ఫేక్‌కాల్స్‌తో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ సూచించారు. కొంతమంది ఏసీబీ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులపై కేసులు నమోదు చేయకుండా డబ్బు డిమాండ్ చేస్తూ వారిని బెదిరిస్తున్నారని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి ఘటనపై రాచకొండ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్లో ఓ కేసు నమోదైనట్టు వెల్లడించారు. ఉద్యోగులపై కేసులు పెట్టకుండా ఉండేందుకు ఏసీబీ డబ్బులు అడగదని స్పష్టం చేశారు. ఎవరైనా నకిలీ కాల్స్ చేస్తే తక్షణం టోల్‌ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106కు సమాచారం అందించాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

**దక్షిణాదిలో డ్రగ్స్‌ను అరికడుదాం: ఎన్‌సీబీ**

**హైదరాబాద్-నవభూమి::** దక్షిణాది రాష్ట్రాల్లో డ్రగ్స్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని, ఇందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జాతీయ నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సదరన్ డైరెక్టర్ జీ వెంకటేశ్ సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు చెందిన డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో పేరున్న కేసులపై సమీక్షించారు. సమావేశంలో టీజీన్యాబ్ డైరెక్టర్ సందీ ప్ శాండిల్య, ఎస్పీలు సాయి చైతన్య, రఘువీర్, సీతారామ్, పీ కృష్ణమూర్తి, పంకజ్‌కుమా ర్, ఆశిష్ చక్రవర్తి, సతీష్‌కుమార్, వికాస్ అగర్వాల్, రాజేశ్, ఎక్సైజ్ జేసీ వై ఖురేషి, పవన్‌కుమార్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో పెళ్లి పీటలెక్కాల్సిన వరుడు ఉరివేసుకుని ఆత్మహత్య

**జగిత్యాల-నవభూమి:** మరికొద్ది గంటల్లో పెళ్లి జరగాల్సి ఉంది. పెద్దా చిన్నా అంతా కూడా పెళ్లి పనుల్లో మునిగిపోయారు. ఎంతో సంబురంగా పెళ్లికు ముందు జరిగిన కార్యక్రమాల్లో ఇంట్లో వారంతా సందడి చేశారు. కానీ.. అప్పటి వరకు ఎంతో సంతోషంగా ఉన్న ఇళ్లు విషాదంలో మునిగిపోయింది. పెళ్లితో కళకళలాడాల్సి ఇళ్లు కాస్త బంధువుల రోదనలతో నిండిపోయింది. కొద్దిగంటల్లో తమ కుమారుడు ఓ ఇంటి వాడు కాబుతున్నాడని సంబరపడ్డ తల్లిదండ్రులకు శోకమే మిగిలింది. 24 గంటల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన వరుడు కిరణ్ ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# ఎండాకాలంలోనూ చలి మంటలు



**రాజాపేట-నవభూమి:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి చలి వనికిస్తుండడంతో మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో రాత్రి వేళలో ఇంటా బయట తిరగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి. గ్రామాల్లో ఉదయం 8,9 గంటల వరకు . చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల చలికి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎండాకాలంలో సైతం చలి మంటలకు కాచుకుంటూ ఉపశమనం పొందుతున్నారు.

**మర్చిలోనూ వదలని మంచు**

సాధారణంగా సెప్టెంబర్ నుంచి జనవరి నెలల మధ్య మంచు కురుస్తూ ఉంటుంది. సంక్రాంతి తర్వాత వాతారణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ దీనికి భిన్నంగా మార్చి నెలలోనూ కొన్ని ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తున్నది. శనివారం ఉదయం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్ర శివారుతోపాటు, బీబీగూడెం, అక్కలదేవి గూడెం, సూర్యాపేట-ఖమ్మం రహదారి, హైదరాబాద్-ఖమ్మం రహదారిపై దట్టంగా మంచు కమ్మేసింది. రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. ఉదయం 8 గంటలు అయినా మంచు దుప్పటి వదలకపోవడంతో ఇదెక్కడి కాలమని, ఒక్కరోజులో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొన్నది. ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత చలిగాలులు వీస్తునాయి. 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# 15 ఏళ్లు నిండిన మహిళలకు గుడ్‌న్యూస్..



**హైదరాబాద్-నవభూమి:** డ్వాకా గ్రూపుల్లో చేరాలనుకుంటున్న మహిళలకు గుడ్ న్యూస్. కొత్తగా డ్వాక్రా గ్రూపు ఏర్పాటు చేసుకున్న వారికి ఆరు నెలల తర్వాత రూ.5 లక్షల రుణాన్ని మంజూరు చేస్తారు. అలాగే ఈ గ్రూపుల్లో చేరే మహిళల అర్హత వయసును కూడా తగ్గించారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై నిర్ణయం కూడా తీసుకున్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వానికి కనీస వయసును 18 ఏళ్ల నుంచి 15 ఏళ్లకు కుదిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న పథకాల్లో డ్వాక్రా పథకం ఒకటి. ఈ పథకం ద్వారా మహిళలు సొంతంగా ఏదైనా వ్యాపారం నిర్వహించుకునేందుకు బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఇప్పటికే డ్వాక్రా గ్రూపులోని మహిళలకు బ్యాంక్ నుంచి లోన్లను పొందుతున్నారు. అయితే.. డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. దీనిలో భాగంగానే వారికి వడ్డీ లేకుండా.. రూ.5 లక్షల వరకు బ్యాంక్ లింకేజీ ద్వారా రుణాలను మంజూరు చేస్తున్నారు.స్వయం ఉపాధిని పెంపొందించుకోవడం కోసం.. వ్యవసాయ, వాణిజ్య, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి ఈ నిధులు మహిళలకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. డ్వాక్రా గ్రూపు మహిళలకు ఉచితంగా బీమా కల్పించడంతోపాటు.. సులభంగా రుణాలు పొందే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో కొత్తగా గ్రూపులను ఏర్పాటు చేసుకునేందుకు మహిళలు ఆసక్తి కనబరుస్తున్నారు. అలాంటి వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్తగా డ్వాక్రా సభ్యులుగా చేరిన వారికి 6 నెలలు పూర్తయిన తర్వాత రూ.5 లక్షల వరకు బ్యాంక్ రుణం లభిస్తుంది.అంటే ఒక డ్వాక్రా గ్రూపులో 10 మంది సభ్యులు ఉంటే.. గ్రూపులోని సభ్యులకు ఒకొక్కరికి రూ.50 వేల చొప్పున రుణాన్ని అందిస్తారు. వీటిని బ్యాంక్‌లకు గడువు తేదీలోగా చెల్లిస్తూ ఉంటే.. కాలానుగుణంగా డ్వాక్రా గ్రూప్ లింకేజీ రుణ పరిమితి పెరుగుతుంది. ఇలా రూ.20 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణాలు పొందాలంటే.. బ్యాంక్‌కు వాయిదాలను కచ్చితంగా గడువులోకా చెల్లించాలి. వీటితో పాటు.. నెలనెలా పొదుపు కూడా చేయాలి. పొదుపు కోసం కూడా ఒక్కో గ్రూపు ఒక అకౌంట్‌ను నిర్వహించుకోవాల్సి ఉంటుంది. ఇక రుణ వాయిదాలను చెల్లించడంలో కూడా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కొత్త కార్యవర్గాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. మొదట గ్రామ స్థాయిలో.. ఆ తర్వాత మండల స్థాయిలో కార్యవర్గాలను ఏర్పరచి డ్వాక్రా సంఘాలను మరింత మెరుగుపరచనుంది. గ్రామాల్లో ఈ ప్రక్రియను మార్చి 12 నాటికి పూర్తి చేయనుండగా.. అదే రోజు మండల స్థాయి కార్యవర్గాలను ఎన్నుకుంటారు.

మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వానికి కనీస వయసును 18 ఏండ్ల నుంచి 15 ఏండ్లకు కుదిస్తూ ఇటీవల తెలంగాణ క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే డ్వాక్రా సంఘాల్లో కొనసాగడానికి గరిష్ఠ వయసును 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంచారు. దీని ద్వారా డ్వాక్రా గ్రూపులో పెద్ద సంఖ్యలో యువతులు చేరేందుకు అవకాశం ఉంటుంది.

### వైఎస్ వివేకా కేసు సాక్షి

# రంగన్న బాడీకి రీపోస్టుమార్టం

(1వపేజీ తరువాయి)ఏపీలో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షుల మరణాల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఇప్పటివరకూ ఈ కేసులో సాక్షులుగా ఉన్న ఆరుగురు చనిపోవడంతో మిగతా వారిలో భయాలు మొదలయ్యాయి. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సైతం సీరియస్ గా తీసుకుంటోంది. గతంలో పరిటాల రవి హత్య కేసు విషయంలోనూ ఇలాగే జరిగిందంటూ నిన్న కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు మంత్రులకు చెప్పారు. దీంతో పులివెందుల పోలీసులు ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్నారు. వివేకా కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్ మెన్ రంగన్న తాజాగా చనిపోయారు. ఆయన మరణంపై భార్య అనుమానాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో పోలీసులే ఆయన్ను చంపేశారంటూ ప్రచారం మొదలైంది. దీంతో అప్రమత్తమైన ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. అలాగే రంగన్న బాడీకి రీపోస్టు మార్టం నిర్వహించాలంటూ ఆదేశాలు పంపింది. ఈ నేపథ్యంలో పోలీసులు ఇవాళ డాక్టర్ల సాయంతో రంగన్న మృతదేహానికి రీపోస్టు మార్టం నిర్వహించారు. అంతకు ముందు ఆయన చనిపోగానే అనుమానంతో ఓసారి పోస్టు మార్టం నిర్వహించారు. ఇందులో ఏమీ తేలకపోవడంతో మరోసారి ఇవాళ పోస్టుమార్టం చేశారు. పదేళ్ల తర్వాత దిశ మార్చుకున్న శనీశ్వరుడు , ఈ రాశుల వారికి ప్రభంజనమే..! రంగన్న మృతదేహంపై ఏమైనా గాయాలు ఉన్నాయా అన్న అనుమానంతో ఇవాళ పోలీసులు ఇలా రీపోస్టు మార్టం చేయించినట్లు తెలుస్తోంది. శ్వాస సమస్యలతో బాధపడుతూ రంగన్న తాజాగా ఆస్పత్రిలోనే చనిపోయాడు. అయినా ఆయన భార్య మాత్రం అనుమానాలు వ్యక్తం చేయడంతో అలర్ట్ అయిన పోలీసులు పూర్తి వివరాలపై ఆరా తీస్తున్నారు. ఇందులో ఏదైనా క్లూ దొరికితే మిగతా సాక్ష్యుల్ని రక్షించవచ్చనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మరో సాక్షి, అప్రూవర్ గా మారిన దస్తగిరికి వచ్చిన బెదిరింపులపై ఆరా తీయడంతో పాటు ఆయనకు భద్రత పెంచబోతోంది.

## కాంగ్రెస్‌లో కోవర్టులు

(1వపేజీ తరువాయి) ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. "ఈ రెండు వర్గాలను వేరు చేయడం నా బాధ్యత. కాంగ్రెస్‌లో నాయకులకు కొదవలేదన్నారు.

## మార్కాపురంను జిల్లా చేస్తాం

(1వపేజీ తరువాయి) క్షేత్రస్థాయిలో కొందరు టీడీపీ నేతలు వైసీపీ వాళ్లతో లాలూచీ పడినట్టు తనకు తెలిసిందని, ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. తాను ఈ మాట చెబితే... వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారని... ఏం, మా వాళ్లు మీతో లాలూచీ పడాలా? అని ప్రశ్నించారు. ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా మేము? అంటూ నిలదీశారు.

## కోడెల కుటుంబంపై తప్పుడు ఫిర్యాదు ఇచ్చా

(1వపేజీ తరువాయి) మోసం చేశారని 2019లో నాగరాజు నరసరావుపేట టూటౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తాను కోడెల శివరామ్ కు రూ.15 లక్షలు చెల్లించానని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

అప్పట్లో దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇన్నాళ్లకు మాజీ క్రికెటర్ నాగరాజు తెరపైకి వచ్చి కోడెల కుటుంబానికి క్లీన్ చిట్ ఇవ్వడం గమనార్హం.

## బోరుగడ్డ అనిల్ కోసం తీవ్ర గాలింపు

(1వపేజీ తరువాయి)ప్రాంతాలపై గట్టి నిఘా పెట్టడంతో పాటు ఆయన సెల్ ఫోన్ సిగ్నల్స్ ను ట్రాక్ చేస్తున్నారు. ఇందులో బోరుగడ్డ సెల్ ఫోన్ నంబర్ మార్చి కొత్త నంబర్ తో కుటుంబ సభ్యులతో కాంటాక్ట్ లో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే వారు కూడా అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బోరుగడ్డ విదేశాలకు పారిపోకుండా గతంలో జారీ చేసిన లుక్ అవుట్ నోటీసులు పనికొస్తున్నాయి. దీంతో ఎంతో కాలం బోరుగడ్డ తప్పించుకుని తిరిగే అవకాశం లేదని పోలీసులు చెప్తున్నారు.

## అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ డుమ్మాపై సీతక్క ఫైర్

**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపైపె విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు.

**ఏడాదిలోపే కోటీశ్వరులు అవుతారా?**

అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావుల వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చుతాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

**బీఆర్ఎస్.. మరీ ఇంత దిగజారిపోయిందా: అద్దంకి**

అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు.

# ఆర్టీసీ అద్దె బస్సులకు పచ్చజెండా

### ◆ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారంపలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీకి వెళ్లిన సీఎం.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దాదాపు రూ.550 కోట్లతో యూనివర్సిటీ నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీఎత్తున నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సులను రేవంత్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఆ తర్వాత మహిళా సంఘాల స్టాల్స్‌ను మంత్రులతో కలిసి సందర్శించారు. అక్కడే మహిళా పెట్రోల్ బంకుల నమూనాను పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులతో వారి ఉత్పత్తుల గురించి ముచ్చటించారు. వారు తయారు చేసిన రాగి లడ్డూని రేవంత్ రుచి చూసి ప్రశంసించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "వందేళ్ల చరిత్ర కలిగిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీకి రూ.550 కోట్ల నిధులు కేటాయించాం. అంతర్జాతీయ యూనివర్సిటీలతో విద్యార్థులు పోటీ పడాలి. మహిళా రిజర్వేషన్ కోసం సోనియా గాంధీ కృషి చేశారు. రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలి. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. గత పదేళ్లపాటు ఆడబిడ్డలకు గ్రహణం పట్టింది. వారి ఆశీర్వాదంతోనే గ్రహణం తొలగిపోయింది. ఇప్పుడు ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడ్డారు. కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యం కావాలని మహిళలు కోరుకున్నారు. 65 లక్షల మంది ఆడవారు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణను స్వయం సహాయ సంఘాలకు అప్పగించాం. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టే బాధ్యతా వారికే అప్పగించాం. ఆడబిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన కష్టం కాదు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీపడేలా చేస్తాం. ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నాం. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా చేస్తాం. తెలంగాణ ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు మహిళలు యజమానులు.మహిళలకు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఉండాలని సోనియా కృషి చేశారు. మహిళలకు అండగా ఉన్నది ఇందిరమ్మ రాజ్యమే. ప్రతి మండలంలో రైస్ మిల్లులు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నాం. మహిళా సంఘాల వ్యాపారాల్లో పన్ను మినహాయింపులు ఇస్తాం. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారు. వారి పైశాచికానందం కోసం నన్ను తిడుతున్నారు. ప్రజలకు కష్టం వస్తే ఆదుకునే ప్రయత్నం చేయాలి. మంచి సూచనలు ఇవ్వాలి. అంతేకానీ దురుద్దేశంతో విమర్శలు చేస్తే సరికాదు. ఆడబిడ్డలు అన్నగా మాట ఇస్తున్నా. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా. కేసీఆర్ మొదటి టర్మ్‌లో అసలు మహిళా మంత్రే లేరు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం సీట్లు ఇచ్చి గెలిపించుకుంటామని" చెప్పారు.

## మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా ఏపీ

**అమరావతి-నవభూమి:** మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో పురుషులతో సమానంగా మహిళల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామిక వేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే మహిళా పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. విజయవాడలో మహిళా పారిశ్రామికవేత్తల సంఘం.. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా (ఎలీప్) ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సును సీఎం చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in




## మహిళలూ.. ఆరోగ్యానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వండి: నీతా అంబానీ

**న్యూఢిల్లీ-నవభూమి:**రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ సతీమణి, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 60 ఏళ్ల వయసులోనూ ఎంతో యాక్టివ్‌గా కనిపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంటారు. తమ పిల్లలు, కోడళ్లకు ఏమాత్రం తీసిపోకుండా యంగ్‌గా ఉంటారు. ఇవాళ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నీతా అంబానీ మహిళల కోసం ఓ ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. మహిళలు తమ



ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం తన వయసు 61 ఏళ్లని.. ఇప్పటికీ ఎంతో ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన ఫిట్‌నెస్ దినచర్య గురించి వివరించారు. రోజూ 30 నిమిషాల పాటూ ఫిట్‌నెస్ కోసం సమయం కేటాయించనున్నట్లు వివరించారు. వాకింగ్, జిమ్, స్విమ్మింగ్ వంటివి చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం

# వనౌటూ దేశ పౌరసత్వం పొందిన లలిత్ మోదీ



**వాషింగ్టన్-నవభూమి:**ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ లీగ్ అంటే అది ఇండియన్ ప్రీమియర్ లీగ్-ఐపీఎల్. అయితే ఈ ఐపీఎల్ సృష్టికర్త, ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ మాత్రం ఇప్పుడు భారత్ నుంచి పారిపోయి.. విదేశాల్లో తలదాచుకుంటున్నాడు. ఐపీఎల్‌లో కొత్త ఫ్రాంచైజీల విషయంలో తీవ్ర అవకతవకలకు పాల్పడ్డాడని లలిత్ మోదీపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తగా ఆయన లండన్ పారిపోయాడు. అయితే అప్పటి నుంచి లలిత్ మోదీని భారత్‌కు తీసుకురావాలని కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా లలిత్ మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు. పసిఫిక్ ద్వీప దేశం అయిన వనౌటూ పౌరసత్వాన్ని లలిత్ మోదీ పొందాడు. ఈ క్రమంలోనే భారత పాస్‌పోర్టును లండన్‌లోని భారత హై కమిషన్ కార్యాలయంలో అప్పగించనున్నట్లు పేర్కొన్నాడు. దీంతో అసలు ఈ వనౌటు దేశం గురించి పెద్ద చర్చ జరుగుతోంది. సుమారు 80 ద్వీపాల సమూహం అయిన వనౌటూ గురించి, ఆ దేశ ప్రత్యేకతల గురించి నెటిజన్లు ఆన్‌లైన్‌లో తెగ ఆరా తీస్తున్నారు. భారత పాస్‌పోర్టును అప్పగించడానికి ముందే.. లలిత్ మోదీ వనౌటూ పౌరసత్వం పొందినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతులు తీసుకునే వనౌటు గోల్డెన్ పాస్‌పోర్ట్ కార్యక్రమం కింద ఆ దేశ పౌరసత్వాన్ని లలిత్ మోదీ పొందినట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర ప్రభుత్వం.. తిరిగి లలిత్ మోదీని స్వదేశానికి రప్పించి.. ఐపీఎల్ స్కామ్‌పై దర్యాప్తు చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. దాన్ని తప్పించుకునేందుకే ఆయన ఈ పౌరసత్వం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలోనే ఆస్ట్రియన్ ఇమిగ్రెంట్ ఇన్వెస్ట్ కార్యాలయ అధిపతి జ్లాటా ఎర్లాచ్.. వనౌటూ పౌరసత్వం తీసుకున్నవారికి దక్కే ప్రయోజనాలు వెల్లడించారు. వనౌటూ పౌరసత్వం తీసుకున్న వారికి.. ఆ దేశంలో గానీ, ఇతర దేశాల నుంచి గానీ వచ్చే ఆదాయంపై ఎలాంటి ఇన్‌కమ్ ట్యాక్స్ ఉండదు. అంతేకాకుండా ఆదాయంపై వచ్చే దీర్ఘకాలిక లాభాలపైనా ఎలాంటి పన్ను విధించరు. మరీ ముఖ్యంగా స్టాక్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్ వంటి వ్యాపారాలు చేసేవారికి ఈ వనౌటూ సిటిజెన్‌షిప్ అనేది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

వీటన్నింటితోపాటు వనౌటూ దేశంలో వారసత్వ పన్ను, కార్పొరేట్ పన్నులు ఉండవు. వనౌటు దేశంలో ఒక కంపెనీని రిజిస్టర్ చేసుకుని.. విదేశాల నుంచి ఆదాయాన్ని పొందినా.. ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అలాగే గిఫ్ట్, ఎస్టేట్ ట్యాక్స్‌లు కూడా విధించరు. అంతేకాకుండా వనౌటూ దేశం ఇప్పుడు క్రిప్టో హబ్‌గా అభివృద్ధి చెందుతోంది. ఇక 2024లో విడుదలైన హ్యాపీ ప్లానెట్ ఇండెక్స్‌లో వనౌటు దేశం అగ్రస్థానంలో నిలవడం గమనార్హం.

## కర్నాటకలో ఇజ్రాయిలీ టూరిస్టు, మరో మహిళపై గ్యాంగ్ రేప్



**బెంగళూరు-నవభూమి:** కర్నాటకలో ఇద్దరు మహిళలపై సామూహిక అత్యాచారం జరిగింది. 27 ఏళ్ల ఇజ్రాయిల్ పర్యాటకులరాలితో పాటు ఓ హోమ్‌స్టే ఓనర్‌పై గ్యాంగ్ రేప్‌కు పాల్పడ్డారు. కొప్పాల్‌లో ఉన్న తుంగభద్ర కెనాల్ వద్ద గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. దాడికి పాల్పడ్డ నిందితులు.. మహిళలతో కలిసి ఉన్న మరో ముగ్గుర్ని కాలువలోకి తోసివేశారు. అమెరికాకు చెందిన డేనియల్, మహారాష్ట్ర పర్యాటకుడు పంకజ్‌లు కాలువ నుంచి ప్రాణాలతో బయటకు వచ్చారు. అయితే ఒడిశాకు చెందిన బిబాష్ అనే వ్యక్తి ఆచూకీ లేదు. నిందితుల్ని త్వరలో అరెస్టు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. సామూహిక అత్యాచారానికి గురైన ఇద్దరు మహిళలు ప్రస్తుతం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. డిన్నర్ చేసి తుంగభద్ర లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ వద్ద విహారానికి వెళ్లిన సమయంలో బైక్‌పై వచ్చిన వ్యక్తులు తమపై దాడి చేసినట్లు హోమ్‌స్టే ఓనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నది. పెట్రోల్ ఎక్కడ దొరుకుతుందని అడిగారని, ఆ తర్వాత డబ్బులు డిమాండ్ చేశారని చెప్పింది. డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో, వాళ్లు పర్యాటకులపై దాడి చేశారని, మహిళల్ని రేప్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నేరానికి పాల్పడిన తర్వాత బైక్‌పై పారిపోయినట్లు చెప్పారు. పర్యాటకుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నారని, దాంట్లో ఓ ఇజ్రాయిలీ మహిళ ఉన్నట్లు కొప్పాల్ ఎస్పీ రామ్ అరసిద్ధి తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసు డాగ్ స్క్వాడ్.. మిస్సింగ్ టూరిస్టు గురించి వెతుకుతున్నారు. అత్యాచారానికి గురైన మహిళలు ఆస్పత్రిలో కోలుకుంటున్నారు. వాళ్లను ప్రైవేటు ఆస్పత్రికి తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళలు ఇచ్చిన ఫిర్యాదు ధారంగా.. రేప్, గ్యాంగ్ రేప్, దొంగతనం కేసు బుక్ చేశారు. నిందితుల్ని గుర్తించామని, రెండు స్పెషల్ టీమ్స్ దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## వుమెన్స్ డే స్పెషల్.. మహిళా సిబ్బందితో వందేభారత్ రైలు..



**ముంబై- నవభూమి:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇవాళ మహిళా సిబ్బందితో కూడిన వందేభారత్ రైలును నడిపారు. ముంబైలోని సీఎస్ఎంటీ రైల్వే స్టేషన్ నుంచి షిర్డికి ఆ రైలు ప్రయాణించింది. ఆసియా తొలి మహిళా లోకో పైలెట్ సురేఖా యాదవ్, అసిస్టెంట్ లోకో పైలెట్ సంగీత కుమారి ఆ రైలుకు డ్రైవర్లుగా విధులు నిర్వర్తించారు. ఇవాళ ఉదయం 6.20 నిమిషాలకు ఆ రైలు బయలుదేరింది. రైల్వేశాఖలో మహిళల పాత్ర పెరుగుతోందన్న ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులు నడిపిన ఈ రైలులో.. టీటీఈలు అందరు కూడా మహిళలే ఉన్నారు. హెడ్ టికెట్ ఎగ్జామినర్ అనుష్కా కేపీ, ఎంజే రాజ్‌పుత్, సీనియర్ టికెట్ ఎగ్జామినర్ సారికా ఓజా, సువర్ణా పాస్తే, కవితా మారల్, మనిషా రామ్ ఈ రైలులో విధులు నిర్వహించారు.

ముఖమంతా జుట్టుతో గిన్నిస్ రికార్డ్ భారత్‌కు చెందిన లలిత్ పాటిదార్(18) ముఖమంతా జుట్టు కలిగిన పురుషుడిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. అతడి ముఖంపై ప్రతి సెంటీ మీటర్‌కు 201.72 వెంట్రుకలున్నాయని గిన్నిస్ రికార్డ్స్ సంస్థ తేల్చింది.

## ముఖమంతా జుట్టుతో గిన్నిస్ రికార్డ్ భారత కుర్రాడికి అరుదైన వ్యాధి గుణం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్‌కు చెందిన లలిత్ పాటిదార్(18) ముఖమంతా జుట్టు కలిగిన పురుషుడిగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. అతడి ముఖంపై ప్రతి సెంటీ మీటర్‌కు 201.72 వెంట్రుకలున్నాయని గిన్నిస్ రికార్డ్స్ సంస్థ తేల్చింది. 'వార్‌వోల్ఫ్ సిండ్రోమ్'గా పిలిచే ఈ అరుదైన వ్యాధి లక్షణాన్ని కలిగి ఉండటమే లలిత్‌కు గిన్నిస్ రికార్డ్ తెచ్చి పెట్టింది. మధ్య యుగాల కాలం నుంచి ఇప్పటివరకు ఈ తరహా కేసులు కేవలం 50 మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా నమోదయ్యాయని గిన్నిస్ రికార్డ్స్ తెలిపింది.

## రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసులో వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు అరెస్టు

**న్యూఢిల్లీ-నవభూమి:**భారత జట్టు మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సోదరుడు వినోద్ సెహ్వాగ్(ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టు రూ. 7 కోట్ల చెక్కు బౌన్స్ కేసుకు సంబంధించి జరిగింది. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉంది. వినోద్ సెహ్వాగ్ కోర్టుకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, ఆయన అక్కడ కనిపించలేదు. దీంతో కోర్టు అతన్ని పరారీలో ఉన్న నిందితుడిగా ప్రకటించింది. అరెస్టు అనంతరం, అతన్ని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు 2023లో నమోదైంది. ఢిల్లీకి చెందిన ఝల్తా ఫుడ్ అండ్ బెవరేజెస్, దాని ముగ్గురు డైరెక్టర్లు వినోద్ సెహ్వాగ్, విష్ణు మిట్టల్, సుధీర్ మల్హోత్రాపై బద్దీకి చెందిన శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ చెక్ బౌన్స్ కేసు దాఖలు చేసింది. శ్రీనైనా ప్లాస్టిక్ కంపెనీ న్యాయవాది వికాస్ సాగర్ మాట్లాడుతూ, జల్టా కంపెనీ తన కంపెనీకి రూ. 7 కోట్లు ఖరీదు చేసే కొంత సామగ్రిని సరఫరా చేయమని ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని చెల్లించడానికి, జల్టా కంపెనీ జూన్ 2018లో ఫిర్యాదుదారు కంపెనీకి ఒక్కొక్కటి కోటి రూపాయల విలువైన 7 బ్యాంక్ చెక్కులను ఇచ్చింది. కానీ అవి బ్యాంకులో నిధుల కొరత కారణంగా, ఆ ఏడు చెక్కులు బౌన్స్ అయ్యాయి. ఈ విషయాన్ని నైనా ప్లాస్టిక్ కంపెనీ నిందితుడైన జల్టా కంపెనీకి తెలియజేసింది. రెండు నెలలు గడిచినా చెక్కులు క్లియర్ కాకపోవడంతో జల్టా కంపెనీకి వ్యతిరేకంగా లీగల్ నోటీసు జారీ చేసి, 15 రోజుల్లోపు డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే జల్టా కంపెనీ మాత్రం స్పందించలేదు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో వినోద్ సెహ్వాగ్ బెయిల్ పిటిషన్ మార్చి 10న విచారణకు రానుంది. ఈ కేసు పరిణామాలు వినోద్ సెహ్వాగ్ భవిష్యత్తుపై ప్రభావం చూపించవచ్చని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వినోద్ సెహ్వాగ్, అతని సహచరులపై న్యాయ ప్రక్రియలు కొనసాగుతున్నాయి. ఈ కేసు క్రికెట్ ప్రపంచంలో కూడా చర్చనీయాంశంగా మారింది.

## ఊబకాయంతో బాధపడేవారికి ప్రధాని మోదీ సూచన



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ఊబకాయం తీవ్ర సమస్యగా మారుతోందని ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఈ సమస్యను అధిగమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని హితవు పలికారు. ఈ ఊబకాయంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రధాని మోదీ.. 10 మంది సెలబ్రిటీలను నామినేట్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మరోసారి ఊబకాయం తగ్గించుకోవడం గురించి సూచనలు చేశారు. అనేక రకాల వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమేనని పేర్కొన్న ప్రధాని మోదీ.. వ్యాయామం, సైక్లింగ్ వంటివి చేయడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. రెగ్యులర్‌గా ఎక్సర్‌సైజ్‌లు చేయడం, సైక్లింగ్ చేయడం, వంటనూనెల వినియోగాన్ని 10 శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరిగించాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కేంద్ర పాలిత ప్రాంతం.. దాద్రా నగర్ హవేలీలోని సిల్వాసాలో జరిగిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత కాలంలో మన జీవనశైలి కారణంగా వచ్చే వ్యాధులతో మన ఆరోగ్యానికి పెను ముప్పు పొంచి ఉందని అన్నారు. అందులో ఊబకాయం అనేది ఒకటని పేర్కొన్నారు. ఈ ఊబకాయమే అనేక రోగాలకు మూలకారణమని చెప్పారు.

ఊబకాయంతో బాధపడేవారి సంఖ్య 44 కోట్లకు చేరుతుందని ఒక నివేదిక చెప్పిందని.. ఇది చాలా పెద్ద సంఖ్య అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక ఈ నివేదిక గనక నిజమైతే.. దేశంలోని ప్రతీ ముగ్గురిలో ఒకరు ఊబకాయంతో బాధపడతారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఇప్పటి నుంచే దేశప్రజలు తమ ప్రయత్నాన్ని ప్రారంభించాలని సూచించారు. అందుకే వంటనూనెల వాడకాన్ని 10 శాతం తగ్గించాలని గతంలోనే సూచించినట్లు గుర్తు చేసిన ప్రధాని మోదీ.. వంటనూనెల కొనుగోలును 10 శాతం తగ్గిస్తామంటూ ప్రతీ ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జన ఔషధి కేంద్రాల గురించి కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. దేశప్రజలకు చౌకధరల్లో మందులను అందించేందుకు దేశవ్యాప్తంగా కొత్తగా మరో 25 వేల జన ఔషధి కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ జన ఔషధి కేంద్రాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు సుమారు రూ.30 వేల కోట్లు ఆదా అయినట్లు చెప్పారు.

## డిప్యూటీ సీఎం ఆగ్రహం.. భాష గురించి అడిగితే ఈడీతో దాడులా..



**చెన్నై- నవభూమి:**త్రిభాషా విధానంపై తాము నిలదీస్తున్నందుకే ఈడీ దాడులు చేయిస్తున్నారని, రాష్ట్రంలో పెరుగుతున్న అసంతృప్తి దిశ మార్చేందుకు కూడా టాస్మాక్ కార్యాలయాలు, గోడౌన్లలో ఈడీ దాడులు జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, అందిస్తున్న సంక్షేమ సహాయాలపై ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తిరువారూరులో గురువారం పర్యటించిన ఆయన రాత్రి సన్నిధి వీధిలోని ఇంట్లో బసచేశారు. రెండో రోజైన శుక్రవారం తిరువారూరు మున్సిపల్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశమై, శాఖల వారీగా చేపట్టిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయనిధి మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేలా ముఖ్యమంత్రి స్టాలిన్ సూచన మేరకు నలుగురు మంత్రులతో కమిటీ ఏర్పాటుచేశామన్నారు. ప్రస్తుతం ఈ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యల తెలుసుకుంటోందని, కమిటీ నివేదిక అనంతరం వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. త్రిభాషా విధానం అమలుచేయాలని నిర్బంధం, పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన, నిధుల కేటాయింపులో పక్షపాతం తదితరాలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

'నీట్'కు వ్యతిరేకంగా డీఎంకే సంతకాల సేకరించిన సమయంలో విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేశారన్నారు. వీరిలో పాఠశాల విద్యార్థుల వద్ద సంతకాలు సేకరించలేదని తెలిపారు. ప్రస్తుతం త్రిభాషా విధానానికి మద్దతుగా బీజేపీ చేపట్టిన సంతకాల సేకరణకు పాఠశాల విద్యార్థులను కూడా బలవంతం చేస్తున్నారన్నారు. అలాంటి చర్యలు విడనాడాలని హితవు పలికారు. ఇప్పటికే బీజేపీ 'మిస్ట్ కాల్'తో కోటి సభ్యులను చేర్చినట్లు ప్రకటించిందని, ప్రస్తుతం చేపట్టిన సంతకాల సేకరణ కూడా తాము అలాగే చూస్తున్నామని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి తెలిపారు. తిరువారూరు జిల్లా పళవాంగుడి పంచాయతీలో మహిళా స్వయం సహాయక బృందాలతో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి సమావేశమయ్యారు. సమావేశంలో పాల్గొన్న గిరిజన కుటుంబాలకు చెందిన ఐదుగురు, ఇళ్లు, పట్టా కావాలని విజ్ఞప్తి చేశారు. దివ్యరాజా, నాగరాజ్ మురుగయ్యన్, స్టాలిన్ సౌందరరాజ్, సుకన్య తదితరులకు కలైంజర్ కనవు ఇల్లం పథకంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం మంజూరు సంబంధించిన ఉత్తర్వులు, సుకన్య మేఘనాథన్ కు ఇంటి పట్టాను సాయంత్రం వారిళ్లకే వెళ్లి ఉప ముఖ్యమంత్రి అందజేశారు. సమస్య తెలిపిన ఆరు గంటల్లోనే స్పందించి తాము ఇళ్లు నిర్మించుకొనేందుకు ఆర్థికసాయం, ఇంటి పట్టా అందజేసినందుకు వారు ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాహుల్ గాంధీ యూట్యూబర్‌గా మారారా?



**న్యూఢిల్లీ-నవభూమి:**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై.. షిండే శివసేన నాయకుడు సంజయ్ నిరుపమ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ ఈ నెల 6వ తేదీన ముంబైలోని ధారావి ప్రాంతాలో పర్యటించిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అక్కడకు రాహుల్ గాంధీ ఓ కాంగ్రెస్ నాయకుడిలా వచ్చినట్లు తనకు ఏమాత్రం అనిపించలేదని.. కేవలం యూట్యూబర్‌లా వచ్చి ఆ ప్రాంతాన్ని సందర్శించి వెళ్లిపోయినట్లు అనిపించిందని శివసేన నాయకుడు విమర్శించారు. ఆ పూర్తి వవరాలు మీకోసం. రాహుల్ గాంధీ ధారావి యాత్రను పరిశీలిస్తే.. ప్రతీ ఒక్కరికీ ఆయన అక్కడకు కాంగ్రెస్ నాయకుడిగా వచ్చినట్లు అనిపించదని, యూట్యూబర్‌గానే వచ్చి సందర్శించి వెళ్లిపోయినట్లు కనిపిస్తుందన్నారు. తాను ధారావికి వచ్చినట్లు కొన్ని వీడియోలు తీయించుకుని వచ్చిన పని అయిపోయిందంటూ వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. ముంబై కాంగ్రెస్ పార్టీ దివాళా తీసే పరిస్థితిలో ఉన్నప్పటికీ ఆ పార్టీ అగ్రనేత స్థానిక నేతలను ఎవరినీ కలవకుండానే వెళ్లిపోయారని విమర్శించారు. ముంబైలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం చాలా నెలలుగా అద్దె కూడా చెల్లించట్లేదని చెప్పారు. దాంతో పాటు పార్టీ కార్యాలయానికి సుమారు రూ.5 లక్షల కరెంటు బిల్లు కూడా చెల్లించాల్సి ఉందంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గతంలో తాను ముంబై కాంగ్రెస్ యూనిట్ చీఫ్‌గా నాలుగేళ్ల పాటు పని చేసినట్లు గుర్తు చేసిన నిరుపమ్.. ఏనాడు ఇంత ఘోరమైన పరిస్థితులు మాత్రం లేవని చెప్పుకొచ్చారు. బాల్‌థాక్రేను ఆదర్శంగా తీసుకుని సంజయ్ నిరుపమ్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఒకసారి శివసేన నుంచి, ఒకసారి కాంగ్రెస్ నుంచి రాజ్యసభకు వెళ్లారు. 2009-14 మధ్య కాంగ్రెస్ నుంచి లోక్‌సభ ఎంపీగా కూడా పని చేశారు. అయితే గతేడాది ఏప్రిల్‌లో క్రమశిక్షణ చర్యల కింద కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆయనపై ఆరేళ్ళాటు సస్పెన్షన్ వేటు వేసింది. దీంతో ఆయన కాంగ్రెస్‌కు రాజీనామా చేసి షిండే శివసేన వర్గంలో చేరారు. ఈ నెల 6వ తేదీన ముంబైలోని ధారావి ప్రాంతంలో పర్యటించిన రాహుల్ గాంధీ, స్థానిక తోలు పరిశ్రమ కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇతర స్థానిక పరిశ్రమల కార్మికులతోనూ ముచ్చటించారు. ముంబైలోని ధారావి మురికివాడలను అభివృద్ధి చేయాలన్న ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ దాని కూటమి పార్టీలు వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. మహాయుతి కూటమి మహారాష్ట్రలో అధికారంలోకి రాగానే ధారావి డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయి. అదానీ గ్రూప్ ఈ నిర్మాణ పనుల టెండర్‌ను దక్కించుకుని పనులు మొదలు పెట్టింది.

# రన్యారావు ఒంటిపై గాయాలు

## కస్టడీకి తీసుకున్న అధికారులే దాడి చేశారా?



**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం అక్రమంగా తరలిస్తూ దొరికిన కన్నడ నటి రన్యారావు కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా రన్యారావు దర్యాప్తులో వెల్లడైన కొన్ని విషయాలను అధికారులు వెల్లడించారు. నటి శరీరంపై పలు చోట్ల గాయాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ గాయాలకు కారణం పోలీసు అధికారులేనని.. వాళ్లే ఆమెను కస్టడీకి తీసుకుని దాడికి పాల్పడ్డారంటూ వార్తలు వస్తున్నాయి. మరి వాటిలో నిజం ఎంత ఉందో మనం ఇప్పుడు తెలుసుకుందాం. నటి రన్యారావు వీఐపీ ప్రోటోకాల్స్‌ను దుర్వినియోగం చేస్తూ బంగారం అక్రమంగా తరలిస్తోందని, ఓ సిండికేట్ ముఠాగా ఏర్పడి ఈ దందా నడిపిస్తున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. నటిని దర్యాప్తు చేస్తుండగా ఆమె ఒంటిపై పలు చోట్ల గాయాలు ఉన్నట్లు కూడా గుర్తించామన్నారు. ఈక్రమంలోనే గాయాలకు కారణం పోలీసులేనని.. వారే కస్టడీలో ఆమెపై దాడికి పాల్పడ్డారంటూ వార్తలు వచ్చాయి. కానీ అవన్నీ తప్పుడు వార్తలు అని డీఆర్ఐ అధికారులు వెల్లడించారు. అలాగే కర్ణాటక మహిళా కమిషన్ సైతం దీనిపై స్పందించింది. రన్యారావు ఒంటిపై ఉన్న గాయాలు చాలా పాతవని అని చెప్పారు. ఆ గాయాలు ఆమె దుబాయ్‌కి వెళ్లడానికి చాలా రోజుల ముందే జరిగినట్లు కూడా నటి ఒప్పుకుందని డీఆర్ఐ అధికారులు స్పష్టం చేశారు. ఈక్రమంలోనే గాయాల విషయంపై అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు నటి రన్యారావు దర్యాప్తునకు పూర్తిగా సహకరించడం లేదని డీఆర్ఐ అధికారులు కోర్టుకు తెలిపారు. శుక్రవారం నాడు నటి రన్యారావుని కోర్టులో ప్రవేశ పెట్టారు. జడ్జి ముందు రన్యారావు కంటతడి పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి మూడు రోజుల పాటు విచారించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్‌కు అనుమతులు ఇస్తూ సంబంధిత కోర్టు శుక్రవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఇదంతా ఇలా ఉండగా.. దుబాయి నుంచి 14.2 కిలోల బంగారాన్ని దుస్తుల్లో దాచుకుని అక్రమంగా తరలిస్తుండగా భద్రతా అధికారులు నటి రన్యారావును పట్టుకున్నారు. తరచూ దుబాయి వెళ్లడం అందులోనూ ఒకే రకమైన దుస్తులు ధరిస్తుండటంతో అధికారులకు అనుమానం వచ్చి ఆమెపై నిఘా పెట్టి ఆమెను తనిఖీ చేయగా బంగారం స్మగ్లింగ్ వ్యవహారం బయట పడింది. ముఖ్యంగా ఆమె ఇంట్లోనూ సోదాలు చేయగా.. రూ.2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, 14.2 కిలోల బంగారు బిస్కెట్లు, మరో రూ.2.67 కోట్ల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ కన్నడ నటి గత 6 నెలల్లో ఏకంగా 27 సార్లు దుబాయికి వెళ్లి వచ్చింది. దుబాయితో పాటు సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకూ ప్రయాణించినట్లు అధికారులు గుర్తించారు. సంఘ విద్రోహ శక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని అధికారులు ప్రాథమిక విచారణలో గుర్తించి ఆ దిశగానూ దర్యాప్తు చేస్తున్నారు.

## వైజయంతిమాల క్షేమం.. వదంతులపై ఆమె కుమారుడు




**చెన్నై- నవభూమి:**సీనియర్ నటి, ప్రముఖ నృత్య కళాకారిణి వైజయంతి మాల ఇక లేరంటూ వస్తున్న వార్తలను ఆమె కుమారుడు సుచీంద్ర బాలి తోసిపుచ్చారు. వైజయంతిమాల పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్ట్ చేశారు. వదంతులను నమ్మరాదని కోరారు. తొంభై ఒక్క ఏళ్ల వైజయంతిమాల కన్నుమూశారంటూ శుక్రవారం అనధికార వార్తలు వెలువడ్డాయి. దీంతో సుచీంద్ర బాల వెంటనే ఫేస్‌బుక్, వాట్సాప్ మాధ్యమాల్లో వివరణ ఇచ్చారు. తన తల్లి పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని, తక్కిన వార్తలన్నీ నిరాధారమని అన్నారు. నిజానిజాలు నిర్ధారించుకున్న తర్వాతే ఎవరైనా సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు.

**జనవరిలో చెన్నైలో ప్రదర్శన ఇచ్చిన నటి**

వైజయంతీమాల ఈ ఏడాది జనవరిలో చెన్నైలో భరతనాట్య కళాప్రదర్శన ఇచ్చారు. ప్రముఖ మ్యుజిషియన్ గిరిజాశంకర్ ఈ ప్రదర్శనకు వోకల్ సహకారం అందించారు. పద్మవిభూషణ్ డాక్టర్ వైజయంతి బాలి అమ్మతో వేదిక పంచుకోవడంతో ఒక గౌరవంగా భావిస్తున్నానని, ఆమె ప్రతిభ అనితరసాధ్యమని, భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిదాయకమని గిరిజాశంకర్ అన్నారు. ఈ ప్రదర్శన తమకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పారు.

**తొలి లేడీ సూపర్‌స్టార్**

ఇండియన్ సినిమా తొలి లేడీ సూపర్‌స్టార్‌గా వైజయంతీమాలకు ప్రత్యేక స్థానం ఉంది. 16 ఏళ్ల వయస్సులో 'వాళ్కై' అనే తమిళ సినిమాతో నటిగా ఆమె రంగప్రవేశం చేశారు. ఆ తర్వాత సంవత్సరం 'జీవితం' అనే తెలుగు చిత్రంలో నటించారు. 1954లో వచ్చి రొమాంటిక్ ఫిల్మ్ 'నాగిన్' ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. 1955లో విడుదలైన "దేవదాసు" చిత్రంలో చంద్రముఖిగా ఆమ నటించారు. 'సంగమ్', 'జ్యూవెల్ థీఫ్', 'ఆమ్రపాలి', 'గన్వార్' వంటి పలు చిత్రాలు సూపర్‌హిట్ అయ్యాయి. 2024లో భారతప్రభుత్వం 'పద్మవిభూషణ్'తో ఆమెను గౌరవించింది. 1984లో తమిళనాడు సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఆమె పోటీ చేశారు.



## మహిళా సమృద్ధి యోజన పథకం ప్రారంభం



**ఢిల్లీ-నవభూమి:** దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. 'మహిళా సమృద్ధి యోజన' పథకాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ పథకానికి నేడు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. ఈ పథకం కింద ఢిల్లీలోని అర్హత కలిగిన మహిళలకు నెలకు రూ.2,500 అందించనున్నారు.ఢిల్లీలో అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందజేస్తామని బీజేపీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ ప్రభుత్వం శనివారం మంత్రివర్గ సమావేశంలో మహిళా సమృద్ధి యోజన పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద మహిళలకు ఆర్థిక సాయం అందించేందుకు రూ.5,100 కోట్లు కేటాయించినట్లు జేపీ నడ్డా ప్రకటించారు.

## కమ్యూనిస్టు పార్టీలు ప్రజల్లో మళ్ళీ ఉత్తేజాన్ని నింపగలవా?

శతవార్షికోత్సవాలు జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీలు ప్రజల్లో మళ్ళీ ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపగలవా? అనే ప్రశ్న ఇప్పుడు బలంగా వినిపిస్తున్నది. మన దేశంలో కమ్యూనిస్టు పార్టీలు వంద చీలికలు కావచ్చు గానీ అవి సాధించిన విజయాలు కూడా అంతకు మించి ఉన్నాయి. రాజ్యాంగ రచన సాగుతున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ రెండు చోట్ల రైతాంగ సాయుధ పోరాటాలకు నాయకత్వం వహిస్తున్నది. అలాంటి పోరాటాలను నివారించే ఒక రక్షణాత్మక విధానంగా కూడ రాజ్యాంగ రచన సాగింది. రాజ్యాంగం అమల్లోనికి వచ్చిన తరువాత, సామాన్య ప్రజల హితం కోసం రూపుదిద్దుకున్న అనేక చట్టాలు కమ్యూనిస్టుల ప్రభావంతో వచ్చినవే. జమిందారీవ్యవస్థ రద్దు, భూపరిమితి చట్టాలు, పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల చట్టం, వెట్టిచాకిరీ వ్యవస్థ రద్దు, అటవీ భూములపై ఆదివాసులకు హక్కులు మొదలైనవన్నీ కమ్యూనిస్టు %-% నక్సలైట్ ఉద్యమాల ప్రభావంతో వచ్చినవే. ఇందిరాగాంధీ 'గరిబీ హటావో', ఎన్.టి. రామారావు కిలో రెండు రూపాయల బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు ఇళ్ళు వగయిరా పథకాలు కూడా కమ్యూనిస్టు అభిమానుల్ని తమ వైపునకు లాక్కోవడానికి ప్రవేశపెట్టిన పథకాలే.కమ్యూనిస్టు పార్టీ, సంఘపరివార్ ఒకేసారి పుట్టాయి. అన్ని రకాల వనరులు, వంద అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ సంఘపరివార్ సంపూర్ణ అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి దాదాపు తొంభై ఏళ్లు పట్టింది. దానికి కారణం కమ్యూనిస్టు పార్టీలు అనుసరించిన మతసామరస్య భావజాలమే. అయితే, కమ్యూనిస్టు పార్టీల నాయకులకు కూడా స్థలకాల పరిమితులు ఉన్నాయి. తొలితరం కమ్యూనిస్టు నాయకులు గ్రామాల్లో భూమి సంబంధిత సామాజికవర్గాల నుండి వచ్చినవారు. వ్యవసాయం, నీటిపారుదల గురించి పరిజ్ఞానం ఉన్నవారు. వ్యవసాయ కూలీల మీద సానుభూతి ఉన్నవారు. అప్పటి పరిస్థితుల్లో వ్యవసాయ కూలీల విముక్తే దేశవిముక్తి అని గట్టిగా నమ్మినవారు. ఆ దృక్పథంతోనే 'ఆంధ్రాథీసిస్', 'వ్యవసాయిక విప్లవం' వంటి కార్యక్రమాలు పుట్టాయి. జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయరంగానికి సింహవాటా ఉన్న కాలం అది. అందువల్ల కమ్యూనిస్టు పార్టీలు అప్పట్లో వెలుగులో కొనసాగాయి. ఒక మహా యంత్రవిప్లవం ఒకటి వస్తుందనిగానీ, ఉత్పత్తి సంబంధాల సమీకరణలు సమూలంగా మారిపోతాయనిగానీ వాళ్ళు ఊహించలేదు. అది వారి కాలపరిమితి.1990వ దశకంలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజానికి ఆమోదాంశం సంక్షోభంలో పడింది. ప్రపంచ విప్లవ కేంద్రంగా ఒక వెలుగు వెలిగిన రష్యా సోషలిస్టు దేశంగా పతనమైంది. చైనా సోషలిజం మీద కూడ అనుమానాలు తలెత్తాయి. కమ్యూనిజం మీద అంతిమపోరుకు ప్రపంచ బ్యాంకు సిద్ధమైంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భవించింది. సరళీకృత ఆర్థిక విధానం వ్యాపించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విజృంభించింది. జాతీయ స్థూల ఉత్పత్తిలో వ్యవసాయం వాటా 15శాతానికి పడిపోయింది, పారిశ్రామిక ఉత్పత్తి వాటా కూడా ఆ స్థాయికే పరిమితం అయ్యింది. సేవారంగం అనూహ్యంగా పెరిగి దాదాపు 70శాతానికి చేరుకుంది. వర్గ స్పృహ వెనుకంజ వేసి ఉనికివాదం పెరిగింది.ఇండియాలో చేపట్టాల్సిన విప్లవ కార్యక్రమం ఏమిటో తోచక నలుగురు సభ్యులతో కూడిన ఒక బృందం 1951 ఫిబ్రవరిలో స్టాలిన్ దగ్గరకు వెళ్ళింది. "ముందు మీ దేశాన్ని, మీ సమాజాన్నీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి, దానికి అనువైన ఒక విప్లవ కార్యక్రమాన్ని రూపొందించుకోండి" అన్నాట్ట స్టాలిన్. భారత కుల మత తెగ రంగాల్లో తీవ్రంగా కొనసాగుతున్న సంఘర్షణ కూడ వర్గపోరాటమేనని కమ్యూనిస్టు నాయకులకు అర్థం కాలేదు. ఫలితంగా, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీలు, మహిళలు తదితర ఉనికివాద సమూహాలు చాలావరకు కమ్యూనిస్టు పార్టీలకు దూరం అయ్యాయి. చైనాలో 1940 ప్రాంతంలో మావో చెప్పిన నూతన ప్రజాస్వామిక విప్లవమే ఇప్పటికీ మనదేశంలో అనేక కమ్యూనిస్టు పార్టీల కార్యక్రమంగా వుందంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. చైనా నూతన ప్రజాస్వామిక విప్లవంలో సామ్రాజ్యవాద వ్యతిరేకత అనే కోణం కూడ వుంది. ఇక్కడ అదిలేదు.సరైన సమయం కోసం ఎదురు చూస్తున్న సంఘపరివార్ శక్తులు కమ్యూనిస్టు పార్టీల బలహీన సమయంలో ఆ 1990ల లోనే - విజృంభించారు. రాజకీయరంగంలో కమ్యూనిస్టుల వెనుకంజతో ఏర్పడిన శూన్యాన్ని వాళ్లు ఆక్రమించుకున్నారు. భౌగోళికంగానూ, బౌద్ధికంగానూ వ్యాపించారు. సంఘపరివార్ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని 2004 ఎన్నికల్లో ఓడించిన ప్రజలు కమ్యూనిస్టుల మీద తమ నమ్మకాన్ని మరోసారి వ్యక్తం చేశారు. ఆ ఎన్నికల్లో వామపక్షాలకు 60 సీట్లు వచ్చాయి. రష్యా పతనం తరువాత ఇదొక అద్భుతం. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి 'రైట్ ఆఫ్ ద సెంటర్'కు వ్యతిరేకంగా 'లెఫ్ట్ ఆఫ్ ద సెంటర్'గా యూపీఏ-1 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అయిన మన్మోహన్ సింగ్ ప్రధాని అయ్యారు. అయినప్పటికీ యూపీఏ%-%1 ప్రభుత్వం వామపక్షాల ప్రభావంతో ప్రజలకు అనేక మేళ్లు తలపెట్టింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అలా రూపొందిందే.అయితే, అమెరికాతో పౌర అణు ఒప్పందాన్ని వ్యతిరేకించిన వామపక్షాలు జులై 9, 2008న యూపీఏ-1 నుండి బయటికి వచ్చాయి. పార్లమెంటరీ ప్రజాస్వామంలో ప్రజలు ఇచ్చిన ఒక సువర్ణ అవకాశాన్ని వామపక్షాలు చేజేతులా పాడుచేసుకున్నాయి. ఇదో మహాతప్పిదం. వామపక్షాలు వదిలి వెళ్ళిపోయాక అధికారాన్ని నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ రకరకాల వాళ్ళతో చేతులు కలిపి భ్రష్టుపట్టించింది.

# మా హక్కులు మాకిచ్చేది ఎప్పుడు?



"అమ్మ కడుపులో పడిన ప్పుడు ఆడ శిశువని , అమ్మాయిగా ఉన్నప్పుడు కామపిశాచులతో, అమ్మగా మారినప్పుడు మగ శిశువును కనలేదని , పుట్టింటికి వెళ్లాలంటే పది ప్రశ్నలు, నచ్చింది కొనాలంటే వంద అనుమతులు. మహిళల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు భర్తల ఆంక్షల మధ్య ఆవిరి అవుతున్నాయి " ఇది నేటి సామాన్య మహిళా ముఖ చిత్రం. అందరి పరిస్థితి ఇలా ఉండకపోవచ్చు. కొందరి విషయంలో మాత్రం ఇది నిజం !

ఇలా చెప్పుకుంటే చాలా రంగాలలో మహిళలు వివక్షతకు గురవుతూనే ఉన్నారు. ఇది ఇక్కడితోనే ఆగడం లేదు. ఆర్థిక స్వాతంత్రం ఉన్నా ఖర్చు చేయడం మాత్రం మగవారి కనుసన్నల్లోనే ! మహిళలు రాజకీయ పదవులకు ఎన్నికైనా కొంతమంది విషయంలో అధికారం చలాయించేది మాత్రం వారి ప్రతినిధులే ! అధిక శాతం సమాజంలో కనిపిస్తున్న తీరు. ఇంకా " అత్తని, ఆడపడుచుని తన అమ్మలా చూసుకోని కోడళ్ళూ ఉన్నారు. అదే సమయంలో కోడలని తన కూతురులా భావించని అత్తలూ ఉన్నారు. ఇద్దరూ మహిళలే " ! ఇక్కడ ఎవరిని అక్షేపించడం లేదు. ఇది ప్రస్తుత సమాజంలో జరుగుతున్న కొంతమంది మహిళల అగచాట్ల వాస్తవాలకు అక్షర రూపం. మహిళ అవసరం లేని వాణిజ్య ప్రకటనలలో కూడా మహిళలనే చూపిస్తున్నారు. కొంతమంది పురుషుల పదునైన చూపులకు ఆరేళ్ళ నుండి అరవై ఏళ్ల వరకు వయసున్న మహిళలు భయపడుతున్నారు. ఏ వార్తలు విన్నా ఏమున్నది గర్వకారణం ! ప్రతీ రోజు దేశంలో ఎక్కడో ఒక దగ్గర కామాంధులకు ఓ ఆడది బలై పోతూనే ఉంది. ఇది ఇప్పటి సమస్య కాదు. అనాదిగా మహిళలు అనుభవిస్తున్న వ్యథ.

**ఈ ఒక్కరోజే మాత్రమేనా ?**

ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. వాస్తవం చెప్పాలంటే సమాజం ఈ ఒక్క రోజు మాత్రమే స్త్రీల గురించి ఆలోచిస్తుంది. తరువాత షరా మామూలే. ఈ రోజు మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రాజకీయ విజయాలను జరుపుకునే ప్రపంచ మహిళా దినోత్సవం. మహిళా సాధికారిత సాధించాలంటే



రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, సామాజికంగా, భౌతికంగా రాటు తేరాల్సిందే. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్నట్లు "సామాజిక పురోగతికి రాజకీయ అధికారమే కీలకం". సాధికారత అంటే ఒకరి దయా దాక్షిణ్యాల, అనుమతుల మీద ఆధారపడాల్సిన అవసరంలేని స్వతంత్ర వైఖరితో ఇతరులతో సమాన స్థాయిలో వ్యవహరించగలగడం, నిర్ణయాలు తీసుకోగలగడం. భావజాలపరమైన అడ్డుగోడలు లేకుండా సామాజిక వాతావరణం కలిగి ఉండడం. స్త్రీవాదం కేవలం స్త్రీలకు సంబంధించినదే కాదు. దీనికి అందరి సహాయ సహకారాలు అవసరం. సమానత్వం కోసం మహిళల పోరాటం ఏ ఒక్కరి లేదా ఏ ఒక్క సంస్థకు చెందినది కాదు. మానవ హక్కుల గురించి పట్టించుకునే వారందరి సమిష్టి కృషికి సంబంధించినది. మహిళా సాధికారత అనేది కేవలం సామాజిక న్యాయానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. ఇది ఆర్థిక అనివార్యం కూడా. ప్రతి మహిళ విజయం మరొకరికి స్ఫూర్తిగా ఉండాలి. ఒకరినొకరు ఉత్సాహపరిచినప్పుడు మాత్రమే బలంగా ఉంటారు.

**ఆరోగ్యం అవసరం !**

ఆరోగ్యమే నిజమైన సంపద. బంగారం, వెండి ముక్కలు కాదు. స్త్రీకి ఆరోగ్యమే మూలధనం. ఎందుకంటే ఏది సాధించాలన్నా ఆరోగ్యం అవసరం. గత రెండు శతాబ్దాలుగా పురుషులు, మహిళలు ఇద్దరికీ ఆయుర్దాయం పెరిగినప్పటికీ సగటున స్త్రీలు తమ జీవితాల్లో పురుషుల కంటే నాల్గవ వంతు ఎక్కువ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మహిళా సాధికారిత సాధించే సమయంలో విద్య, వృత్తి, వ్యక్తిగత జీవితాన్ని కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మరిన్ని అడ్డంకులు ఎదురవుతాయి. మహిళలు తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకోకుండా, సమాజంలో పూర్తిగా పాల్గొనకుండా నిరోధించే అడ్డంకులను విచ్ఛిన్నం చేయాలి. మహిళలు అధికారం సాధించేకొద్దీ అడ్డంకులు తగ్గుతాయి. మహిళల హక్కులు, లింగ సమానత్వం సాధించడానికి మహిళల ఆర్థిక సాధికారత అవసరం. మహిళలు, బాలికల విద్యాసాధనను పెంపొందించడం మహిళల ఆర్థిక సాధికారతకు మరింత సమగ్రమైన, పర్యావరణపరంగా స్థిరమైన ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది.

**ఇంకా 149 వ స్థానమేనా ?**

ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ నిర్వహించిన పరిశోధనలో పార్లమెంటు దిగువ సభలో పనిచేసే మహిళల శాతం పరంగా భారతదేశం 193 దేశాలలో 149వ స్థానంలో ఉంది. జనాభాలో సగం మంది మహిళలు ఉన్న దేశంలో, భారతదేశంలో లోక్‌సభలో 13.6%, రాజ్యసభలో 16.8% ప్రాతినిధ్యం ఉంది. గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్2023లో ప్రపంచంలో మొత్తం 146 దేశాలలో 127వ స్థానంలో ఉన్న మన దేశం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 2024లో రెండు స్థానాలు దిగజారి 129వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుత పోకడలు ఇలాగే కొనసాగితే 2030 నాటికి 34.2 కోట్ల కంటే ఎక్కువ మంది మహిళలు బాలికలు అత్యంత పేదరికంలో జీవించే అవకాశం ఉంది.

**ఎన్నో సవాళ్లు ! మరెన్నో సమస్యలు:**

లింగ సమానత్వం మహిళల సమస్య మాత్రమే కాదు! ఇది మానవ హక్కుల సమస్య కూడా ! ప్రపంచవ్యాప్తంగా 37 శాతం మహిళల మాత్రమే. ఇంటర్నెట్‌ను ఉపయోగించని వారితో డిజిటల్ విభజన లింగపరంగానే ఉంది. అంటే పురుషుల కంటే 25.9 కోట్ల తక్కువ మంది మహిళలు ఇంటర్నెట్‌ను ఉపయోగిస్తున్నారు. విద్యలో లింగ అసమానతలు, పనిచేసే ప్రదేశంలో లింగ పక్షపాతం, బాల్య వివాహం, వరకట్న సమస్య, లింగ ఆధారిత హింస, సంఘర్షణ, ఆహార అభద్రత, సామాజిక రక్షణ లేకపోవడం వంటి అనేక బెదిరింపులను మహిళలు ఎదుర్కొంటున్నారు. గృహ హింస పనిచేస్తున్న ప్రదేశంలో హింస అనేది మహిళల హక్కుల ఉల్లంఘనే వారి ఆర్థిక భాగస్వామ్యానికి ఆటంకం కలిగిస్తుంది. మహిళల ఆర్థిక సాధికారతలో మానవ హక్కులు ప్రధానమైనవి. అన్యాయమైన, పితృస్వామ్య ఆర్థిక వ్యవస్థలు లింగ అసమానతను పెంపొందించాయి. వివక్షతతో కూడిన సామాజిక నిబంధనలు మహిళలకు ఉద్యోగాలు, ఆస్తులకు అడ్డుగా నిలుస్తున్నాయి.1952లో మొదటి లోక్‌సభకు ఎన్నికైనప్పుడు మహిళలు 4.4% మాత్రమే ఉన్నారు.

**పరిష్కారాలు:**

మహిళల హక్కులు, లింగ సమానత్వం సాధించడానికి మహిళల ఆర్థిక సాధికారత అవసరం. ఎక్కువ మంది మహిళలు పని చేస్తే, ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. మహిళల, బాలికల విద్యాసాధనను పెంపొందించడం మహిళల ఆర్థిక సాధికారతకు మరింత సమగ్రమైన, పర్యావరణ పరంగా స్థిరమైన ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. మహిళల ఆర్థిక సాధికారతను వేగవంతం చేయడానికి దోహదపడే అంశాలను చూస్తే ఆర్థిక వనరులతో మహిళలను అనుసందానించడం వలన వారి ప్రాథమిక అవసరాలను తీర్చడంలో, వ్యాపారాలను ప్రారంభించడంలో, అభివృద్ధి చేయడంలో వారికి సహాయపడుతుంది. మహిళలకు ఆర్థిక వనరులతోపాటు భూమి, సమాచారం, సాంకేతికత, సహజ వనరులు అందుబాటులో ఉండాలి. సైన్స్, టెక్నాలజీ ఇంజినీరింగ్‌తో సహా ప్రస్తుతం వారు తక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్న రంగాలలో మహిళల అర్ధవంతమైన భాగస్వామ్యాన్ని పెంచడం వారి సాధికారతకు కీలకం. ఉపాధిలో లింగ అంతరాలను మూసివేయడం ద్వారా ప్రపంచం జిడిపిలో 20 శాతం పెరుగుదలను చూడవచ్చు. ఇంకా మహిళా పారిశ్రామికవేత్తలు విజయవంతం అయినప్పుడు వారు ఉద్యోగాలను సృష్టించగలరు. 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత చట్టసభలలో సంఖ్య కేవలం 12.15% ఉంది. ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 74 మంది, రాజ్యసభలో 39 మంది మహిళలు ఉన్నారు. ఇది ఇంకా పెరగాలంటే ఆమోదం పొందినా అమలుకు నోచుకోని చట్టసభలలో మహిళా రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి. గాంధీజీ కలలు కన్నట్లుగా మహిళా అర్ధరాత్రి భయం లేకుండా తిరగడానికి, సమాజంలో సవాళ్ల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం.


**కింజరాపు అమరావతి**
**ఫోన్: 8247286357**


# పురుషులతో స్త్రీలు సమానమయ్యేది ఎప్పుడు ?



**మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ సంవత్సరం మార్చి 8న జరుపుతారు. 2025 సంవత్సరానికి "చర్యను వేగవంతం చేయండి" అనేది ఇతివృత్తం. లింగ సమానత్వాన్ని సాధించడానికి వేగవంతమైన నిర్ణయాత్మక చర్యలు తీసుకోనే ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుంది. వ్యక్తిగత, వృత్తిపరమైన రంగాలలో మహిళలు ఎదుర్కొంటున్న వ్యవస్థాగత అడ్డంకులు, పక్షపాతాలను పరిష్కరించడంలో వేగం ఆవశ్యకతను ఇది పెంచుతుంది. అందరం కలిసి ప్రపంచవ్యాప్తంగా పురోగతి రేటును వేగవంతం చేయడానికి చర్యను వేగవంతం చేయవలసిన అవసరం ఉంది.

**చరిత్ర:** ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రారంభంలో మహిళా దినోత్సవం వేరు వేరు తేదీలలో ఆచరించబడింది. చికాగోలో 1908 మే 3 న, న్యూయార్క్లో 1909 ఫిబ్రవరి 28న జరిగాయి. 1910 ఫిబ్రవరి 27 రెండవ అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెనహాగెన్ లో జరిగింది. అమెరికా సామ్యవాదులచే ఉత్తేజితులై జర్మన్ సామ్యవాది లూయిస్ జియట్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా సహ జర్మన్ సామ్యవాది క్లారా జెట్కిన్ సమర్థించారు. 17 దేశాలనుండి వచ్చిన 100 మహిళలు మహిళలకు ఓటుహక్కుతో పాటు సమానహక్కులు సాధించడానికి సరియైన వ్యూహమని అంగీకరించారు. తదుపరి సంవత్సరం 1911 మార్చి 19న పదిలక్షలమంది పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో 1911 మార్చి 19 న మహిళా దినోత్సవం ఆచరించారు. ఆస్ట్రో హంగేరియన్ రాజ్యంలో 300 పైగా ప్రదర్శనలు జరిగినవి. వియన్నాలో రింగ్ స్ట్రాసెలో ప్రదర్శన చేశారు. మహిళలు ఓటుహక్కు, ప్రభుత్వ పదవుల హక్కు అడిగారు. ఉపాధిలో లింగ విచక్షణ పద్ధతులను ప్రతిఘటించారు. 1914 వరకు మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు





జరిగినా అవేవీ మార్చి 8న జరగలేదు. అయితే 1914 నుండి ఆ రోజుని మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు. అప్పటినుండే అన్నీ దేశాల్లోనూ మార్చి 8 నే మహిళా దినోత్సవంగా తీర్మానించారు. 1914 లో జర్మనీ జరుపుకున్న మహిళా దినోత్సవాన్ని మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు. అయితే1918 గానీ వారికి ఓటు హక్కు రాలేదు.

**మన దేశంలో మహిళల పాత్ర:**

కొన్ని సహస్రాబ్దులుగా మన దేశంలో మహిళల పాత్ర అనేక మార్పులకు లోనౌతూ వచ్చింది. ప్రాచీన కాలంలో పురుషులతో సమాన స్థాయి కలిగివున్న మహిళలు మధ్యయుగంలో అధమ స్థాయికి అణచబడ్డాయి. అనేకమంది సంఘ సంస్కర్తలు తిరిగి వారికి సమాన హక్కుల కల్పన కోసం కృషి చేసారు. బ్రిటిషు పాలనలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు ఫులే వంటి సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు. రాజా రామ్మోహన్ రాయ్ ప్రయత్నాలు 1829లో గవర్నర్ జనరల్ విలియం కావెండిష్ బెంటింక్ అధ్వర్యంలో సతీసహగమనం నిర్మూలించబడడానికి కారణమయ్యాయి. ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, వీరేశలింగం పంతులు వంటి వారు వితంతుల పరిస్థితిలో మార్పుకు చేసిన ఉద్యమం 1856 వితంతు పునర్వివాహ చట్టానికి దారితీసింది. పండిత రమాబాయి వంటి చాలామంది మహిళా సంస్కర్తలు మహిళా అభ్యున్నతికి కృషి చేసారు. చంద్రముఖి బసు, కాదంబినీ గంగూలీ, ఆనంది గోపాల్ జోషి వంటివారు డిగ్రీలు పొందిన తొలితరం భారతీయ మహిళలలో కొందరు. మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు. కొంతమంది ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాళ్ళు భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వడ్డేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ. ముత్తులక్ష్మీ రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్ మొదలైనవారు. సుభాష్ చంద్ర బోస్ స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ, లక్ష్మీ సెహగల్ని కెప్టన్‌గా, మొత్తం మహిళలతో కూడిన ది రాణి అఫ్ ఝాన్సీ రెజిమెంట్ను ఏర్పాటు చేసారు. కవయిత్రి, స్వాతంత్ర్య సమర యోధురాలయిన సరోజినీ నాయుడు, భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షురాలైన మొదటి భారతీయ మహిళే కాక భారతదేశంలో ఒక రాష్ట్రానికి గవర్నరయిన మొదటి మహిళ కూడా. నేటి భారతీయ మహిళ విద్య, రాజకీయాలు, మీడియా, కళలు, సంస్కృతీ, సేవా విభాగాలు, విజ్ఞాన, సాంకేతిక రంగాలు వంటి అన్ని రంగాలలో పాల్గొంటోంది. పదిహేనేళ్ళపాటు భారతదేశపు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరా గాంధీ ప్రపంచంలో ప్రధానమంత్రిగా ఎక్కువకాలం పనిచేసిన మహిళ. ఆధునిక భారతదేశంలో మహిళలు దేశ రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ సభాపతి, ప్రతిపక్ష నాయకురాలు వంటి అత్యున్నత పదవులను అలంకరించారు. ప్రస్తుత రాష్ట్రపతి ఒక మహిళ కావడం గర్వించదగ్గ విషయం.

**సవాళ్లు:** విద్యలో పురోగతి సాధించినప్పటికీ లింగ ఆధారిత అసమానతలు కొనసాగుతున్నాయి. లోతుగా పాతుకుపోయిన సామాజిక నిబంధనలు, ఆర్థిక పరిమితులు కొన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కొరత కారణంగా నాణ్యమైన విద్యను పొందడం చాలా మంది బాలికలకు ఒక సవాలుగా మిగిలిపోయింది. ప్రైవేటు రంగంలో పని చేసే ప్రదేశాలలో లింగ అసమానతలు కొనసాగుతున్నాయి. అసమాన వేతనం, పరిమిత కెరీర్ వృద్ధి అవకాశాలు, కార్యాలయంలో వేధింపులు వంటి సవాళ్లను మహిళలు తరచుగా ఎదుర్కుంటున్నారు. గృహ హింస, లైంగిక వేధింపులతో సహా మహిళలపై హింస విస్తృతమైన సమస్య ఉంది. బాల్య వివాహాలు, వరకట్న వ్యవస్థ వంటి లోతుగా పాతుకుపోయిన సాంస్కృతిక ఆచారాలు యువతుల జీవితాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతూనే ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు తరచుగా ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు సరిపోకపోవడం, పునరుత్పత్తి ఆరోగ్యం గురించి తగినంత అవగాహన కలిగి ఉండడం లేదు. దేశంలో విజయవంతమైన మహిళా నాయకులు ఆవిర్భవించినప్పటికీ, మొత్తం మీద మహిళల రాజకీయ ప్రాతినిధ్యం అసమానంగా తక్కువగా ఉంది.

**రాజ్యాంగ హక్కులు:**

మన రాజ్యాంగంలో ఆర్టికల్ 14 మహిళలందరికీ సమానత్వం, ఆర్టికల్ 15 (1) రాష్ట్రాలనిబట్టి ఎటువంటి వివక్షా చూపించకుండా ఉండడం, ఆర్టికల్ 16 విద్య, ఉద్యోగ అవకాశాల్లో సమానత్వం, ఆర్టికల్ 39 (డి) సమాన పనికి సమాన జీతం మొదలైన హామీల నిస్తున్నది. ఆర్టికల్ 15 (3) రాష్ట్రాలు స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక సదుపాయాలను అందించే వీలు కలుగజేస్తుంది. ఆర్టికల్ 51 (ఎ) మహిళల గౌరవానికి భంగం కలిగించే చర్యలను త్యజించాలని సూచిస్తోంది. ఆర్టికల్ 42 స్త్రీలకు ప్రసూతి సెలవలు ఇవ్వడానికి, వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడాన్ని అనుమతిస్తుంది.

**పరిష్కారాలు:** మహిళల ఆర్థిక సాధికారతను పెంపొందించడం, మహిళల్లో ప్రతిభను గుర్తించి అభివృద్ధి చేయాలి. వారిని నాయకత్వం, నిర్ణయం తీసుకోవడంలోను, వ్యాపారం, స్టెమ్ ( ఎస్టిఇఎం - సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్) రంగాలలోకి తీసుకురావడానికి మద్దతు ఇవ్వాలి. వారి అవసరాలను తీర్చే మౌలిక సదుపాయాలను రూపొందించి నిర్మించాలి. వారి ఆరోగ్యం గురించి సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడాలి. స్థిరమైన వ్యవసాయం, ఆహార భద్రతలో మహిళలు పాల్గొనేలా చేయాలి. వారికి నాణ్యమైన విద్య, శిక్షణను అందించాలి. క్రీడలలో మహిళలు, బాలికల భాగస్వామ్యం విజయాన్ని పెంచాలి. సృజనాత్మక, కళాత్మక ప్రతిభను ప్రోత్సహించడం, మహిళల పురోగతికి తోడ్పడే మరిన్ని రంగాలను పరిష్కరించడం లాంటివి చేయాలి. స్త్రీ విద్య కంటే పురుష విద్యకు ప్రాధాన్యత ఇచ్చే సాంప్రదాయ మనస్తత్వాన్ని తొలగించాల్సిన అవసరం ఉంది. శ్రామిక శక్తిలో మహిళల పట్ల సామాజిక దృక్పథాలలో పరివర్తన కూడా అవసరం. మహిళలు తమ కెరీర్‌లలో అభివృద్ధి చెందడానికి సమాన అవకాశాలను అందించాలి. మరింత సమ్మిళితమైన, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం చాలా ముఖ్యం.


**జనక మోహన రావు దుంగ**
**ఫోన్: 8247045230**




## భక్తి సంకుచితమైతే...

భక్తి

చైనాలో ఒక భక్తురాలు ఉండేది. బుద్ధుడు అంటే ఆమెకు ఎనలేని ప్రేమ, సాటిలేని భక్తి ఉండేది. తన ఆస్తిపాస్తులన్నిటినీ అమ్మేసి, వచ్చిన డబ్బుతో మేలి బంగారపు బుద్ధ విగ్రహాన్ని ఆమె తయారు చేయించింది. అయిన వారందరినీ వదిలేసి సహస్ర బుద్ధ మందిరానికి వెళ్ళి, అక్కడే సన్యాసినిగా జీవించసాగింది.అదొక పెద్ద ఆలయం. ఒక భారీ పర్వతాన్ని ఆలయంగా మలిచారు. అందులో వెయ్యి బుద్ధుడి విగ్రహాలు ఉండేవి కాబట్టి దాన్ని 'సహస్ర బుద్ధ ఆలయం' అని పిలిచేవారు. తనతోపాటు తెచ్చుకున్న స్వర్ణ బుద్ధుణ్ణి ఆమె అక్కడే కొలువుతీర్చింది. రోజూ భక్తి శ్రద్ధలతో పూజించేది. పూజలో సువాసన వెదజల్లే చాలా ఖరీదైన అగరుబత్తిలను ఈ విగ్రహం ముందు వెలిగించేది. ఆ సువాసనను తన ఇష్టదైవం... అంటే ఆ బంగారు ప్రతిమ మాత్రమే ఆస్వాదించాలనేది ఆమె కోరిక. కానీ అగరుబత్తిల పొగ తన బుద్ధుడివైపు కాకుండా... ఆలయంలో ఉన్న ఇతర బుద్ధ విగ్రహాల వైపు వెళ్తూ ఉండేది. ఇది ఆమెకు నచ్చేది కాదు. కేవలం తన బుద్ధుడికి మాత్రమే ఆ సువాసన చేరాలంటే ఏం చేయాలా? అని రాత్రింబవళ్ళు తీవ్రంగా ఆలోచించింది. చివరకు ఆమెకు ఒక ఉపాయం తట్టింది. వెంటనే దాన్ని అమలుచేసింది.ఒక గొట్టాన్ని తయారు చేసి, దాన్ని తన బంగారు బుద్ధ విగ్రహం ముందు పెట్టింది. వెలిగించిన అగరు బత్తిలను ఆ గొట్టంలో అమర్చింది. సువాసనను మోసుకొచ్చే పొగ నేరుగా ఆ బుద్ధుడి ముక్కులోకి వెళ్ళే ఏర్పాటు చేసింది. ఆ పొగ తన బుద్ధుడివైపే వెళుతూ ఉంటే చూస్తూ ఆమె ఎంతో ఆనందిస్తూ ఉండేది. కానీ కొద్దిరోజులకే ఆ ఆనందం దుఃఖంగా మారింది. కారణం ఏమిటంటే... ఆమె రోజూ అలా చేయడం వల్ల... ఆ బంగారు బుద్ధుడి ముఖం మసిబారిపోయింది, కళావిహీనంగా మారింది. ఎంతో ప్రశాంతంగా, నిర్మలంగా, ప్రకాశవంతంగా ఉండే ఆ ముఖం నల్లగా, దుఃఖభరితంగా కనిపించింది.



# నవతార



## పిల్లలకు క్రమశిక్షణ నేర్పిద్దాం!

తల్లిదండ్రులు ఓపికగా వ్యవహరిస్తేనే పిల్లలు చెప్పినమాట విని క్రమశిక్షణ నేర్చుకుంటారు. ఆడుతూ పాడుతూ పిల్లలను దారిలోకి తెచ్చుకోవడానికి నిపుణులు సూచిస్తున్న చిట్కాలు...

పిల్లలను చీటికీ మాటికీ కోప్పడకుండా వాళ్లు చేసే పనులను గమనిస్తూ ఉండాలి. మొదట పిల్లలు చేసిన పనిని పొగిడి చిన్న బహుమతి ఇస్తే చాలు. తరవాత తల్లిదండ్రులు ఏమి చెప్పినా పిల్లలు వినడానికి సిద్ధంగా ఉంటారు.తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. వాళ్లతో మాట్లాడుతూ ఆటలు ఆడించాలి. దీంతో పిల్లలు తమ భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడం మొదలుపెడతారు. ఈ సమయంలోనే పిల్లలకు మంచి చెడూ వివరించి చెప్పాలి.

పిల్లలు ఏ విషయమైనా చెబుతున్నప్పుడు శ్రద్ధగా వినాలి. తరవాత వాళ్లు అడిగే ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు చెప్పాలి. పిల్లలవైపు చూస్తూ మృదు స్వరంతో లాలనగా సంభాషించాలి. అప్పుడే తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని గుర్తుపెట్టుకోవాలనే భావన పిల్లల్లో కలుగుతుంది.పిల్లలతో ప్రేమగా, ప్రశాంతంగా, సహనంగా వ్యవహరించాలి. ఇదే క్రమంలో నైతిక విలువలు, మర్యాద, ఇచ్చి పుచ్చుకునే ధోరణి, స్నేహం, దయ, సహాయం లాంటి వాటి గురించి వివరించి చెప్పాలి. దీంతో పిల్లలు పరస్పర గౌరవాన్ని అర్థం చేసుకోగల్గుతారు.సమయానికి పడుకోవడం, నిద్ర లేవడం, హోంవర్క్, పుస్తకాలు సర్దుకోవడం, వ్యక్తిగత శుభ్రతల గురించి పిల్లలకు తెలియజెప్పాలి. దీనివల్ల పిల్లలకు స్వీయ క్రమశిక్షణ అలవడుతుంది.







# అభిరుచితో మ్యాజిక్ స్ఫూర్తి

‘‘అది 2011. నా జీవితంలోనే అత్యంత బాధాకరమైన సంవత్సరం. నా ఆరేళ్ల పాప మూర్ఛ వ్యాధితో మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. నా గుండె ఆగలేదు... కానీ నేను జీవశ్చవంలా మారిపోయాను... ఆరేళ్ల పిల్లను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమె... ఆ బాధ నుంచి బయటపడటానికి అల్లికలు మొదలుపెట్టింది. ఆ అభిరుచే ఆమెను పారిశ్రామికవేత్తను చేసింది. కాలక్షేపానికి ఇంట్లో మొదలైన వ్యాపకం... ఇప్పుడు ఎనిమిది కోట్ల ఆదాయం తెచ్చే సంస్థగా మారింది. భర్తతో కలిసి ‘మ్యాజిక్ నీడిల్స్’ నెలకొల్పి... మూడు వందల మంది అట్టడుగు వర్గాల మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. ముంబయికి చెందిన ఇద్దరు పిల్లల తల్లి హీనా పటేల్ విజయ గాథ ఇది.

“అది 2011. నా జీవితంలోనే అత్యంత బాధాకరమైన సంవత్సరం. నా ఆరేళ్ల పాప మూర్ఛ వ్యాధితో మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. నా గుండె ఆగలేదు... కానీ నేను జీవశ్చవంలా మారిపోయాను. కళ్లు తెరిచినా మూసినా నా కూతురు కళ్ల ముందు మెదులుతుండేది. నా పరిస్థితి చూసి మావారు కల్పేష్, ఇంట్లోవాళ్లు ఆందోళన చెందేవారు. నావల్ల వాళ్లందరూ బాధపడటం నాకు నచ్చలేదు. ఆ బాధ నుంచి బయటకు రావడానికి ప్రయత్నించాను. అందులో భాగంగానే స్వెటర్లు, టోపీలు అల్లడం మొదలుపెట్టాను. కాలేజీ రోజుల్లో అప్పుడప్పుడూ అల్లుతుండేదాన్ని. క్రమంగా అల్లిక నా అభిరుచి గా మారిపోయింది. అదే సమయం లో ఐవీ ఎఫ్ ద్వారా పిల్లలను కనాలనుకున్నాను. దూరమైన మా అమ్మాయి మళ్లీ మా ఇంట పుడుతుందనే ఆశ నాది. అప్పట్లో నేను ఐసీఐసీఐ బ్యాంకులో ఉద్యోగం చేసేదాన్ని. గర్భవతిని కావడంతో పనికి బ్రేక్ ఇచ్చాను. కాలక్షేపంగా అల్లికలు కొనసాగించాను.

**కవలలు పుట్టాక...**ఈసారి నాకు కవలలు పుట్టారు. వాళ్లను చూసుకోవడం కోసం అన్నీ ఆపేసి ఇంటికే పరిమితమయ్యాను. పిల్లలకు రెండున్నరేళ్లు వచ్చాక వాళ్లను ప్లే స్కూల్‌కు పంపించాను. దాంతో నాకు మళ్లీ కాస్త ఖాళీ సమయం లభించింది. అటకెక్కిన అల్లికలను తిరిగి మొదలుపెట్టాను. ఊలు, సూదులు ఆర్డర్ చేశాను. యూట్యూబ్‌లో చూసి స్వెటర్లు, టోపీల వంటివి ఎలా అల్లాలో నేర్చుకున్నాను. నాకు వచ్చినంతలో రెండు స్వెటర్లు అల్లాను. వాటిని నా పిల్లలకు వేసి ఫొటోలు తీసి, వాటిని నా స్నేహితుల వాట్సప్ గ్రూప్‌లో పోస్టు చేశాను. అవి చూసి వాళ్లు ఫిదా అయ్యారు. రోజుకు ఒకటి చొప్పున మరికొన్ని వెరైటీలు రూపొందించాను. వాటిని ఫేస్‌బుక్‌లో పెట్టమని స్నేహితులు చెప్పారు. దాంతో మావారు నా కోసం ఒక ఎఫ్‌బీ పేజీ తెరిచారు. అందులో కొన్ని క్యాప్‌ల ఫొటోలు అప్‌లోడ్ చేస్తే అనూహ్య స్పందన వచ్చింది. 800 మంది బాగున్నాయంటూ కామెంట్లు పెట్టారు.



**అలా మొదలైంది...**

అదే ఏడాది నా అల్లికలు ప్రముఖ బ్రాండ్ ‘ఫస్ట్ క్రై’ను ఆకర్షించాయి. వాళ్లు నన్ను సంప్రతించారు. తమ కంపెనీ ద్వారా నా ఉత్పత్తులు విక్రయించుకోవచ్చని చెప్పారు. అసలు వీటిని విక్రయించాలని గానీ, వ్యాపారం ఒకటి ప్రారంభించాలని కానీ నేను ఎప్పుడూ అనుకోలేదు. కానీ అందివచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోదలుచుకో లేదు. కంపెనీ ప్రతిపాదన నాకు నచ్చింది. వెంటనే పని ప్రారంభించాను. దాని కోసం మాకూ ఒక బ్రాండ్ ఉండాలి కదా. అందుకే మావారి భాగస్వామ్యంతో ‘మ్యాజిక్ నీడిల్స్’ పేరుతో చిన్న సంస్థను నెలకొల్పాను. మావారు వివిధ కంపెనీలకు మార్కెటిం గ్ చేసేవారు. ఆయన సహకారంతో నాకు మార్కెటింగ్ బాధ తప్పింది.

**మూడొందల మంది మహిళలు...**ఆరంభంలో నేనొక్కదాన్నే అల్లేదాన్ని. క్రమంగా ఆర్డర్లు పెరిగాయి. పని భారం అధికమైంది. దాంతో వేరెవరినైనా సహాయంగా పెట్టుకోవాలనుకున్నాను. పేద మహిళలైతే వారికి ఉపాధి కల్పించినట్టు అవుతుంది కదా. అందుకే మొదట మా ఇంట్లో పని చేసి మానేసిన ప్రియను పిలిచాను. ఈ పని తనవల్ల కాదని వెనకడుగు వేసింది. నేను ధైర్యం చెప్పి, శిక్షణ ఇచ్చాను. కొద్ది రోజుల్లోనే తను మంచి నైపుణ్యం సంపాదించింది. ఇప్పుడు తనే నాకు అత్యంత నమ్మకమైన కళాకారిణి. కొత్తగా చేరేవారికి కూడా శిక్షణ ఇస్తోంది. ముంబయిలోని మా ఇంటికి సమీపంలో బస్తీ ఉంది. అక్కడ ఎన్నో పేద కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రియ సహకారంతో ఆ ప్రాంతంలోని మహిళలను సంప్రతించాను. మొదట్లో వారు ఒప్పుకోలేదు. ముఖ్యంగా ఇల్లు వదిలి పని చేయడానికి వెనుకాడారు. అలాంటివారికి ఇంటి వద్దనుంచే పని చేసుకొనే వెసులుబాటు కల్పించాను. శిక్షణ ఇచ్చాను. ఇప్పుడు ఆ ఒక్క బస్తీ నుంచే 150 మంది మహిళలు మా సంస్థలో పని చేస్తున్నారు. మొత్తం మూడొందల మంది ఆడవారు మా ద్వారా ఉపాధి పొందుతున్నారు. గౌరవప్రదమైన జీవితం గడపగలు గుతున్నారు. వీరిలో హిమాచల్ ప్రదేశ్ నుంచి యాభైమంది, కోల్‌కతా నుంచి యాభైమంది ఉన్నారు. ప్రియ అయితే కంప్యూటర్స్ నేర్చుకొని తనే ఒక కంపెనీ ప్రారంభించాలనే ఆలోచనలో ఉంది. నేను కోరుకున్నది ఇలాంటి పురోభివృద్ధే. తను నా బిడ్డలాంటిది. ఇలా ఎందరో పేద మహిళలు తమ కాళ్లపై తాము నిలబడగలుగుతున్నారు. ఇంతకంటే సంతృప్తి, సంతోషం ఏముంటుంది!

**అదే మా పెట్టుబడి...**మా ఉత్పత్తుల్లో నాణ్యమైన ఊలు మాత్రమే ఉపయోగిస్తాం. అదే మా పెట్టుబడి. మొదట్లో టర్కిష్ ఊలును విదేశాల నుంచి దిగుమతి చేసుకొనేవాళ్లం. నాణ్యమైన ఊలు కోసం ఎంత వెతికినా భారత్‌లో లభ్యంకాలేదు. దాంతో ఈ లోటును మేమే భర్తీ చేయాలని భావించాం. దాని కోసం అత్యంత నాణ్యమైన ఊలు దారాలు సరఫరా చేసేందుకు ‘హాబీ స్టోర్’ పేరిట ఒక బ్రాండ్‌ను తెచ్చాం. ఊలు సేకరించి, మేమే ప్రపంచ స్థాయి నూలు దారాలు తయారు చేసి విక్రయిస్తున్నాం. దీంతో మా వ్యాపారం మరింత విస్తరించింది. అమెజాన్, మింత్ర, నైకా తదితర ప్రముఖ ఈకామర్స్ సంస్థల్లో మా ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. మా వెబ్‌సైట్‌ను నెలకు దాదాపు లక్ష మంది సందర్శిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరానికి గానూ ఎనిమిదిన్న కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇది ఒక మహిళగా, మహిళల సాయంతో నేను సాధించిన విజయం.






## అంతర్జాతీయ మహిళా దినోత్సవం -సమానత్వం కోసం నిరంతర పోరాటం



అమీనా కౌసర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇది మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం, సామాజిక, రాజకీయ, ఆర్థిక పురోగతిని గుర్తించేందుకు ఉద్దేశించిన ప్రత్యేక రోజు. ఈ దినోత్సవాన్ని మొదటి సారిగా 1909లో అమెరికాలో జరుపుకున్నప్పటికీ, 1911లో యూరోప్‌లో ఇది అధికారికంగా ఆరంభమైంది. అప్పటి నుంచి నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కులను గుర్తించేందుకు, పురుషులతో సమాన హక్కులు, అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ యాక్సిలరేట్ యాక్షన్ అంటే చర్యలను వేగవంతం చేయండి. ఈ థీమ్ ద్వారా మహిళల సాధికారత కోసం చేపట్టాల్సిన చర్యలను వేగంగా అమలు చేయాలని, సమానత్వాన్ని సాధించడానికి మరింత ప్రగతిని సాధించాలని సూచిస్తోంది. ఈ థీమ్ ప్రధానంగా విద్య, ఆరోగ్యం, ఉపాధి, లింగ సమానత్వం, నాయకత్వ బాధ్యతలు, మహిళల భద్రత వంటి అంశాలను ప్రోత్సహించేలా రూపొందించబడింది. ప్రపంచవ్యాప్తంగా మహిళల సాధికారత కోసం అనేక చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ, వాటిని వేగంగా అమలు చేయడం ద్వారా నిజమైన మార్పును తీసుకురావాలనే సంకల్పంతో ఈ థీమ్ ప్రకటించారు. స్త్రీ అనగానే కేవలం కుటుంబ బాధ్యతలు చూసుకునే వ్యక్తిగా కాకుండా, సమాజాన్ని మార్గనిర్దేశం చేసే శక్తిగా భావించాలి. తల్లి, అక్క, చెల్లి, భార్య అనే సంబంధాల్లో మమత, త్యాగం, ప్రేమను మిళితం చేసే స్త్రీ, ఇప్పుడు అన్ని రంగాలలో తనదైన ముద్ర వేస్తోంది. విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు, విజ్ఞానం, క్రీడలు, అంతరిక్ష పరిశోధన, వైద్యం ఇలా ప్రతి రంగంలోనూ మహిళల పాత్ర వెలుగొందుతోంది. చరిత్రను పరిశీలిస్తే, మహిళలు ఎన్నో హక్కుల కోసం నిరంతరం పోరాటం చేశారు. ఓటింగ్ హక్కు, సమాన వేతనం, గృహహింస రక్షణ, ఉద్యోగ అవకాశాలు, సమాన గౌరవం వంటి అనేక అంశాల్లో పురోగతి సాధించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు జరిగాయి. మహిళల సాధికారత కోసం ఐక్యరాజ్యసమితి, వివిధ ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయి. అయితే, ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో లింగ వివక్ష, వేధింపులు, అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. సమాజంలో నిజమైన పురోగతి సాధించాలంటే, పురుషులు, మహిళలు సమాన అవకాశాలను పొందేలా చూడాలి. మహిళల కోసం సరైన విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఉంది. స్త్రీ అభివృద్ధే దేశ అభివృద్ధి అనే నినాదాన్ని పాటిస్తూ, మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం సందేశాలు ఇచ్చే, సభలు నిర్వహించే రోజు మాత్రమే కాదు. ఇది సమాజంలో మహిళలకు ఉన్న అసమానతలను గుర్తించి, వాటిని తొలగించేందుకు కృషి చేయాల్సిన రోజు. మహిళలు స్వతంత్రంగా, భయమూ లేకుండా, గౌరవంతో జీవించేలా ప్రతి ఒక్కరూ మార్గదర్శకత్వం వహించాలి. ఒక్క రోజు మహిళలను సన్మానించడం కాదు, వారి సాధికారత కోసం రోజూ కృషి చేయడం అవసరం. సమానత్వమే నిజమైన అభివృద్ధి – ఈ మహిళా దినోత్సవం మన అందరికీ కొత్త శక్తిని, మార్పును తీసుకురావాలి.

-అమీనా కౌసర్
ఎం.ఎ., హెచ్ పి టి
జెడ్‌పిహెచ్‌ఎస్, ఇనుగుర్తి
మహబూబాబాద్.

## కుటుంబం కోసం లోడెత్తింది





ఒక మహిళ విమానం నడిపిందంటే అద్భుతం అంటాం. రోదసిలోకి దూసుకెళ్లిందంటే వారెవ్వా అనేస్తాం. అదే మహిళ ఓ భారీ ట్రక్‌ను నడిపిందని తెలిస్తే%ొ% ఆశ్చర్యం మాట అటుంచితే! ఎందుకంత కష్టం వచ్చిందని సానుభూతి ప్రకటిస్తాం!! హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన నీల్‌కమల్ ఠాకూర్ ట్రక్ స్టీరింగ్ పట్టుకున్న తొలి మహిళగా ఆ రాష్ట్రంలో రికార్డు సృష్టించింది. కానీ, టన్నులకొద్దీ లోడ్ ఉన్న ట్రక్ ఆమె ఎందుకు ఎక్కింది? ఎందుకు నడిపింది? అని ఆరా తీస్తే.. మన హృదయం బరువెక్కుతుంది. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కోవచ్చన్న ధైర్యమూ కలుగుతుంది.

నీల్‌కమల్ ఠాకూర్ గురించి హిమాచల్‌ప్రదేశ్ కొండదారుల్లో ఎవరిని అడిగినా చెప్పేస్తారు. తొమ్మిదేండ్లుగా ఆమె ట్రక్ తిరగని లోయ లేదు, ఎక్కని కొండ లేదు! ఓ సిమెంట్ కంపెనీ నుంచి టన్నుల కొద్దీ లోడ్ వేసుకొని.. అనుకున్న సమయానికి చెప్పిన చోటుకు వెళ్లి అన్‌లోడ్ చేయడంలో ఆమె దిట్ట. నిమిషం ఆలస్యం చేయదు. అర నిమిషం వృథా కానివ్వదు. పగటి పూట ఎంత హుషారుగా లారీ నడుపుతుందో, రాత్రిళ్లూ అంతే జాగ్రత్తగా దూసుకుపోతుంది. తన ప్రయాణంలో విశేషాలను సోషల్ మీడియాలోనూ పోస్టు చేస్తుంటుంది. రాష్ట్రస్థాయిలో ఎన్నో పురస్కారాలను అందుకుంది కూడా! ఓ పదేండ్ల కిందటి దాకా ప్రశాంతంగా సాగిన ఆమె జీవితాన్ని ఓ దుర్దినం పూర్తిగా మార్చేసింది. తన భర్తను, కొడుకును ఆప్యాయంగా నిమిరే ఆమె చేతుల్లోకి స్టీరింగ్ వచ్చేలా చేసింది.

హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్ జిల్లా పిప్లుఘాట్‌లో నీల్‌కమల్ దంపతులు ఉండేవాళ్లు. ఆమె భర్త ట్రక్ డ్రైవర్. బ్యాంకు లోనుతో రెండు ట్రక్‌లు తీసుకున్నాడు. ఒకటి ఆయనే నడిపేవాడు, ఇంకోటి కిరాయికి ఇచ్చేవాడు. భారీ లోడుతో సుదూరాలకు వెళ్లడం ఆయనకు పరిపాటి. పదేండ్ల కిందట.. ఓ రోజు భర్త రాకకోసం ఎదురుచూస్తున్నది నీల్‌కమల్. ఐదేండ్ల కొడుకును ఒళ్లో కూర్చోబెట్టుకొని రాజ్మా, చపాతీ తినిపిస్తూ.. అన్యమనస్కంగానే ఏవో కథలు చెబుతున్నది. ఏ లారీ శబ్దం వచ్చినా ఆశగా దారి వంక చూడటమూ, వచ్చింది ఆయన కాదని తెలిసి నిరాశ చెందటమూ.. ఇలాగే గడిచింది రోజంతా! ఆయన ఇంటికి వస్తానన్న సమయం దాటిపోయింది. ఏ తెల్లవారుజామునో ఇంటి ముందు ఏదో అలికిడి. వచ్చింది ట్రక్ కాదు.. అంబులెన్స్. అందులోంచి భర్త మృతదేహాన్ని దింపారు. నీల్‌కమల్ కాళ్లకింద భూకంపం వచ్చినట్టయింది. ఆ ఇల్లు శోక సంద్రమైంది. రోజులు భారంగా గడవసాగాయి. ఇంటిపట్టునే ఉంటే బిడ్డ ఆకలి తీరేదెలా? వయసు పైబడిన తన తల్లిని చూసుకునేదెలా? పక్షవాతంతో మంచానపడ్డ తండ్రి పరిస్థితి ఏంటి? ఈ ప్రశ్నలు ఆమెను మరింత కుంగదీశాయి.

నీల్‌కమల్‌కు కారు నడపడం వచ్చు. భర్తతో వెళ్లినప్పుడు సరదాగా ట్రక్ స్టీరింగూ పట్టుకునేది. వాటిని కిరాయికి తిప్పుతూ కుటుంబ భారం మోయాలనుకుంది. అలా అనుకుందో లేదో.. బ్యాంకు అధికారులు వచ్చి రెండు ట్రక్కులనూ సీజ్ చేశారు. వారికి తన పరిస్థితి వివరించి సాయపడాలని కోరింది. బ్యాంకు అధికారులు కనికరించారు. రెండు ట్రక్కులు ఆమెకు అప్పగించారు. ఇద్దరు డ్రైవర్లను నియమించుకొని పనిలో దిగింది నీల్‌కమల్. రెండు రోజులు గడిచాయో లేదో.. ఓ డ్రైవర్ డ్యూటీకి ఎగనామం పెట్టాడు. ఇంకో వారానికి మరో డ్రైవర్ ట్రక్ తాళం చెవులు ఆమెకు అప్పగిస్తూ.. ‘ఈ రోజు నాకు వేరే పనుంది’ అని వెళ్లిపోయాడు. అత్యవసరంగా సరుకు డెలివరీ ఇవ్వాలి. డ్రైవర్లు అందుబాటులో లేరు. లోడ్ పంపకపోతే మాటొస్తుంది. తన జీవితమే ప్రశ్నార్థకంగా మారుతుంది. గత్యంతరం లేక తానే రంగంలోకి దిగింది. పొద్దు పొడుస్తున్న వేళ.. ఆమెలో ధైర్యం ఉదయించింది. పదిహేనేండ్ల మేనల్లుడిని తోడుగా రమ్మని.. తానే స్టీరింగ్ అందుకుంది. కంపెనీ నుంచి సిమెంట్ లోడ్ తీసుకొని.. 108 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ పట్టణానికి చేర్చింది. ‘ఆ రాత్రి ప్రయాణం నాకు ఇప్పటికీ గుర్తు! లారీ నడపడం అప్పటికైతే ఓ మోస్తరుగా వచ్చంతే! కానీ, ఎలాగైనా లోడ్ అప్పగించాలన్న పట్టుదలతో డ్రైవర్‌గా మారాను’ అని చెబుతుంది నీల్‌కమల్.అక్కడి రోడ్లు.. మనదగ్గర ఉన్నట్టు సాఫీగా ఉండవు. ఆ దారుల్లో లెక్కలేనన్ని మలుపులు తారసిల్లుతాయి. ఎక్కే కొండలు, దిగే లోయలు. కాస్త ఏమరుపాటుగా ఉన్నా.. వాహనం బోల్తా కొట్టడం ఖాయం. ఇంత రిస్క్ ఉన్నా.. నీల్‌కమల్ పట్టించుకోలేదు! అన్‌టైమ్ డెలివరీ ఇవ్వడమే తన కర్తవ్యంగా భావించింది. తెల్లారేసరికల్లా సురక్షితంగా లోడ్‌ను చేరవేసింది. అలా మొదటి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తిచేసి అందరి ప్రశంసలూ అందుకుంది. ఆ తర్వాత ఇక వెనుదిరిగి చూసుకోలేదు. ఈ లేడీ డ్రైవర్‌ను చూసి మొదట్లో అందరూ ముక్కున వేలేసుకున్నారు. కొన్నాళ్లకు చప్పట్లు కొట్టి మెచ్చుకోవడం మొదలుపెట్టారు. ఎక్కడికి వెళ్లినా.. ఆమెను గౌరవంగా చూసుకునేవాళ్లు. హిమాచల్‌ప్రదేశ్ ట్రక్ అసోసియేషన్ అయితే.. ‘మన ఆడబిడ్డకు కష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే’ అంటూ లారీడ్రైవర్లకు హుకుం జారీ చేసింది. ‘ట్రక్ నడపడం ఆషామాషీ వ్యవహారం కాదు. అర్ధరాత్రులు ప్రయాణం చేయాల్సి వస్తుంది. పైగా అప్పట్లో రోడ్లు భయంకరంగా ఉండేవి. ఒకసారి ఓ ఎత్తు మలుపు దగ్గర.. బండి పికప్ అందుకోలేదు. ముందుకు కదలకపోగా.. వెనక్కి వెళ్లసాగింది. మా మేనల్లుడు హుటాహుటిన దిగి.. వెనుక టైర్లకు అడ్డంగా రాళ్లు పెట్టడంతో బండి ఆగింది’ అని తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకుంది నీల్‌కమల్. ఆ దరిమిలా ఆమె ట్రక్ వెనక్కి మళ్లింది లేదు. స్టీరింగ్ స్ట్రక్ అయిందీ లేదు. ఎగుడుదిగుడు దారుల్లో దూసుకుపోతుందామె. దట్టంగా మంచు కురిసినా.. పక్కాగా సాగిపోయింది. బ్యాంకు రుణం తీర్చేసింది. కుటుంబ బాధ్యతలనూ సమర్థంగా నిర్వర్తిస్తున్నది. కొడుకును చక్కగా చదివిస్తున్నది. తల్లిదండ్రుల ఆలనాపాలనా కూడా చూసుకుంటున్నది. నీల్‌కమల్ చూపిన దారిలో ఇప్పుడు మరెందరో నడుస్తున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లోనే దాదాపు డజను మంది ఆడపడుచులు భారీ వాహనాలను నడిపిస్తున్నారు. వాళ్లందరికీ దారి చూపిన ఘనత మాత్రం నీల్‌కమల్‌కే దక్కుతుంది.

## పెదవులు తేమగా...



గాలి, ఎండ, వాతావరణ కాలుష్యం వల్ల పెదవులు పొడిబారి నల్లగా మారుతుంటాయి. ఇలా నిర్జీవంగా మారిన పెదవులను కొన్ని చిట్కాలతో అందంగా మార్చుకోవచ్చు.

ఒక గిన్నెలో ఒక చెంచా తేనె, అర చెంచా దానిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు పట్టించాలి. పావుగంటసేపు ఆరనివ్వాలి. తరవాత నీటితో శుభ్రం చేసుకుని లిప్‌బామ్ రాసుకోవాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే పెదవులు తేమతో నిండి ఆరోగ్యంగా కనిపిస్తాయి.

పెదవులకు తరచూ పేరిన నెయ్యి, వెన్న, పాల మీగడ రాసినా కూడా మంచి ఫలితం ఉంటుంది.

ఒక చెంచా కాఫీ పొడిలో అర చెంచా కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. ఈ పేస్టుని పెదవులకు పట్టించి అయిదు నిమిషాల తరవాత వేళ్లతో మెల్లగా రుద్దితే మృతకణాలన్నీ తొలగిపోతాయి.

ఒక గిన్నెలో ఒక చెంచా పంచదార, అరచెంచా తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని పెదవులకు రాసి రెండు నిమిషాలు ఒకే దిశలో మర్దన చేయాలి. తరవాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తూ ఉంటే పెదవులపై ఉండే చర్మపు పొరల్లో తేమ నిండుతుంది.

ఒక చెంచా దాల్చినచెక్క పొడిలో అర చెంచా తేనె కలిపి..... ఈ మిశ్రమాన్ని రాత్రి పడుకునేముందు పెదవులకు రాయాలి. ఉదయాన్నే చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే పెదవులకు రక్తప్రసరణ మెరుగవుతుంది.

ఒక గిన్నెలో రెండు చెంచాల బీట్‌రూట్ పేస్టు, ఒక చెంచా పంచదార, అరచెంచా కొబ్బరినూనె వేసి కలపాలి.

ఈ మిశ్రమాన్ని పెదవులకు పట్టించి రెండు నిమిషాలు సున్నితంగా రుద్దాలి. పొడిబారిన చర్మం పొర తొలగిపోయి పెదవులు మృదువుగా మారతాయి.

ఫ ఒక చెంచా బీట్‌రూట్ రసం, అర చెంచా పాలు, అరచెంచా తేనె కలిపిన మిశ్రమాన్ని పెదవులకు రాయాలి. పావుగంటసేపు ఆరిన తరవాత చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే ఎండవల్ల నల్లబడిన పెదవులు గులాబీ రంగులోకి మారతాయి.




# క్రిప్టో మార్కెట్‌పై భారత మహిళల ఆసక్తి..



**న్యూఢిల్లీ-నవభూమి:**క్రిప్టో మార్కెట్ లోకి ప్రవేశిస్తున్న భారతీయ మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. జనవరి-2024 నుంచి జనవరి- 2025 మధ్య అంటే ఏడాది కాలంలో మధ్య క్రిప్టో పెట్టుబడులలో వారి భాగస్వామ్యం ఏకంగా 20 శాతం పెరిగింది. క్రిప్టో ఎక్స్ఛేంజ్ జియోటస్ నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. మొత్తం ట్రేడింగ్ పరిమాణంలో మహిళలు ఇప్పుడు 15 శాతం వాటాను కలిగి ఉన్నారని ఈ సర్వే వెల్లడించింది. మహిళల్లో ఆర్థిక అవగాహన పెరగడం, డిజిటల్ అవగాహన పెరగడం, క్రిప్టోను ఒక నమ్మకమైన పెట్టుబడి మార్గంగా భావించడం వల్ల ఈ పెరుగుదల నమోదైనట్టు సర్వే పేర్కొంది

మహిళా పెట్టుబడిదారులు దీర్ఘకాలిక పెట్టుబడులు, బిట్‌కాయిన్, ఎథెరియం వంటి స్థిరమైన ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నట్లు ఈ సర్వే పేర్కొంది. ప్రస్తుత అస్థిర మార్కెట్‌లో మహిళలు సమతుల్య పెట్టుబడి విధానాన్ని అనుసరిస్తున్నట్టు తేలింది. సాధారణంగా క్రిప్టో మార్కెట్ పట్ల యువత ఎక్కువగా ఆకర్షితులవుతారని అందరూ అనుకుంటారు. అయితే అందుకు విరుద్ధంగా, 36-50 సంవత్సరాల వయస్సు గల వారే క్రిప్టో మార్కెట్‌లో డామినేషన్ చూపిస్తున్నారని ఈ సర్వే వెల్లడించింది.మరో విశేషం ఏంటంటే కేవలం మహా నగరాల నుంచే కాదు.. టైర్-2, టైర్-3 నగరాలకు చెందిన మహిళలు కూడా ట్రేడింగ్ వాల్యూమ్‌లలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్నారని సర్వే తెలిపింది. మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల మరింత స్థిరమైన, వ్యూహాత్మకమైన పెట్టుబడి మార్గంగా క్రిప్టో మార్కెట్ మారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# 3 శాతం కాదా? ఉద్యోగులకు ఈసారి డీఏ పెంపు 2 శాతమేనా..



**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఉద్యోగులకు శుభవార్త అందించనున్నట్లు తెలుస్తోంది. ఇది కూడా ఈ నెల 14న హోలీ ఉండగా.. దానికి ముందు లేదా అదే రోజు ప్రకటన రాబోతుందని సమాచారం. ఏటా ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం.. రెండు సార్లు కరవు భత్యం (%ణూూ%), డియర్‌నెస్ రిలీఫ్ ప్రకటిస్తుందన్న సంగతి తెలిసిందే. దీనితో కోటి మందికిపైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు. సాధారణంగా ప్రతిసారీ ఈ డీఏ, డీఆర్ పెరుగుకుంటూ పోతూనే ఉంటాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకొని.. ఆ పెరుగుతున్న ధరలకు పరిహారంగా డీఏ, డీఆర్ రూపంలో కేంద్రం చెల్లిస్తుంటుంది.ప్రతి సంవత్సరం జనవరి, జులైల్లో ఈ డీఏ సవరణ చేయాల్సి ఉండగా.. గత కొంత కాలంగా మార్చి, అక్టోబర్ సమయంలో ప్రకటిస్తూ.. బకాయిలతో కలిపి ముందువి కలిపి చెల్లిస్తూ వస్తోంది. దీంతో ఇప్పుడు మార్చి నెలలో డీఏ ప్రకటించి.. దీనిని జనవరి నెల బకాయిలతో కలిపి ఏప్రిల్ వేతనంతో చెల్లించే అవకాశాలు ఉన్నాయి. అయితే ముందునుంచి కూడా డీఏ పెంపు ఈసారి 3 శాతంగా ఉంటుందని అంతా భావించారు. ఇప్పటికే కొన్ని ఆంగ్ల మీడియాల్లో 3 శాతం పెంపు ఉంటుందని.. 53 శాతం నుంచి 56 శాతానికి డీఏ చేరుతుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. ఇప్పుడు ఇది 2 శాతంగానే ఉంటుందని తెలిసింది. దీంతో 55 శాతానికి డీఏ పెరుగుతుందని తెలుస్తోంది. దీంతో కాస్త నిరాశ చెందినట్లు తెలుస్తోంది.7వ వేతన సంఘం సిఫార్సులకు అనుగుణంగా.. కేంద్ర ప్రభుత్వం ఈ డీఏ పెంపు వంటి వాటిపై నిర్ణయాలు తీసుకుంటుంది. ఇక్కడ ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ ఇండెక్స్‌ను ప్రామాణికంగా తీసుకొని లెక్కలేస్తారని చెప్పొచ్చు. ఇది 12 నెలల సగటు చూస్తారు. అయితే చివరిసారిగా అక్టోబరులో 3 శాతం డీఏ పెంచారు. అప్పుడు 50 శాతం నుంచి ఒకేసారి 53 శాతానికి పెరిగింది. ఇక డీఏ అనేది ఉద్యోగి బేసిక్ పే పై వర్తిస్తుంది. పెన్షనర్లకు డీఆర్ పెరుగుతుంది.

# రైల్వే స్టేషన్‌లో మీరు ఏమి కొన్నా బిల్లు తీసుకోవాలని తెలుసా..



**న్యూఢిల్లీ-నవభూమి:**రైలులో ప్రయాణీకులు తమకు ఏమి కావాలన్నా రైల్వే స్టేషన్‌లోని దుకాణాల్లో కొనుగోలు చేస్తుంటారు. దగ్గర ప్రయాణం చేసే వారైతే తమకు కావలసిన ఆహారంతో పాటు ఇతర వస్తువులను ఇంటి నుంచే తెచ్చుకుంటారు. మరికొందరు ఆహారాన్ని బయటనుంచి తెచ్చుకుంటారు. కానీ కొన్ని పరిస్థితుల్లో రైల్వే స్టేషన్లలోని దుకాణాల్లో ఏవైనా వస్తువులు కొనాల్సి ఉంటుంది.

రైలు ఆలస్యమైనప్పుడు లేదా రైలు దిగిన వెంటనే రైల్వేస్టేషన్‌లోని రెస్టారెండ్లు, క్యాంటీన్లలో తింటుంటాం. రైల్వే స్టేషన్లలో ఏవైనా వస్తువులు కొనుగోలు చేస్తే ఎంఆర్‌పికంటే ఎక్కువ ధర తీసుకుంటుంటారు. సాధారణంగా రైల్వే స్టేషన్లలోని దుకాణాల్లో ఏ వస్తువు కొన్నా ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధర వసూలు చేయడానికి వీలు లేదు. అయినప్పటికీ రూ.40 ఎంఆర్‌పి ఉండే కూల్ డ్రింక్ బాటిల్‌పై రూ.50 తీసుకుంటారు. సాధారణంగా ఏ వస్తువుపై అయినా రూ.5 నుంచి రూ.10 ఎక్కువ తీసుకుంటారు. సాధారణంగా చాలామంది ప్రయాణీకులు సమయం తక్కువ ఉండటంతో పాటు ప్రయాణ సమయం కావడంతో అడిగినంత ఇచ్చి వచ్చేస్తుంటారు. కొంతమంది మాత్రం ఎంఆర్‌పి ధర మాత్రమ చెల్లిస్తానని చెబుతారు. అలా చెప్పినప్పుడు కొన్ని సందర్భాల్లో వాగ్వాదం చోటుచేసుకునే అవకాశాలు ఉంటాయి. ఏది ఏమైనా రైల్వే స్టేషన్‌లోని దుకాణాలు ఏది కొనుగోలు చేసినా ఎంఆర్‌పి ధరకు మించి తీసుకోవడానికి వీలు లేదు. ఒకవేళ ఎంఆర్‌పికంటే ఎక్కువ తీసుకునే సందర్భాల్లో ఏమి చేయాలో తెలుసుకుందాం.బిల్లు తప్పనిసరి..రైల్వేస్టేషన్‌లోని వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలను ఐఆర్‌సీటీసీ నిర్వహిస్తుంది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ రైల్వే స్టేషన్‌లోని దుకాణాలను లీజుకు ఇస్తుంది. లీజుకు ఇచ్చే సమయంలో తప్పనిసరిగా నియమ, నిబంధనలను పాటించాలని షరతులు విధిస్తుది. ఏ వస్తువైనా ఎంఆర్‌పి ధరకు మాత్రమే విక్రయించాలని షరతుల్లో పేర్కొంటుంది. కానీ చాలామంది వెండర్లు ఈ నియమ నిబంధనను పాటించరు. ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధర వసూలు చేస్తారు. అందుకే ఇటీవల కాలంలో రైల్వే స్టేషన్‌లో ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పనిసరిగా బిల్లు పొందే అవకాశాన్ని భారతీయ రైల్వే కల్పిస్తోంది. రైల్వే స్టేషన్‌లోని ప్రతి దుకాణంలో బిల్లు ఇవ్వకపోతే ఏ వస్తువైనా ఉచితం అనే బోర్డులు కనిపిస్తాయి. కానీ చాలామంది ఈ విధానాన్ని అమలు చేయడం లేదు. ప్రతి వస్తువుకు బిల్లు జనరేట్ చేస్తే ఎంఆర్‌పికి మించి వసూలుచేయడానికి వీలుండదు. అందుకే ఈ విధానం కేవలం బోర్డులకు మాత్రమేపరిమితమవుతుంది. కానీ కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు పొందడం ప్రయాణీకుడి హక్కు. ఎవరైనా బిల్లు ఇవ్వడానికి నిరాకరిస్తే వారిపై స్టేషన్ మేనేజర్‌కు లేదా ఫిర్యాదుల విభాగంలో ఫిర్యాదు చేయవచ్చు. కొనుగోలు చేసిన వస్తువులకు బిల్లు అడిగి తీసుకుంటే ఎక్కువ రుసుము వసూలు చేయడానికి వీలుండదు.

**నాణ్యతలో లోపాలున్నా..**

రైల్వే స్టేషనలో కొనగోలు చేసిన వస్తువులో నాణ్యతా లోపాలుంటే ఫిర్యాదు చేయవచ్చు. కానీ ఫిర్యాదు చేయాలంటే ఆ వస్తువు ఎక్కడ కొనుగోలు చేశామో అక్కడ బిల్లు పొందం తప్పనిసరి. బిల్లు లేకపోతే ఫిర్యాదును స్వీకరించరు. చాలామంది రైల్వే స్టేషన్‌లో ఏ వస్తువు కొనుగోలు చేసినా బిల్లులు తీసుకోరు. బిల్లు తీసుకోకవడం ద్వారా ఎంఆర్‌పి ధర మాత్రమే తీసుకుంటారు అంతేకాకుండా నాణ్యతా లోపాలపై ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది.

# రూ. 7 లక్షలు, 14 లక్షలు, 21 లక్షలు.. ఎంత జీతంపై పాత, కొత్త పన్ను విధానంలో లెక్కలివే..




**న్యూఢిల్లీ-నవభూమి:**కొద్ది రోజుల కిందట బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం టాక్స్‌పేయర్లకు శుభవార్త అందించిన సంగతి తెలిసిందే. కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ భారీగా పెంచింది. అంటే రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఇదే సమయంలో వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపి రూ. 12.75 లక్షల వరకు ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన పని లేదు. ఇది కొత్త పన్ను విధానం ఎంచుకున్నవారికి మాత్రమే. ఇదే సమయంలో పాత పన్ను విధానంలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. ఇక్కడ టాక్స్ రిబేట్ రూ. 5 లక్షల వరకే ఉంది. స్టాండర్డ్ డిడక్షన్ కూడా ఇక్కడ రూ. 50 వేలుగానే ఉందని చెప్పొచ్చు. అయితే ఇప్పుడు ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు సమయం దగ్గరపడుతోంది. మరి.. ఏప్రిల్ నుంచి ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అయితే కొత్త పన్ను మార్పులు.. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తాయి. దీని కింద ఎంత ఆదాయంపై పన్ను లెక్కలు ఎలా ఉన్నాయనేది చూద్దాం. ప్రతిపాదిత కొత్త పన్ను విధానం ప్రకారం.. నాన్ శాలరీడ్ ఇండివిడ్యువల్స్‌కు రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదు. ఇదే సమయంలో రూ. 12.75 లక్షల ఆదాయంపై వేతన జీవులకు టాక్స్ సున్నా. ఈ లెక్కలతోనే ఇప్పుడు మనం పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం (రూ. 7 లక్షల వరకు టాక్స్‌రిబేట్), ప్రతిపాదిత కొత్త పన్ను విధానంలో (రూ. 12 లక్షల వరకు టాక్స్ రిబేట్) ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత పడుతుందో చూద్దాం.మనం ఇప్పుడు వేతన జీవులకు (శాలరీడ్ ఇండివిడ్యువల్స్) పన్ను లెక్కల గురించి తెలుసుకుందాం. ఇక్కడ పన్ను వర్తించే ఆదాయం నుంచి రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ తీసేసి లెక్కలు వేశాం.ని రూ. 7 లక్షల ఆదాయంపై పాత పన్ను విధానంలో రూ. 44,200 టాక్స్ చెల్లించాలి. కొత్త పన్ను విధానం, ప్రతిపాదిత కొత్త పన్ను విధానంలో టాక్స్ చెల్లించాల్సిన పని లేదు.

రూ. 14 లక్షల ఆదాయంపై చూస్తే.. స్టాండర్డ్ డిడక్షన్ పాత పన్ను విధానంలో రూ. 50 వేలు, కొత్త పన్ను విధానంలో రూ. 75 వేలు తీసేసి లెక్కలేయాలి. ఇక్కడ పాత పన్ను విధానంలో రూ. 2,26,200 పన్ను పడుతుంది. కొత్త పన్ను విధానంలో రూ. 1,09,200బీ ప్రతిపాదిత కొత్త పన్ను విధానంలో రూ. 81,900 టాక్స్ పడుతుంది. ఇక్కడ ఉదాహరణకు రూ. 14 లక్షల ఆదాయంపై ప్రతిపాదిత కొత్త పన్ను విధానం ప్రకారం.. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలు తీసేస్తే.. రూ. 13.25 లక్షల ఆదాయంపై లెక్కించాలి. దీనిపై రూ. 78 వేలకుపైగా టాక్స్ పడగా.. 4 శాతం సెస్‌తో కలిపి రూ. 81,900 పడుతుంది. ఇలాగే అన్నింటికీ లెక్కించాలి.

ని రూ. 21 లక్షల ఆదాయంపై చూస్తే పాత పన్ను విధానంలో రూ. 4,44,600బీ కొత్త పన్ను విధానంలో రూ. 3,09,400బీ ప్రతిపాదిత కొత్త పన్ను విధానంలో రూ. 2,14,500 టాక్స్ పడుతుంది. రూ. 28 లక్షల ఆదాయంపై వరుసగా రూ. 6,63,000: రూ. 5,27,800బీ రూ. 4,13,400 పన్ను పడుతుంది. ఇదే విధంగా రూ. 35 లక్షల ఆదాయంపై పాత పన్ను విధానంలో రూ. 8,81,400బీ కొత్త పన్ను విధానంలో రూ. 7,46,200బీ ప్రతిపాదిత కొత్త పన్ను విధానంలో రూ. 6,31,800 గా పన్ను పడుతుంది.

# టాటా ప్లే కె-డ్రామాలో ఐ యామ్ నాట్ ఎ రోబోట్, సమ్మర్ స్ట్రైక్, ఫ్లవర్ ఆఫ్ ఈవిల్ తదితర చిత్రాలను ఆస్వాదించండి




**న్యూఢిల్లీ-నవభూమి:**అన్యోంఘసేయో! మీ ఇంటి నుంచే సౌకర్యంగా థ్రిల్లింగ్ యాక్షన్, రొమాంటిక్ కామెడీలు మరియు కె-పాప్‌తో కొరియన్ వినోద ప్రపంచంలోకి అడుగుపెట్టండి. వివిధ రకాల జానర్లలో టైటిళ్ల శ్రేణిని కలిగిన టాటా ప్లే కె-డ్రామాస్ (గతంలో టాటా ప్లే విదేశీ కహానియా అని వ్యవహరించేవారు) మీరు అడగగలిగే అన్ని కొరియన్ వినోదాలను మీకు అందిస్తుంది! కొత్త చిత్రాలతో తాజా కేటలాగ్ అత్యంత ప్రజాదరణ పొందిన కొరియన్ కంటెంట్‌ను ఒకే చోట అందిస్తుంది. సమ్మర్ స్ట్రైక్, ఐ యామ్ నాట్ ఎ రోబోట్, డబ్ల్యూ- టూ వరల్డ్స్ అపార్ట్ వంటి రొమాన్స్ షోలు, అన్‌లాక్ మై బాస్ వంటి ఆకర్షణీయమైన యాక్షన్‌లు మరియు ఫ్లవర్ ఆఫ్ ఈవిల్, 365 - రిపీట్ ది ఇయర్ వంటి క్రైమ్ థ్రిల్లర్‌లు మరియు అద్భుతమైన కె-పాప్ షోలతో, ప్రతి ఒక్కరూ ఆస్వాదించేందుకు ఏదో ఒక చిత్రం అందుబాటులో ఉంటుంది. సియోల్ నుంచి టాటా ప్లే కె-డ్రామాస్‌లో పూర్తిగా ప్రకటనలు లేకుండా కొరియన్ వినోదం గొప్ప రిపోజిటరీని అన్వేషించేందుకు సిద్ధంగా ఉండండి.ఇక్కడ ఉత్తమ అంశం ఏమిటంటే- విదేశీ కహానియాన్ ఇప్పుడు టాటా ప్లే కె-డ్రామాస్‌లోకి మారుతున్నందున, ఇప్పటికే ఉన్న వీక్షకులు అదనపు ఖర్చు లేకుండా అదే ఛానెల్ చ151లో హిందీ, తెలుగు, తమిళం మరియు కొరియన్ భాషలలోని ఉత్తమ కొరియన్ వినోదాన్ని ఆస్వాదించవచ్చు. కొత్త వీక్షకులు రోజుకు రూ.2 నామమాత్రపు రుసుముతో సభ్యత్వాన్ని పొందవచ్చు. అన్ని షోలు ప్రయాణంలో వీక్షించేందుకు టాటా ప్లే మొబైల్ యాప్‌లోనూ అందుబాటులో ఉన్నాయి.

# బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే..



**న్యూఢిల్లీ-నవభూమి:**పసిడిపై పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా? లేదా శుభకార్యాలకు బంగారు నగలు కొనాలనుకుంటున్నారా? అయితే. .ఇందుకు ఇదే సరైన సమయం! నిన్నటితో పోలిస్తే నేడు బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. గతంలో 10 గ్రాముల బంగారం ధర రూ.86,380 ఉండగా ప్రస్తుతం రూ.86,120కి చేరుకుంది. వెండి ధరలో కూడా కోత పడింది. కిలో వెండి ప్రస్తుతం రూ.97,380గా ఉంది.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (24కే, 22కే) ఇవే..

న్యూఢిల్లీ: రూ.85,820బీ రూ.78,668

ముంబై: రూ.85,970బీ రూ.78,806

కోల్‌కతా: రూ.85,850బీ రూ.78,696

చెన్నై: రూ.86,220బీ రూ.79,035

బెంగళూరు: రూ.86,030బీ రూ.78,861

హైదరాబాద్: 86,100బీ రూ.78,925

అహ్మదాబాద్: రూ.86,080బీ రూ.78,907

పూణె: రూ.85,970బీ రూ.78,806బీ

ఇక వచ్చే వారం కూడా బంగారం, వెండి ధరల్లో స్వల్ప హెచ్చుతగ్గులు మినహా భారీ మార్పులు ఉండకపోవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ట్రంప్ సుంకాల భయం నుంచి తాత్కాలిక ఊరట లభించడం వంటివి స్వల్ప కాలికగా ధరల పెరుగుదలను అడ్డుకుంటాయని అంటున్నారు. మార్కెట్లో బంగారం ధరలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ, ప్రభుత్వ విధానాలు, నిబంధనలు, ఆర్థిక రంగంలో మార్పులు వంటివన్నీ బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. అయితే, బంగారం ధరలు పెరిగిన సందర్భంలో ఎక్కువ మొత్తం గోల్డ్ లోన్స్ లభిస్తాయి. ఇక బంగారం ధర తగ్గిన సందర్భాల్లో ఈ లోన్‌ను త్వరగా తీర్చేసే అవకాశం చిక్కుతుంది.

# ఏకంగా 9.50 శాతం వడ్డీ.. అన్నింటికంటే ఈ బ్యాంకులోనే ఎక్కువ




**న్యూఢిల్లీ-నవభూమి:**ఆర్బీఐ కీలక రెపో రేట్లు తగ్గించిన క్రమంలో చాలా బ్యాంకులు ఇప్పుడు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. అయినప్పటికీ.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇప్పటికీ ఆకర్షణీయ స్థాయిలోనే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తున్నాయి. అందుకే డిపాజిట్లు చేయాలనుకునే వారికి ఇప్పటికీ మంచి ఛాన్స్ అని చెప్పొచ్చు. వడ్డీ రేట్లు తగ్గించకముందే డిపాజిట్లు చేయడం మంచిది.

**యూనిటీ బ్యాంక్ వడ్డీ రేట్లు**

: ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో కేంద్ర బ్యాంక్ అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక రెపో రేట్లను తగ్గించిన సంగతి తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఈ వడ్డీ రేట్లు తగ్గించింది. దాదాపు రెండేళ్లుగా స్థిరంగా ఉండగా.. ఎట్టకేలకు 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో అది 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. అయితే.. ఆర్బీఐ రెపో రేట్లను తగ్గించడంతో.. బ్యాంకులు లోన్ వడ్డీ రేట్లు తగ్గించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లు తగ్గించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే చాలా బ్యాంకులు.. ఆయా లోన్ వడ్డీ రేట్లు తగ్గిస్తూ.. ఎఫ్‌డీ రేట్లను తగ్గిస్తూ వస్తున్నాయి. అందుకే.. ఇప్పటికీ ఆకర్షణీయ స్థాయిలోనే డిపాజిట్ వడ్డీ రేట్లు ఉన్నందున తగ్గించకముందే డిపాజిట్లు చేసుకోవాలని చాలా మంది చెబుతున్నారు.

చాలా వరకు ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు.. ప్రైవేట్ బ్యాంకుల కంటే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తుంటాయి. ఇప్పటికీ కొన్ని ప్రత్యేక టెన్యూర్లపై స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 9 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల మేర అంటే గరిష్ఠంగా 9.50 శాతం వరకు వడ్డీ అందించే బ్యాంకులు ఉన్నాయి. వీటి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 1001 రోజుల ప్రత్యేక టెన్యూర్ డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు అత్యధికంగా 9 శాతం వడ్డీ రేటు ఉంది. ఇదే సమయంలో సీనియర్ సిటిజెన్లకు చూస్తే ఇక్కడ అత్యధికంగా 9.50 శాతం వడ్డీ రేటు ఉంది. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఇదే ఎక్కువ కావడం విశేషం. ఇక రూ. 5 లక్షలు ఇక్కడ జమ చేస్తే.. 1001 రోజుల్లో సాధారణ ప్రజలకు 9 శాతం వడ్డీ రేటు లెక్కన రూ. 1,24,033 వడ్డీ వస్తుంది. ఇదే సమయంలో 9.50 శాతం వడ్డీ రేటు చొప్పున సీనియర్ సిటిజెన్లకు రూ. 1,30,912 వడ్డీ అందుతుంది. నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 18 నెలల ఒక రోజు నుంచి 36 నెలల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు అత్యధికంగా 9 శాతం అందుతుంది. ఇక్కడ సీనియర్ సిటిజెన్లకు కూడా ఇదే స్థాయిలో వడ్డీ రేట్లు ఉన్నాయి. సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఐదేళ్ల ఎఫ్‌డీపై 8.60 శాతం వడ్డీ రేటు ఉంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 2-3 ఏళ్ల డిపాజిట్‌పై, 1500 రోజుల డిపాజిట్‌పై 8.50 శాతం వడ్డీ రేటు ఉంది.

# రోజులో రెండు గంటలు ఈ పనిచేస్తే చాలు..

## మహిళలకు ఇంటి నుంచే రూ.20 వేల ఆదాయం..





**న్యూఢిల్లీ-నవభూమి:**తాము ఏదొక పని చేసి కుటుంబ అవసరాలకు సరిపడా సంపాదించాలనే కోరిక దాదాపు అందరు మహిళలకీ ఉంటుంది. మీకు అలాంటి ఆలోచనే ఉందా..ఇంటి దగ్గరే ఉండి తీరిక సమయంలో మంచి ఆదాయం వచ్చే అవకాశం కోసం వెతుకుంటే.. ఇది మీకోసమే. ఈ వ్యాపారానికి పెట్టుబడి.. పని రెండూ తక్కువే. కానీ, ఆదాయం మాత్రం ఘనంగా వస్తుంది. అదేంటో చూద్దాం..

సాధారణంగా మహిళలకు ఇంట్లో పనితోనే రోజంతా గడిచిపోతుంది. స్వంత ఖర్చులకైనా సంపాదించుకోవాలనే కోరిక ఉన్నా తీరిక లేని పని కారణంగా రోజులో రెండు మూడు గంటల కంటే ఎక్కువ సమయం మిగలదు. అందుకే జాబ్ చేయాలనే ఆశను మనసులోనే అణిచివేసుకుంటారు. ఇంట్లో పనులకు ఆటంకం కలగకుండానే సొంతంగా ఆదాయం పొందాలనే ఆలోచన మీకొకటి చెప్తాం. ఇందుకోసం మీరు రోజులో కనీసం రెండు గంటలు కేటాయిస్తే చాలు. ప్రతి నెలా ఏ ఉద్యోగికి తీసిపోని విధంగా లాభాలొస్తాయి. ఇప్పుడా **వ్యాపారం ఏంటో తెలుసుకుందాం.**

పని త్వరగా పూర్తవ్వాలని ఎవరు మాత్రం కోరుకోరు. ఇక వంట త్వరగా రుచిగా రావాలంటే కాసింత గరం మసాలా యాడ్ చేయాల్సిందే. అందుకే ఇప్పుడు ఇంట్లో మహిళలే కాదు. హోటళ్లు, రెస్టరెంట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఇలా ప్రతి చోటా వంటకాలు రుచిగా ఉండేందుకు మసాలాలు కచ్చితంగా వేస్తారు. ఇంట్లో అయితే ఎలాగోలా సొంతంగా అప్పటికప్పుడు చేసుకోగలరు కానీ.. ఇలా పెద్ద మొత్తంలో వండేటప్పుడు ఇన్‌స్టంట్ మసాలాలే దిక్కు. అందుకే ప్రస్తుతం వీటికి మార్కెట్లో బాగా డిమాండ్ ఉంది. అందుకే చాలా మంది మహిళలు స్థానికంగా ఉండే హోటళ్లతో మాట్లాడుకుని సప్లై చేస్తూ నెలకు కనీసం రూ.20వేల నుంచి రూ.50 వేల వరకూ సంపాదిస్తున్నారు. ఇందుకోసం కేవలం రోజులో రెండు గంటల సమయం కేటాయిస్తే చాలు. దీన్నే పూర్తి స్థాయి వ్యాపారంగా చేస్తే నెల నెలా లక్షల్లో లాభాలు వస్తాయి.నిజానికి ఈ గరం మసాలాల తయారీ చాలా సులభం. ఇందుకు అవసరమయ్యే సుగంధ ద్రవ్యాలు అన్ని మార్కెట్లో విడిగా తక్కువ ధరకే దొరుకుతాయి లేదా హోల్ సేల్ మార్కెట్లో కొనుక్కోండి. కమర్షియల్ గ్రైండర్ ద్వారా ఈ సుగంధ ద్రవ్యాల్ని గ్రైండ్ చేయండి. మీకున్న ఖాళీ సమయంలో వీటిని తయారుచేసి ప్యాకింగ్ చేసి పెట్టుకోవచ్చు. అవసరమైతే సెమీ ఆటోమేటిక్ లేదా ఫుల్లీ ఆటోమేటిక్ ప్యాకింగ్ మిషన్లు కొనుక్కోండి. సమయం ఆదా అవుతుంది. అయితే, మీరు గుర్తుంచుకోవాల్సింది ఒక్కటే. మసాలాను రుచిగా, శుచిగా తయారు చేయండి. ప్రారంభంలో స్థానిక హోటళ్లు, దాబాలతో డీలింగ్ కుదుర్చుకుని మీపై నమ్మకాన్ని కలిగించండి. ఒక్కసారి ఊపందుకుంటే వినియోగదారులే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తారు.

# రూ. 1199కే విమాన ప్రయాణం..

## ఇండిగో హోలీ ఆఫర్.. బస్ టికెట్ ధరలోనే..!




**న్యూఢిల్లీ-నవభూమి:**ఒకప్పటితో పోలిస్తే ఇటీవలి కాలంలో విమాన ప్రయాణాలు చేసే వారి సంఖ్య పెరిగిందని చెప్పొచ్చు. టికెట్ ధరలు అందుబాటులోకి రావడం ఒక కారణంగా చెప్పొచ్చు లేదా ప్రజల సంపాదన పెరిగి ఉండొచ్చు. ముఖ్యంగా పండగలు, ప్రత్యేక కార్యక్రమాలు, ఇతర ప్రత్యేక సందర్భాల్లో స్పెషల్ సేల్స్ దిగ్గజ విమానయాన సంస్థలు స్పెషల్ సేల్స్ తీసుకొస్తూ.. చాలా తక్కువ ధరలకే ఫ్లైట్ టికెట్స్ అందిస్తుంటాయి. చాలా వరకు ఇయర్‌ఎండ్, న్యూఇయర్, క్రిస్మస్, సంక్రాంతి, హోలీ, ఇండిపెండెన్స్ డే, రిపబ్లిక్ డే, దీపావళి ఇలాంటి సందర్భాల్లో సేల్స్ ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఇటీవల ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ పే డే సేల్ తీసుకురాగా.. ఇప్పుడు ఇదే బాటలో ఇండిగో కీలక ప్రకటన చేసింది.ఇండిగో (ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్) ఇప్పుడు హోలీ పండగను పురస్కరించుకొని హోలీ గెట్‌అవే సేల్ లాంచ్ చేసింది. దీని కోసం 2025, మార్చి 10 నుంచి 12 లోపు టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. దీని కింద దేశీయ రూట్లలో రూ. 1199 నుంచి ప్రారంభం అవుతుంది. సాధారణంగా బస్ టికెట్లు కూడా కొన్నింటిపై ఇవే రేట్లు ఉంటున్నాయి. ఇదే ఇంటర్నేషనల్ రూట్లలో ఫేర్స్ రూ. 4199 నుంచి ప్రారంభం అవుతున్నాయి. గోఇండిగో.ఇన్ లో బుక్ చేసుకుంటే.. అదనంగా మరో 5 శాతం తగ్గించుకోవచ్చు. ఇవి వన్- వే ఫేర్ అని చెప్పొచ్చు. ఇండిగో ఇప్పుడు తమ కస్టమర్లు, ఏజెంట్లకు శుభవార్త అందించింది. ఫ్లైట్ టికెట్ బుకింగ్స్‌పై డిస్కౌంట్ ధరల్లో టికెట్లు అందిస్తుంది. యాడ్ ఆన్స్ కూడా ఆఫర్ చేస్తోంది. దీనిని ఇండిగో వెబ్‌సైట్ లేదా ఇండిగో మొబైల్ యాప్ (ఆండ్రాయిడ్ లేదా iOS) లేదా ఇండిగో 6%ESkai% లేదా ఇండిగో వాట్సాప్ (ం917065145858) లేదా ఇతర ట్రావెల్ పార్ట్‌నర్ వెబ్‌సైట్/మొబైల్ యాప్ ద్వారా చేసుకోవచ్చు. ఆఫర్ పీరియడ్ మార్చి 10-12 లోపు ఉండగా.. 2025, మార్చి 17 నుంచి సెప్టెంబర్ 21 వరకు ఎప్పుడైనా ప్రయాణం చేయొచ్చు.ఫ్లైట్ టికెట్లపై డిస్కౌంట్ ఇవ్వడంతో పాటు.. ఇతర యాడ్ ఆన్స్ కూడా అందిస్తోంది. ప్రీ పెయిడ్ ఎక్సెస్ బ్యాగేజీపై 20 శాతం వరకు డిస్కౌంట్ ఉంది. ఇది దేశీయ, అంతర్జాతీయ రూట్లలో వర్తిస్తుంది. డొమెస్టిక్, ఇంటర్నేషనల్ సెక్టార్లలో స్టాండర్డ్ సీట్ సెలక్షన్ కోసం 35 శాతం వరకు డిస్కౌంట్ ఉంది. ప్రీ బుక్ మీల్స్‌పై 10 శాతం తగ్గింపు ఉంది. డిస్కౌంట్లు.. ఎయిర్‌పోర్ట్ ఛార్జీలు, ప్రభుత్వ పన్నులు, ఇతర రుసుములపై వర్తించవు. కనెక్టింగ్, కోడ్‌షేర్ ఫ్లైట్లపై ఈ ఆఫర్ వర్తించదు. ఇండిగో నాన్ స్టాప్ ఫ్లైట్లపై వర్తిస్తుంది. ఇంకా ఇది వన్ వే బుకింగ్స్‌పైనే చెల్లుబాటు అవుతుంది.

# ఐటీఆర్ డెడ్ లైన్.. రిటర్న్‌ల దాఖలుకు ఇంకా కొన్ని రోజులే గడువు

**న్యూఢిల్లీ-నవభూమి:**పన్ను చెల్లింపు దారులకు ఐటీఆర్ (ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్) దాఖలుకు సంబంధించి గడువు సమీపిస్తోంది. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను మార్చి 31, 2025 లోపు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను ఎప్పుడైనా దాఖలు చేయవచ్చు. కానీ సంబంధిత అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన రెండు సంవత్సరాలలోపు మాత్రమే ఇది చేయాల్సి ఉంటుంది. ఇదివరకు 2022లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అప్ డేట్ చేసిన రిటర్నుల దాఖలుకు అవకాశం కల్పించారు. ఈ నిబంధన ఆర్థిక చట్టం 2022లో ప్రవేశపెట్టబడింది. దీంతో పన్ను చెల్లింపుదారులు తమ రిటర్న్‌లలో ఉన్న లోపాలను సరిదిద్దుకుని అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేసేందుకు అవకాశం లభించింది.అప్‌డేట్ చేసిన రిటర్న్‌లను దాఖలు చేయడానికి ప్రధాన కారణాలు వ్యాజ్యాలను నివారించడం. దీంతోపాటు స్వచ్ఛంద పన్నులను ప్రోత్సహించడం. పన్ను అధికారులు పన్ను ఎగవేతను గుర్తించినప్పుడు, ఆ విషయం సుదీర్ఘమైన వ్యాజ్య ప్రక్రియ ద్వారా వెలుగులోకి వస్తుంది. ఈ సమస్యను నివారించడానికి, ఆర్థిక మంత్రిత్వ శాఖ పన్ను చెల్లింపుదారులు చెల్లించాల్సిన అదనపు పన్నును చెల్లించడం ద్వారా అప్‌డేట్ చేసిన రిటర్న్ దాఖలు చేయడానికి అనుమతించింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11
హైదరాబాద్
ఆదివారం
9 | మార్చి | 2025





# ఆయనను అప్పా అని పిలిస్తే తప్పేంటి..? : జస్టిస్ చంద్రు

**చెన్నై- నవభూమి:** 'తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ను విద్యార్థినీ, విద్యార్థులు 'అప్పా' (నాన్నా) అని పిలిస్తే తప్పేంటి..' అని మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రు ప్రశ్నించారు. చెన్నైలో స్టాలిన్ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న పిల్లలకు ఉదయం అల్పాహార పథకం అమలు చేయాలని గతంలో తాను పలువురు ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశానని, వారంతా నిధుల కొరత పేరుతో, నిధులు సమకూర్చినా అమలు కష్టసాధ్యమనే సాకుతో పట్టించుకోలేదని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు బడి పిల్లలకు ఉదయం అల్పాహార పథకాన్ని స్టాలిన్ సమర్థవంతంగా అమలు చేసి పలువర్గాల ప్రశంసలు అందుకున్నారని ప్రశంసించారు. ఉదయం అల్పాహారంతో తమ ఆకలి తీర్చుతున్నందుకు బడిపిల్లలు, తమ ఉన్నత చదువులకు ప్రతినెలా తమ బ్యాంక్ ఖాతాలలో నగదు జమ చేస్తున్నందుకు కాలేజీలలో చదువుతున్న విద్యార్థులు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అప్పా (నాన్నా) అని పిలవటం సమంజసమేనని, తప్పేముందని జస్టిస్ చంద్రు ప్రశ్నించారు. కొంతమంది నేతలకు అప్పా అనే పిలుపు వింటేనే మంటగా ఉందని, ఇలాంటి నేతలు స్టాలిన్‌ను ఏ విధంగా సంబోధించినా పరవాలేదని జస్టిస్ చంద్రు అన్నారు. భావిభారత పౌరులైన విద్యార్థులు తమకు నచ్చిన విధంగా సంబోధించడాన్ని ఎవరూ అడ్డుకోకూడదని చెప్పారు.

# కాలిఫోర్నియా గవర్నర్ రేసులో యూఎస్ మాజీ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్..?



**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్.. 2024 నవంబర్ నెలలో జరిగిన యూఎస్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన విషయం అందరికీ తెలిసిందే. అయితే తాజాగా ఈమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై మరికొన్ని రోజుల్లోనే తన తుది నిర్ణయాన్ని వెల్లడిస్తానని కూడా ఆమె ప్రకటించారు. అంతేకాకుండా ఈమె రాబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకూడదని, ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు సమాచారం. ఆ పూర్తి వివరాలు మీకోసం. 2024 నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా కమలా హారిస్ పోటీ చేశారు. కానీ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై విజయం సాధించలేకపోయారు. ముఖ్యంగా ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లను గెలుచుకోగా.. కమలా హారిస్‌కు 226 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇలా ఘోర పరాజయం పాలైన ఆమె ఓటమి తర్వాత ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. కానీ గెలవలేమని కాదని చెప్పారు. అంతేకాకుండా స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాలంటూ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా కమలా హారిస్ అనేక కార్యక్రమాలకు హాజరు అవుతున్నారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు కూడా చేస్తున్నారు. అయితే ఇటీవలే పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కమలా హారిస్ తాను కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధం అయినట్లు సూచన ప్రాయంగా తెలిపారు. అయితే ఈ వేసవి కాలంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు కూడా ఆమె తాజాగా ప్రకటించారు. ప్రస్తుతం కాలిఫోర్నియా గవర్నర్‌గా గావిన్ న్యూసమ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే కాలిఫోర్నియా ప్రజలు అంతా దశాబ్దాలుగా డెమొక్రట్లకే మొగ్గుచూపుతున్నారు. దీంతో ఆమె ఎన్నికల్లో పోటీ చేస్తే.. కచ్చితంగా గెలుస్తానని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో కమలా హారిస్ పోటీ చేస్తే.. గెలిచినా, ఓడిపోయినా ముమ్మందు వచ్చే ఎన్నికలకు దూరంగా ఉండాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 2028లో జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకూడదని అనుకుంటున్నారట. చూడాలి మరి ముమ్మందు ఏం జరగనుంది అనేది.

## 'ఛావా' ప్రభావం : మొఘలుల దాచిన నిధి కోసం వేట



**ముంబై-నవభూమి:** బాలీవుడ్ బ్లాక్ బస్టర్ మూవీ 'ఛావా' ప్రేక్షకులపై ఎంతో ప్రభావాన్ని చూపిస్తోంది. ఈ సినిమా ప్రభావంతో మధ్యప్రదేశ్ లోని బుర్హాను పూర్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. చరిత్రను ఆధారంగా చేసుకుని తెరకెక్కించిన ఈ సినిమాలో, మొఘలులు మరాఠాలతో జరిగిన యుద్ధాల సమయంలో భారీగా విలువైన సంపదను దోచుకుని, దాన్ని బుర్హానుపూర్‌లోని ఆసిర్ గఢ్ కోటలో భద్రపరిచారని చూపించారు. సినిమాలో చూపిన ఈ సన్నివేశాన్ని నిజంగా జరిగింది అనే నమ్మకంతో, స్థానికులు కోట వద్ద రాత్రివేళల్లో భారీగా తవ్వకాలు మొదలు పెట్టారు. గుప్తనిధి ఆశతో అనేక మంది ఈ తవ్వకాల్లో పాల్గొనడం మొదలుపెట్టారు. అయితే, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఈ తవ్వకాలను తక్షణమే ఆపివేయాలని ఆదేశించారు. కోట ప్రాంతంలో అనుమతి లేకుండా తవ్వకాలు జరపడం నేరమని స్పష్టం చేస్తూ స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. %ూశ్రీంశీ =ముఃు% - కేంద్రంతో ఫైట్ : తెలంగాణ ఎంపీల సంచలనం! - సినిమాల ప్రభావం ఎంత వరకు? చలనచిత్రాలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా, ప్రజల ఆలోచనా విధానాన్ని కూడా ప్రభావితం చేసే శక్తిని కలిగి ఉంటాయి. 'ఛావా' వంటి చారిత్రక నేపథ్యంతో తెరకెక్కిన సినిమాలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తాయి. అయితే, వీటి ప్రభావం ప్రజలను నిజ జీవితంలో ఆచరణలోకి దింపేలా ఉండటంతో సమస్యలు తలెత్తుతాయి. నిజానికి చరిత్రలో నిధులు దాచివేశారని చెప్పిన దృశ్యాలు కేవలం కథానుసారం చూపించబడతాయి కానీ, వాటి ప్రామాణికతపై ఎప్పుడూ పూర్తి నిర్ధారణ ఉండదు. %ూశ్రీంశీ =ముఃు% - మహిళల పెట్టుబడుల్లో ఫ్యూచర్ ప్లాన్స్ పై ఇంట్రస్టింగ్ డేటా! - ప్రభుత్వ చర్యలు స్థానికుల తవ్వకాల విషయం తెలుసుకున్న ప్రభుత్వం, కోట పరిరక్షణ కోసం చర్యలు చేపట్టింది. పురావస్తు శాఖ అధికారులు కోట ప్రాంతాన్ని పరిశీలించి, ఎలాంటి నిధులు లేవని తెలిపారు. ఇలాంటి అపోహలకు బలై చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సినిమాలు ప్రజలను ప్రభావితం చేయడం కొత్తేమీ కాదు. కానీ, అవి కల్పిత కథలను ఆవిష్కరించేలా ఉంటే, ప్రజలు వాటిని వాస్తవంగా నమ్మి తమకు తాముగా చర్యలు తీసుకోవడం సమస్యాత్మకం అవుతుంది. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరపడం నేరమైనందున, ప్రజలు అపోహలు తొలగించుకుని చట్టబద్ధంగా వ్యవహరించాలి. చరిత్రను తెలుసుకోవడం మంచిదే కానీ, అసత్య విశ్వాసాలతో నష్టపోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## భార్యను చదువు మానేయమనడంపై కోర్టు సంచలన తీర్పు!



**న్యూఢిల్లీ-నవభూమి:** భార్యభర్తల విడాకులకు సంబంధించిన కేసుల్లో వారి వివాహం రద్దు కావడానికి పలు రకాల కారణాలుంటాయనే సంగతి తెలిసిందే. అ కారణాల్లో తాజాగా.. భార్యను చదువును ఆపమని బలవంతం చేయడం చేరిందని చెప్పొచ్చు! ఈ సమయంలో.. ఒక వ్యక్తి తన భార్యను చదువును ఆపమని బలవంతం చేయడంతో.. వారి వివాహాన్ని కోర్టు రద్దు చేసింది. అవును... తాజాగా మధ్యప్రదేశ్ హైకోర్టు ఒక వివాహాన్ని రద్దు చేసింది. ఇందులో భాగంగా... ఒక వ్యక్తి తన భార్యను చదువు ఆపమని బలవంతం చేయడం, ఆమె కలలను నాశనం చేయడంతో సమానం అని.. చదువుకొని లేదా తనను తాను మెరుగుపరుచుకోవడానికి ఇష్టపడని వ్యక్తితో జీవించమని ఒత్తిడి చేయడం మానసిక క్రూరత్వానికి సమానమని పేర్కొంది. హైకోర్టు ఇండోర్ బెంచ్.. ఒక మహిళ పిటిషన్ ఆధారంగా ఆమె వివాహాన్ని రద్దు చేస్తూ ఈ వాఖ్యలు చేసింది. ఇందులో భాగంగా... విద్య అంటే జీవితానికి సిద్ధం కావడం మాత్రమే కాదు.. అది జీవితమే అని అమెరికన్ తత్వవేత్త జాన్ డ్యూయి చెప్పిన కోట్ ను ఇక్కడ ఉదహరించింది! వివరాల్లోకి వెళ్తే... తన భర్తతో విడిపోవాలని ఓ మహిళ షాజాపూర్ జిల్లాలోని ఫ్యామిలీ కోర్టును అభ్యర్థించగా.. న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో.. ఆ మహిళ హైకోర్టులో అప్పీల్ చేసింది. తన అప్పీల్ లో 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత 2015లో షాజాపూర్ కు చెందిన వ్యక్తిని వివాహం చేసుకున్నట్లు పేర్కొంది. అయితే.. వివాహం తర్వాత ఆమె చదువు కొనసాగించాలని కోరగా.. అందుకు ఆమె అత్తమామలు అంగీకరించలేదు. భర్త కూడా తిరస్కరించారు! ఈ నేపథ్యంలో కేసు వివరాలు, ఇరువైపుల వాదనలు పరిశీలించిన తర్వాత.. ఫ్యామిలీ కోర్టు ఆదేశాలను జస్టిస్ వివేక్ రుసియా, జస్టిస్ గజేంద్ర సింగ్ లతో కూడిన డివిజన్ బెంచ్ రద్దు చేసింది. ఈ సందర్భంగా సదరు మహిళ విజ్ఞప్తిని ఆమోదించిన హైకోర్టు.. హిందూ వివాహ చట్టంలోని నిబంధనల ప్రకారం ఆమె వివాహాన్ని రద్దు చేసింది.

## మహిళా దినోత్సవం... నెలకు రూ.2,500 సాయానికి కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశరాజధానిలోని మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం అందించే 'మహిళా సమృద్ధి యోజన' పథకానికి ఢిల్లీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేఖా గుప్తా శనివారంనాడు ప్రకటించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారంనాడిక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు బీజేపీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తుందని చెప్పారు. మహిళా సంక్షేమం, మహిళా భద్రతకు తాను పనిచేస్తానని భరోసా ఇచ్చారు. ఢిల్లీలో పింక్ టాయిలెట్లు నిర్మిస్తామని ప్రకటించారు. "ఈరోజు మహిళా దినోత్సవం. మహిళలకు రూ.2,500 సాయం అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీపై ఈరోజు మంత్రివర్గం సమావేశమైంది. ఇందుకు సంబంధించిన పథకాన్ని ఆమోదించింది" అని రేఖాగుప్తా తెలిపారు. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.5,100 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. తన సారథ్యంలో ఒక కమిటీ ఏర్పాటు కానుందని, త్వరలోనే స్కీమ్ రిజిస్ట్రేషన్ ఉంటుందని, ఇందుకు సంబంధించిన పోర్టల్‌ను ప్రారంభిస్తామని చెప్పారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతినెలా మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చిన హామీకి అనుగుణంగా మహిళా సమృద్ధి యోజన పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు ఢిల్లీ మంత్రి మంజిదార్ సింగ్ సిర్సా తెలిపారు. త్వరలోనే ఒక పోర్టల్ ఏర్పాటవుతుందని, మహిళలకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. మంత్రులు కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పర్వేష్ వర్మలతో కూడిన కమిటీ ఈ స్కీమ్ విధివిధానాలను నిర్ణయిస్తుందని తెలిపారు.

# సుంకాలు తగ్గించేందుకు భారత్ ఒప్పుకుంది..: ట్రంప్



**వాషింగ్టన్- నవభూమి:** అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడానికి భారత్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. అమెరికన్ ఉత్పత్తులపై అత్యధికంగా సుంకాలు వేసే దేశంగా భారత్‌ను అభివర్ణించే ట్రంప్.. మరోసారి ఇండియా అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. భారత్‌లో అమెరికన్ వస్తువులేవీ విక్రయించడానికి వీలు లేనంత భారంగా సుంకాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పదే పదే లేవనెత్తడం, భారత్ చర్యలను బహిరంగ పరచడం వల్లే సుంకాలు తగ్గించేందుకు భారత్ అంగీకరించిందని అన్నారు. వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో టారిఫ్‌ల అంశాన్ని ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ పేర్కొన్న విషయం అందరికే తెలిసిందే. భారత్‌ను అధిక సుంకాల దేశంగా అభివర్ణిస్తూ, తమ వస్తువులపై భారీగా టారిఫ్‌లు విధిస్తోందని అన్నారు. ఇప్పుడు అమెరికాకు సమయం వచ్చిందని.. ఆయా దేశాలు ఎంత సుంకాలు విధిస్తే తాము కూడా అంతే విధిస్తామని ట్రంప్ వెల్లడించారు. ఏప్రిల్ 2 నుంచి భారత్, చైనా దేశాలపై అమెరికా సుంకాలు పెంచుతుందని, ఈ సుంకాలు అమెరికా దశను మార్చుతాయని చెప్పుకొచ్చారు. అయితే ఏప్రిల్ 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయాలని ముందుగా భావించానని.. కానీ ఏప్రిల్ ఫూల్ అనే మీమ్స్ బారిన పడడం ఇష్టం లేకే దీన్ని 2వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. భారత్ రష్యా ఆయుధాలు కొనవద్దని, అమెరికా ఆయుధాలే కొనాలని యూఎస్ వాణిజ్యమంత్రి హోవార్డ్ లుట్నిక్ అన్నారు. అలా అయితేనే భారత్, అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అమెరికా ఆయుధాలు కొనుగోలు చేస్తే అధునాతన రక్షణ వ్యవస్థలనూ అందించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి కొత్త కరెన్సీ కోసం బ్రిక్స్ ప్రయత్నిస్తే అమెరికా-భారత్ సంబంధాలు దెబ్బతింటాయని అన్నారు. తమతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అమెరికన్ దిగుమతులపై సుంకాలను తగ్గించాలని హోవార్డ్ లుట్నిక్ భారత్‌ను కోరారు. భారత్‌కు టెస్లా కార్లను తీసుకురావాలని ఎలాన్ మస్క్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం భారత్ విదేశీ కార్లపై 110 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తోంది. ఈ అంశంపై ఎలన్ మస్క్ కూడా భారత్‌పై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అయినా భారత్ సుంకాలను తగ్గించడానికి ఒప్పుకోలేదు. సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో భారత్ సర్కారు ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు, వాణిజ్య మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# వీల్‌చైర్ నిరాకరణ.. ఎయిరిండియా నిర్వాకంతో ఐసీయూలో వృద్ధురాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సేవలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇటీవలే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తనకు విరిగిపోయిన కుర్చీ ఇచ్చారంటూ పోస్ట్ పెట్టగా.. ఆ తర్వాత రెండ్రోజులకే మరో బీజేపీ నేత ఎయిర్ ఇండియా చెత్త సర్వీస్ అంటూ తన అనుభవాన్ని తెలిపారు. అయితే తాజాగా మరో యువతి కూడా ఎయిర్ ఇండియాపై విమర్శలు గుప్పించింది. తన 82 ఏళ్ల వయసు కల్గిన అమ్మమ్మ కోసం ముందుగానే వీల్‌చైర్ బుక్ చేసుకోగా.. సదరు సంస్థ నిరాకరించిందని చెప్పుకొచ్చింది. ఫలితంగా ఆమె కిందపడి తీవ్ర గాయాల పాలైందని.. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతుందని వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. 82 ఏళ్ల రాజ్ పస్రిచా.. ఆమె మనవరాలు పరౌల్ కన్వర్ మార్చి 4వ తేదీన ఢిల్లీ నుంచి బెంగళూరు వెళ్లేందుకు ఎయిర్ ఇండియాలో విమాన టికెట్లు బుక్ చేసుకున్నారు. అయితే తన అమ్మమ్మ నడవడం కష్టం కాబట్టి ఆమెకోసం ముందస్తుగానే వీల్‌చైర్ బుక్ చేశారు. ఇదంతా బాగానే ఉండగా.. విమాన సమయానికంటే రెండు గంటలు ముందుగానే విమానాశ్రయానికి చేరుకున్నారు. కానీ అక్కడి ఎయిర్ ఇండియా సిబ్బంది మాత్రం చక్రాల కుర్చీ ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో గంటసేపు అక్కడే నిలబడి వీల్‌చైర్ కోసం వేచి చూశారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో.. విమానం వెళ్లిపోతుందనే భయంతో వృద్ధురాలైన తన అమ్మమ్మను నడిపించుకుంటూనే తీసుకు వెళ్లింది పరౌల్ కన్వర్. అయితే వయసు ఎక్కువగా ఉండడంతో నడవడానికి చాలా ఇబ్బంది పడిన ఆమె మధ్యలోనే కింద పడిపోయింది. ఫలింతగా తీవ్ర గాయాలు అయ్యాయి. అయినప్పటికీ ఎయిర్ ఇండియా సిబ్బంది పట్టించుకోలేదు. దీంతో పరౌల్ గొడవ చేయగా.. మెల్లిగా వచ్చి ఆమెకు ప్రాథమిక చికిత్స అందించారు. ఆపై చక్రాల కుర్చీలో కూర్చోబెట్టి ఆమెను విమానంలో ఎక్కించారు. అయితే అప్పటికే అమ్మమ్మ ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో.. బెంగళూరులో దిగిన వెంటనే పరౌల్ తన అమ్మమ్మను ఆస్పత్రికి తరలించింది. ఈక్రమంలోనే ఆమెకు రెండు కుట్లు పడ్డాయి. కానీ ఆ తర్వాత చేసిన పలు స్కానింగ్‌లలో ఆమె మెదడులో రక్త స్రావం అవుతున్నట్లు గుర్తించి ఐసీయూలో పెట్టారు. దీంతో కుటుంబం అంతా తీవ్ర మనస్తాపం చెందుతున్నట్లు చెబుతూ.. పరౌల్ కన్వర్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అలాగే ఈ ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిలి ఏవియేషన్‌కు, ఎయిరిండాకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. దీనిపై స్పందించిన ఎయిర్ ఇండియా.. బాధితురాలు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై విచారణకు పూర్తి వివరాలు అందించాలని పరౌల్ కన్వర్‌ను అభ్యర్థించారు. దర్యాప్తు అనంతరం బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

# నానా పటేకర్‌పై ముంబై కోర్టు సంచలన తీర్పు



**ముంబై-నవభూమి:** సీనియర్ నటుడు నానా పటేకర్ తనను వేధించాడంటూ నటి తనూశ్రీ దత్తా సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలతో ఆయన అభిమానులు, ఇతర యావత్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. సీనియర్ నటుడు నిజంగా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారా? అంటూ షాకయ్యారు. పైగా తనూశ్రీ దత్తా ఘటన జరిగిందని చెబుతున్నా దానికి సరైన ఆధారాలను కోర్టుకు సమర్పించడంలో విఫలమైంది. దీంతో చాలా మంది దీనిని నమ్మలేదు. ఇది వ్యక్తిగత కక్ష సాధింపుగా దీనిపై ముంబై మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. తాజాగా ముంబై హైకోర్టు ఈ కేసులో బిగ్ ట్విస్ట్ ఇచ్చింది. తాజా పరిణామం ప్రకారం.. నానా పటేకర్ పై నటి తనుశ్రీ దత్తా చేసిన మీటూ ఆరోపణలను విచారణకు స్వీకరించడానికి ముంబై కోర్టు నిరాకరించింది. ఈ ఫిర్యాదు నిర్ణీత కాలపరిమితిలో ఇవ్వలేదు.. అందువల్ల ఇది విచారణకు ఆమోదయోగ్యం కాదని కోర్టు ప్రకటించడం సంచలనమైంది. చట్ట ప్రకారం మూడేళ్ల లోపు ఫిర్యాదు చేస్తేనే కోర్టు విచారించగలదు.. పదేళ్ల నాటి ఘటనను విచారించడం కుదరదని ముంబై కోర్టు జడ్జి తీర్పును వెలువరించారు. పూర్తి వివరాల్లోకి వెళితే...2018లో తనూశ్రీ నానాపై కేసు పెట్టింది. వాస్తవ ఘటన 2008లో హార్న్ ఓకే ప్లీజ్ సినిమా కోసం ఒక పాట చిత్రీకరణ సమయంలో జరిగినట్లు తనూశ్రీ దత్తా ఫిర్యాదులో పేర్కొంది. అక్టోబర్ 2018లో దాఖలు చేసిన తన ఫిర్యాదులో పాట చిత్రీకరణ సమయంలో నానా పటేకర్ సహా అతడితో పాటు ఉన్న మరో ముగ్గురు తనను వేధించారని తనూశ్రీ ఆరోపించారు. ఈ ఆరోపణలు దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించాయి. భారతదేశంలో #%MeToo% ఉద్యమంలో ఇది పెద్ద కుదుపు. తనూశ్రీ దత్తా బహిరంగ ఆరోపణల తర్వాత చాలా మంది కథానాయికలు ఈ వేదికపై తమకు జరిగిన అన్యాయాలపై ఆరోపించారు. %ూశ్రీంశీ =ముఃు% - ఏండ్లకు ఏండ్లు కాపురం చేసి రిలీఫ్ అంటే ఎలా? అయితే నానా పటేకర్ పై విచారణలో ముంబై కోర్టు ఈ ఫిర్యాదును స్వీకరించలేమని వ్యాఖ్యానించింది. ఫస్ట్ క్లాస్ (అంధేరి) జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎన్.వి. బన్సల్, ఈ సంఘటన జరిగి 10 సంవత్సరాలకు పైగా గడిచిన తర్వాత ఫిర్యాదు దాఖలు చేసారని, ఇది భారతీయ చట్టం ప్రకారం... కాలం పరంగా పరిమితి దాటిపోయిందని పేర్కొన్నారు. భారత శిక్షాస్మృతి ప్రకారం, సెక్షన్లు 354 (నమ్రతను దెబ్బతీసే ఉద్దేశ్యంతో దాడి లేదా క్రిమినల్ బలవంతం), 509 (ఒక మహిళను అవమానించడం) రెండూ మూడు సంవత్సరాల పరిమితి కాలానికి లోబడి ఉంటాయి. క్రిమినల్ నేరాలపై సత్వర దర్యాప్తు, విచారణను నిర్ధారించడానికి పరిమితి కాలం చాలా కీలకమని కోర్టు నొక్కి చెప్పింది. ఫిర్యాదు ఎందుకు ఆలస్యమైందో వేగంగా ఎందుకు ఫిర్యాదు చేయలేదో కూడా కోర్టు ప్రశ్నించింది. సరైన కారణం లేకుండా ఇంతటి జాప్యాన్ని అనుమతించడం వల్ల సమానత్వం సూత్రాలు, చట్టం నిజమైన స్ఫూర్తి దెబ్బతింటుందని మేజిస్ట్రేట్ ఆందోళన వ్యక్తం చేశారు. పేర్నికి బిగ్ రిలీఫ్ దర్యాప్తులో భాగంగా పోలీసులు 2019లో బి-సారాంశం రిపోర్ట్ ను దాఖలు చేశారు. కానీ వారి దర్యాప్తులో తనూశ్రీ దత్తా వాదనలకు మద్దతు ఇచ్చే ఆధారాలు ఏవీ లభించలేదని పేర్కొన్నారు. పోలీసులు కూడా అది తప్పుడు ఎఫ్ఐఆర్ అని తేల్చారు. దీనికి ప్రతిస్పందనగా తనూశ్రీ దత్తా ఒక నిరసన పిటిషన్ దాఖలు చేస్తూ బి-సారాంశాన్ని తిరస్కరించాలని, తన ఆరోపణలపై తదుపరి దర్యాప్తును కొనసాగించాలని కోర్టును కోరారు. అయితే ఈ విషయం చట్టానికి లోబడి లేదని, ఈ కేసులో మరింత ముందుకు సాగలేమని కోర్టు తేల్చింది. ఈ తీర్పుతో తనూశ్రీ అబద్ధపు వాదనలను కోర్టు అధికారికంగా ధృవీకరించినట్టయిందని పరిశ్రమ ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారు. కొన్నేళ్ల తర్వాత నానా పటేకర్ పై తనూశ్రీ ఫిర్యాదు చేయడం వెనక వేరే ఉద్దేశాలను కూడా నెటిజనులు ఇప్పుడు మరోసారి చర్చిస్తున్నారు.

## రిహార్సల్ సమయంలో సైకిల్ తొక్కిన బాలుడిపై పోలీస్ ప్రతాపం..



**అహ్మదాబాద్:** సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ప్రధాని మోదీ శుక్రవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో దీనికి ముందు రోజు పీఎం కాన్వాయ్ వెళ్లడం కోసం సూరత్‌లో రిహార్సల్ నిర్వహించారు. అయితే ఈ విషయం తెలియని 17 ఏళ్ల యువకుడు రతన్ చౌక్ వద్ద సైకిల్ తొక్కుకుంటూ వెళ్లాడు. పోలీసులు వారించడంతో వెనక్కి వెళ్లేందుకు ప్రయత్నించాడు. అక్కడున్న పోలీస్ అధికారి ఆ యువకుడిపై తన ప్రతాపం చూపాడు. అతడి జుట్టుపట్టుకుని లాగడంతోపాటు తల, చెంపపై కొట్టాడు. ఆ తర్వాత మైనర్ బాలుడ్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొన్ని గంటలపాటు పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. దీంతో ఆ యువకుడు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.
కాగా, రాత్రి 9.30 గంటల తర్వాత ఆ యువకుడ్ని పోలీసులు విడిచిపెట్టారు. దీంతో అతడు ఏడుస్తూ ఇంటికి చేరుకున్నాడు. పోలీసులు తనను అకారణంగా కొట్టారని, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని తన కుటుంబ సభ్యులకు చెప్పాడు. ఈ విషయం తెలిసి ఆ బాలుడి కుటుంబం ఆందోళన చెందింది. మరోవైపు ఆ బాలుడ్ని పోలీస్ అధికారి కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీస్ అధికారి తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. బాలుడ్ని కొట్టిన ఎస్ఐ బీఎస్ గాధ్వీపై చర్యలు చేపట్టారు. మోర్బి జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయనను కంట్రోల్ రూమ్‌కు బదిలీ చేసినట్లు డీసీపీ తెలిపారు. అలాగే ఆ పోలీస్ అధికారి వేతనం పెంపును కూడా ఏడాది పాటు నిలిపివేసినట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## కోమాలో ఉన్నట్లు చెప్పి డబ్బులు వసూల్ చేశారు..



**భోపాల్-నవభూమి:** మధ్యప్రదేశ్‌లో వింత ఘటన జరిగింది. ఆస్పత్రి ఐసీయూలో కోమాలో ఉన్న వ్యక్తి.. అకస్మాత్తుగా బయటకు వచ్చి హంగామా చేశాడు. ఆ రాష్ట్రంలోని రత్లాం పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. తన భర్త కోమాలో ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు తనను తప్పుదోవ పట్టించాయని అతని భార్య ఆరోపించింది. చికిత్స కోసం అదనపు డబ్బు కావాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నది. ఆస్పత్రిలోని ఐసీయూ నుంచి బయటకు వచ్చిన వ్యక్తికి చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. రత్లాంలోని గీతా దేవి ఆస్పత్రిలో ఓ వ్యక్తిని అడ్మిట్ చేశారు. ఐసీయూలో ఉన్న అతని చికిత్స కోసం 50 వేలు డిమాండ్ చేశారు. తొలుత ఆ సొమ్ము డిపాజిట్ చేశానని అతని భార్య చెప్పింది. కొన్ని రోజులకు తన భర్త కండీషన్ మరింత దిగజారిందని ఆస్పత్రి వర్గాలు చెప్పాయని, అతను కోమాలోకి వెళ్లాడని, మరింత డబ్బు కావాలని ఆస్పత్రి డిమాండ్ చేసినట్లు ఆమె తెలిపింది. లక్ష రూపాయలతో ఆ పేషెంట్ భార్య తిరిగి రాగానే.. ఆస్పత్రి బయట నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఐసీయూలో ఉన్న వ్యక్తి.. నడుచుకుంటూ బయటకు వచ్చి ఆస్పత్రి బయట ధర్నా చేశాడు. డబ్బు కోసం ఆస్పత్రి తనను ఐసీయూలో పెట్టిందని ఆ వ్యక్తి ఆరోపించాడు. కేవలం షార్ట్ మీదే బయటకు వచ్చిన అతను.. ముక్కుకు ట్యూబ్‌తో అలాగే రోడ్డుమీదకు వచ్చేశాడు. ఈ ఘటనకు చెందిన వీడియో వైరల్ అయ్యింది. సోషల్ మీడియాలో ఆస్పత్రిపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటన పట్ల దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఫ్రీ మూమెంట్ తొలిరోజే మణిపూర్‌లో నిరసనలు.. భద్రతా దళాలతో కుకీల ఘర్షణ



**ఇంఫాల్-నవభూమి:** జాతుల ఘర్షణతో రగులుతున్న మణిపూర్‌లో శనివారం నుంచి ఫ్రీ మూమెంట్ అమలులోకి వచ్చింది. అయితే తమకు ప్రత్యేక పరిపాలన నెరవేరే వరకు స్వేచ్ఛగా తిరిగేందుకు అనుమతించవద్దని కుకీలు డిమాండ్ చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాలో పలు చోట్ల నిరసనలు జరిగాయి. కుకీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో భద్రతా దళాల రక్షణ మధ్య నడిపిన రవాణా బస్సులను నిరసకారులు అడ్డుకున్నారు. వాహనాలపైకి రాళ్ళు రువ్వారు. పలు చోట్ల రోడ్లను బ్లాక్ చేసేందుకు ప్రయత్నించారు. గో బ్యాక్ అని నినాదాలు చేశారు. కాగా, కుకీ నిరసనకారులను చెదరగొట్టేందుకు భద్రతా దళాలు ప్రయత్నించాయి. ఈ సందర్భంగా ఘర్షణలు జరిగాయి. పలు చోట్ల భద్రతా సిబ్బంది లాఠీచార్జ్ చేశారు. ఈ సంఘటనల్లో కొందరు కుకీ మహిళలు గాయపడ్డారు. ఈ ఘర్షణలకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మరోవైపు మణిపూర్‌లో ఏడాదిన్నరపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు కొనసాగాయి. వందలాది మంది మరణించారు. ఇళ్లు కోల్పోయిన వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వారి కోసం భద్రతా దళాల రక్షణలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరిలో సీఎం ఎన్ బీరేన్ సింగ్ రాజీనామా చేశారు. దీంతో మణిపూర్‌లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించింది.



## విడాకుల విషయంలో తొలిసారి స్పందించిన నిహారిక.. తెగ పశ్చాతాపపడుతుందిగా..!

మెగా బ్రదర్ నాగబాబు ముద్దుల కూతురు నిహారిక గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఈ అమ్మడు యాంకర్‌గా ఇండస్ట్రీకి వచ్చి ఆ తర్వాత హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది.అయితే నిహారికకి ఒక్క సినిమా కూడా మంచి హిట్ అందించలేకపోయింది. ఇక నటిగా మంచి గుర్తింపు రావడం లేదని భావించిన నిహారిక నిర్మాతగా సినిమాలు చేయడం ప్రారంభించింది. ఈ మధ్య కమిటీ కుర్రాళ్లు అనే సినిమా చేయగా, ఈ మూవీ సూపర్ హిట్ అయింది. దీంతో ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు నిర్మాతగా మరి సినిమాలను కూడా నిర్మించాలని నిహారిక భావిస్తుంది.అయితే నిహారిక సినీ బ్యాక్‌గ్రౌండ్ లేని వ్యక్తి అయిన జొన్నలగడ్డ వెంకట చైతన్య అనే కుర్రాడిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి పెళ్లి డెస్టినేషన్ వెడ్డింగ్ పద్ధతిలో చాలా అట్టహాసంగా జరిగింది. అయితే వీరి వైవాహిక జీవితం రెండేళ్లకే ముగిసిపోయిందని చెప్పాలి. పెళ్లైన రెండు సంవత్సరాలకి విడాకులు తీసుకుని ఎవరి దారులు వారు చూసుకున్నారు. విడాకుల ప్రకటన తర్వాత వీరి విడాకులకి కారణం ఏమై ఉంటుందా అని పలువురు పలు రకాల చర్చలు జరిపారు. అయితే విడాకులు తీసుకున్న అనంతరం నిహారిక తిరిగి సినిమా ఇండస్ట్రీలో బిజీగా గడుపుతుంది. హీరోయిన్‌గా మంచి హిట్ కొట్టాలనే కసితో ఉంది.తాజాగా నిహారిక తన విడాకులపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ అమ్మాయికైన బాధాకరమైన అనుభవం అంటూ నిహారిక స్పష్టం చేసింది. పెళ్లి బంధంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎవరు కూడా విడాకుల గురించి ఆలోచించరు. కొన్ని సార్లు కొన్ని పరిమాణాలు వేరుగా ఉండడం,





## ప్రీతి జింతా వారసురాలు సొట్ట బుగ్గ నవ్వులు తాప్సీ పన్ను

తాప్సీ పన్ను పరిచయం అవసరం లేదు. సౌత్, నార్త్ పరిశ్రమల్లో సుదీర్ఘ కెరీర్ ని సాగించిన తాప్సీ, ఇటీవల ప్రయోగాత్మక కథాంశాలతో నటిగా మంచి పేరు తెచ్చుకుంది. మును ముందు తన పంథాను వీడకుండా, నాయికా ప్రధాన పాత్రల్లో నటిస్తోంది. ఇటీవలే తన విదేశీ ప్రియుడు మాథియాస్ బోని పెళ్లాడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సంసార సాగరంలో సరిగమల్ని ఆస్వాధిస్తూనే, సినిమా కెరీర్ ని చక్కదిద్దుతోంది. తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో తాను బాలీవుడ్ లోకి రావడానికి కలిసొచ్చిన ఓ అంశం గురించి మాట్లాడింది. సీనియర్ బ్యూటీ ప్రీతి జింతాతో పోలిక ఉండటం వల్లే తాను బాలీవుడ్‌లోకి వచ్చానని, ప్రీతితో సమానంగా కనిపించడం వల్లే తాను ఆ అంచనాలకు తగ్గట్టుగా నటించాల్సి వచ్చిందని తాప్సీ పన్ను వెల్లడిం చింది. నిజమే.. తాప్సీ నవ్వితే సొట్టబుగ్గలు కనిపిస్తాయి. ఆ అందమైన రింగుల జుత్తు, రంగు రూపం పరంగా ప్రీతి జింతాతో పోలికలు ఉన్నా యి. గ్లామర్ ఎలివే షన్ లోను ఆ ఇద్దరి మధ్యా సారూప్యతలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు డ్యాషింగ్ లేడీ పాత్రలతో ప్రీతిని మించిపోతోంది తాప్సీ. ఇక తన కెరీర్ జర్నీలో ఆరంభం బొద్దుగా కనిపించిన తాప్సీ ఇటీవల పూర్తి జీరో సైజ్ తో ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా తాప్సీ షేర్ చేసిన ఫోటోషూట్ లో మైనస్ (జీరో కంటే తక్కువ)లో కనిపించి బిగ్ షాకిచ్చింది. ఈ ఫోటోగ్రాఫ్స్ చూశాక.. జీరో సైజ్‌లో బెబో కరీనానే కొట్టేస్తోంది! అంటూ అభిమానులు జోరుగా కామెంట్లు చేస్తున్నారు.

## వివక్ష ఇంకా కొనసాగుతోంది... శృతి హాసన్ సంచలన వ్యాఖ్యలు




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ద్వారా సెలబ్రిటీలు ఆడవారి గొప్పతనం గురించి షేర్ చేస్తున్నారు. హీరోయిన్స్ మాత్రమే కాకుండా హీరోలు దర్శక నిర్మాతలు సైతం మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్‌లు షేర్ చేస్తున్నారు. ఈ సమయంలో హీరోయిన్ శృతి హాసన్ చేసిన పోస్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆడవారు ఒకప్పుడు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నారు, ఇప్పటికి చాలా సమస్యలను ఎదుర్కొంటున్న ఆడవారు ఉన్నారు. నా తల్లి హీరోయిన్‌గా ఉన్న సమయంలో పడ్డ ఇబ్బందుల గురించి ఎన్నో సార్లు చెప్పింది. ఆమె నెలసరి సమయంలోనూ ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు చెప్పుకొచ్చింది. తమన్నా సినిమా ఇండస్ట్రీలో మహిళల హక్కులు ఎలా హరించారు అనే విషయాలను తన తల్లి సారికతో పాటు ఎంతో మంది సీనియర్ నటీమనులు చెప్పినట్లు శృతి హాసన్ తన పోస్ట్‌లో పేర్కొంది. సమానత్వంకు చాలా దూరంలో పరిస్థితులు ఉండేవి. మహిళలకు సెట్స్‌లోనే కాకుండా అన్ని చోట్ల చాలా తక్కువ ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఇవ్వబడేది. రుతుస్రావం సమయంలో నిషిద్ధ మనుషులుగా చూసేవారే విషయాన్ని కూడా అమ్మ తనతో చాలా సార్లు చెప్పుకొచ్చింది. ఆ రోజుల్లో రుతుస్రావం గురించి కనీసం బయటకు చెప్పే పరిస్థితి ఉండేది కాదట. ఆ విషయం గురించి మాట్లాడకుండా ఇబ్బందులు పడుతూనే షూటింగ్‌లో పాల్గొన్న సందర్భాలు చాలానే ఉండేవట అని శృతి హాసన్ తెలియజేసింది. అప్పటి పరిస్థితులతో పోల్చితే కాస్త మార్పు వచ్చింది. ఇప్పుడు మహిళలు రుతుస్రావం గురించి బహిరంగంగా మాట్లాడే అవకాశం ఉంది. ఆ విషయంపై స్వేచ్ఛగా మాట్లాడే అవకాశంను నేటి తరం కల్పించారు. ఇప్పుడు ఆడవారు ఆరోగ్యం బాగాలేదు, షూటింగ్ లో పాల్గొనలేను అంటే అర్థం చేసుకుంటారు. ఆ విషయంలో కాస్త ఊరట కలిగినా ఇతర కొన్ని విషయాల్లో ఇప్పటికీ ఆడవారికి, మగవారికి మధ్య వ్యత్యాసం చాలా ఉంది. సమానత్వం అనేది సోషల్ మీడియాకే పరిమితం అవుతుంది అంటూ శృతి హాసన్ అసహనం వ్యక్తం చేసింది. ఇండస్ట్రీతో పాటు అన్ని రంగాల్లోనూ ఆడవారికి సమానమైన గౌరవం దక్కే రోజులు రావాలని ఆమె కోరుకుంది. %సూశ్రీంశీ =ముం% – మైత్రి వారి 'కిస్ కిస్ కిస్సిక్' ఇక శృతి హాసన్ సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ సి ని వ గా లో

## ఆ హీరో కూడా పిఠాపురం తాలూకాలా!



పవన్ కళ్యాణ్ తొలిసారి పిఠాపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నేపథ్యంలో పీకే పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో నిలిచిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ కి ఓట్లు వేసినవారితో పాటు, ఆయన అభిమానులు, జనసైనికులు అంతా పిఠాపురం తాలుకా అంటూ బైక్ ల మీద, కార్లు మీద స్టిక్కిరింగ్ చేయించుకుని ఏ రేంజ్ లో చక్కెర్లు కొట్టారో తెలిసిందే. ఆ రకంగా ఏపీలో పిఠాపురం కూడా బాగా వెలుగు లోకి వచ్చింది. దేశ వ్యాప్తంగా పిఠాపురం ఫేమస్ గా మారింది. పిఠాపురాన్ని అంతర్జాతీయంగా ట్రెండ్ చేస్తామంటూ అభిమానలు ధీమాగా ఉన్నారు. అయితే ఇప్పుడీ క్రేజ్ ని ఎనర్జిటిక్ స్టార్ రామ్ ఎన్ క్యాష్ చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం రామ్ హీరోగా మహేష్ బాబు. పి దర్శకత్వంలో మైత్రీమూవీ మేకర్స్ ఓ సినిమా నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ఆన్ సెట్స్లో ఉంది. ఇంకా ఈ సినిమాకి టైటిల్ ఖరారు కాలేదు. ప్రేమ ఎప్పుడూ వ్యాపారంలా మారకూడదు : తమన్నా ఈ నేపథ్యంలో ఆంధ్రా కింగ్ తాలూకా అంటూ ఓ టైటిల్ వెలుగులోకి వస్తోంది. సినిమా స్టోరీకి..రామ్ పాత్రకి ఈ టైటిల్ పక్కాగా యాప్ట్ అవుతుంది. దీంతో మేకర్స్ ఈ టైటిల్ ను సీరియస్ గా పరిశీలి స్తున్నారుట. ఇదే టైటిల్ పెడితే గనుక టైటిల్ ట్రెండింగ్ లో నిలుస్తుంది. సినిమాకి మంచి బజ్ వస్తుంది. పవన్ కళ్యాణ్ కు ఇండస్ట్రీ నుంచి కూడా మంచి ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. యూత్ స్టార్ నితిన్ పవన్ కళ్యాణ్ కు వీరాభిమాని. ఇలాంటి అభిమానులెంతో మంది ఆయనకు ఉన్నారు. ఇదే టైటిల్ రామ్ సినిమాకి కూడా పెట్టుకుంటే? ఆయన కూడా అభిమానిగా మారినట్లే. మరేం జరుగుతుందన్నది చూడాలి. ఇందులో రామ్ సాగర్ అనే యుకుడి పాత్ర పోషిస్తున్నాడు. అతడు ప్రేమించిన అమ్మాయి మహాలక్ష్మి అంటే భాగ్య శ్రీ బోర్సే. అన్ని పనులు పూర్తి చేసుకుని ఇదే ఏడాది సినిమా రిలీజ్ కానుంది.

## జటాధర: పవర్ఫుల్ సోనాక్షి వచ్చేసింది




బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా తన కెరీర్‌లో తొలిసారిగా టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. ఇప్పటి వరకు కమర్షియల్ చిత్రాల్లో ఎక్కువగా కనిపించిన ఆమె, ఈసారి పూర్తిగా భిన్నమైన కథను ఎంచుకుంది. పౌరాణిక నేపథ్యంలో తెరకెక్కుతున్న సూపర్‌నేచురల్ థ్రిల్లర్ జటాధర చిత్రంతో ఆమె తెలుగు ప్రేక్షకులను అలరించబోతోంది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మేకర్స్ ఆమె ఫస్ట్ లుక్ విడుదల చేయడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. సినిమా ఫస్ట్ లుక్ చూస్తే, సోనాక్షి పాత్ర ఎంతో పవర్ఫుల్ అని స్పష్టంగా అర్థమవుతోంది. ఆమె వేషధారణ, మంత్రతంత్రాల నేపథ్యంలో ఉండే పౌరాణికమైన లుక్, కళ్లలో ఓ భయంకరమైన ఆలోచన కనిపించేలా తీర్చిదిద్దారు. సాధారణమైన కమర్షియల్ గ్లామర్ రోల్స్ కంటే భిన్నంగా, భయపెట్టే పాత్రలో ఆమె కనిపించడం సినిమాపై మరింత క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది.బాలీవుడ్‌లో దబాంగ్ సినిమాతో తెరంగేట్రం చేసినప్పటి నుంచి సోనాక్షి తన అభినయంతో మంచి పేరు సంపాదించుకుంది. కమర్షియల్ సినిమాలు చేస్తూనే, లూటేరా లాంటి పాత్రలతో నటిగా తనను తాను నిరూపించుకుంది. ఇప్పుడు తెలుగులో తొలి సినిమా కోసం అలాంటి విభిన్నమైన కథనే ఎంచుకోవడం విశేషం. ఓవైపు పౌరాణికత, మరోవైపు సూపర్‌నేచురల్ థ్రిల్లర్ మిక్స్ అయిన ఈ చిత్రం, తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే అవకాశం ఉంది. ఈ చిత్రానికి వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. మౌంట్ అబూ ప్రాంతంలో మార్చి 10న మొదలయ్యే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కోసం అంతా సిద్ధమవుతోంది. ఉమేష్ బన్సాల్, శివిన్ నారంగ్, అరణ్య అగర్వాల్, ప్రేరణ అరోరా, నిఖిల్ నందా సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కనుంది. తెలుగు సినిమాకు ఇటీవల పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు వస్తోంది. తెలుగు పరిశ్రమలో మిథాలజికల్ థ్రిల్లర్స్‌కు ఉన్న క్రేజ్ దృష్ట్యా, ఈ సినిమా కూడా భిన్నమైన కథతో ముందుకు వస్తే, ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతుందనే నమ్మకం ఉంది. టెక్నికల్ గా హై స్టాండర్డ్స్‌లో ఉండేలా ప్లాన్ చేయడం, విజువల్స్ మీద ఎక్కువగా ఫోకస్ పెట్టడం వల్ల 'జటాధర' సినిమా మరింత వేరే లెవెల్‌కు వెళ్లే అవకాశం ఉంది.

## మెగాస్టార్ కోసం వైజాగ్‌లో వేడి వేడిగా!




మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనీల్ రావిపూడి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా వేసవిలో మొదలవుతుందని ఇప్పటికే చిరంజీవి ప్రకటించారు. ప్రస్తుతం అనీల్ అండ్ కో వైజాగ్ లో ఉంది. టీమ్ అంతా స్క్రిప్ట్ పనుల్లో బిజీ అయ్యారు. వైజాగ్ హోటల్ లో కూర్చుని కథలు రాసుకోవడం అనీల్ కి ఎప్పటి నుంచో ఉన్న అలవాటు. డైరెక్టర్ కాకముందు నుంచి వైజాగ్ లో నే తన కథలు మొదల య్యాయని చాలా సందర్భాల్లో చెప్పాడు. కథలు రాసుకోవడం కోసం విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికీ వైజాగ్ లో అదే హోటల్ లో కూర్చుని రాస్తున్నాడు. వైజాగ్ లో ఓవైబ్ ఉందని అందుకే అక్కడ కలం పెడితే పరుగులు పెడుతుందన్నది అనీల్ నమ్మకం. ఈసినిమా కోసం కూడా పాతటీమ్ రైటింగ్ టీమ్ నే యధా విధిగా కొనసాగిస్తున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు పనిచేసిన రైటర్స్ టీం అంతా స్క్రిప్ట్‌పై వర్క్ చేస్తున్నారు. అనిల్ రావిపూడి కాకుండా మరో పది మంది రచయితల బృందం అతనితో పాటే ఉంది. ఏప్రిల్ చివరికల్లా బౌండెడ్ స్క్రిప్ట్ రెడీ అవుతుందని తెలిసింది. అనిల్ రావిపూడి ఈ సినిమా కోసం తన కోర్ టెక్నికల్ టీమ్‌ని రిపీట్ చేయాలని నిర్ణయించుకున్నాడు. భీమ్స్ సంగీత దర్శకుడిగా కొనసాగుతున్నాడు. అలాగే సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకుంటారు. తమ్మిరాజు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అలాగే సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు పనిచేసిన డైరెక్షన్ టీమ్ అంతా యధావిధిగా చిరంజీవి సినిమా కోసం పనిచేయనుంది. ఇదికూడా పక్కా కామెడీ ఎంటర్ టైనర్ అని ముందే చెప్పేసారు. కాబట్టి కథ పరంగా ఏదో అద్భుతం అని ఊహించాల్సిన పనిలేదు. రొటీన్ కథనే అనీల్ గొప్పగా చెప్పడంలో నేర్పరి. అతడి సక్సస్ సీక్రెట్ కూడా అదే. మేలో మెగాస్టార్‌పై ఓ పాట చిత్రీకరించి జూన్‌లో టాకీ పార్ట్‌ను ప్రారంభిం చనున్నారుట.

## ఐపీఎల్ టికెట్లపై తప్పుడు వార్తలు.. స్పందించిన హెచ్‌సీఏ అధ్యక్షుడు



**న్యూఢిల్లీ–నవభూమి:** ఐపీఎల్ 2025కి సంబంధించిన మ్యాచ్ టికెట్లన్ని అమ్ముడుపోయాయని.. క్రికెట్ అసోసియేషన్ నిర్వాహకులు బ్లాక్‌లో అమ్ముకోవడం వలనే ఇలా జరిగిందంటూ మీడియా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు (హెచ్‌సీఏ) అర్శనపల్లి జగన్‌మోహన్ రావు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో.. ముంబైలో జరిగే మ్యాచ్‌కు టిక్కెట్లు అమ్ముడుపోతే హెచ్‌సీఏకు ఏం సంబంధం అంటూ ఆయన మీడియాను ప్రశ్నించారు. అలాగే హైదరాబాద్ మ్యాచ్ టిక్కెట్లను విక్రయించేది బుక్‌మై షోలో కాదని.. జొమాటోకి చెందిన డిస్ట్రిక్ యాప్‌లో అని తెలిపాడు. సన్‌రైజర్స్ ఆడే తొలి రెండు మ్యాచ్‌ల టిక్కెట్లు ఇప్పటికే డిస్ట్రిక్ యాప్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. టికెట్ల విషయంలో మిడిమిడి జ్ఞానం, సమాచారంతో వార్తలు ప్రసారం చేసి అభిమానులను ఆందోళనకు గురి చేయవద్దని వెల్లడించారు.అలాగే ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్లపై అధికారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌ది ఉంటుందని హెచ్‌సీఏ ఉండదని.. బీసీసీఐ, హెచ్‌సీఏ ఐపీఎల్ ఏర్పాట్లను పరిశీలిస్తుంది కానీ టిక్కెట్లు విక్రయించదని తెలిపాడు. ఉద్దేశపూర్వకంగా హెచ్‌సీఏ ప్రతిష్ఠను మసకబారిస్తే ఉపేక్షించేది లేదు. దేశంలోనే హెచ్‌సీఏను ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం. ఐపీఎల్ టిక్కెట్ల దందా అని హెచ్‌సీఏపై తప్పుడు వార్తలు ప్రసారం చేసిన చానెళ్లకు లీగల్ నోటీసులిస్తాం. కొందరిచ్చే తప్పుడు సమాచారంతో హెచ్‌సీఏపై బురదజల్లితే న్యాయపరంగా చర్యలు తీసుకొంటాం అంటూ జగన్ మోహన్ వార్నింగ్ ఇచ్చాడు.టీటీడీ విడుదల చేసే రూ.300ల టిక్కెట్లు వెంటనే అయిపోతే ఇలానే వ్యవహరిస్తారా?. తక్కువ ధర టిక్కెట్లను విద్యార్థులు, యువతలో ఎక్కువ డిమాండ్ ఉంటుంది

## వర్షంవల్ల ఫైనల్ మ్యాచ్ రద్దయితే విజేతగా నిలిచేదెవరు..?



**న్యూఢిల్లీ–నవభూమి:** బిగ్ ఫైట్ కు టీమిండియా సిద్ధమైంది. ఆదివారం ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ తో తలపడనుంది. గ్రూప్ దశ నుంచి ఓటమి అనేదే లేకుండా ఫైనల్‌కు దూసుకొచ్చిన రోహిత్ సేన.. ఇంకొక్క మ్యాచ్ గెలిస్తే ట్రోఫీని సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే గ్రూప్ దశలో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా న్యూజిలాండ్‌ను ఓడించింది. ఫైనల్‌లో కూడా అదే పెర్ఫార్మెన్స్‌ను రిపీట్ చేయాలని రోహిత్ సేన భావిస్తోంది.అచ్చొచ్చిన దుబాయ్‌లో అదరగొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే వరుణుడు ఇప్పుడు రెండు జట్లను కలవరపెడుతున్నాడు. ఒకవేళ వర్షం కారణంగా ఫైనల్ మ్యాచ్ రద్దయితే వర్షం పడితే ఛాంపియన్‌గా ఎవరిని ప్రకటిస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా ఇప్పటివరకైతే ఫైనల్ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఎదురయ్యే పరిస్థితి లేదని వాతావరణ నిపుణులు అంటున్నారు. పూర్తిగా 100 ఓవర్ల మ్యాచ్ సాధ్యమేనని చెబుతున్నారు.అయితే దుబాయ్‌లో ఈ మధ్య వాతావరణం అంచనాలకు అందని విధంగా మారిపోతోంది. ఈ నేపథ్యంలో ఒకవేళ వర్షం కురిసి మ్యాచ్ రద్దయితే పరిస్థితి ఏమిటి..? ఏ జట్టును విజేతగా ప్రకటిస్తారు..? వర్షం కారణంగా మ్యాచ్ రద్దవడం భారత్‌కు ప్లస్సా.. మైనస్సా..? అనే చర్చలు ఇప్పుడు ఊపందుకున్నాయి. అయితే ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ ఆదివారం మ్యాచ్ సాధ్యం కాకపోతే సోమవారం నిర్వహిస్తారు.

## చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ రిటైర్ అవుతాడా?




**దుబాయ్–నవభూమి:** చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఒకవేళ ఇండియా ఓడిపోతే.. రోహిత్ శర్మ భవిష్యత్తు ఏంటన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ ఫైనల్లో ఇండియా ఓడిపోతే, కెప్టెన్ రోహిత్ శర్మ .. వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి సంబంధించిన కథనాన్ని ఓ మీడియా రాసింది. ఇటీవల ఆస్ట్రేలియా సిరీస్‌లో ఓటమితో రోహిత్ తీవ్ర వత్తిడికి లోనైన విషయం తెలిసిందే. అయితే ఆదివారం జరిగే సీటీ ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఇండియా ఢీకొట్టనున్నది. ఫైనల్లో ఒకవేళ ఇండియా గెలిస్తే, అప్పుడు రోహిత్ శర్మ తన కెరీర్‌ను మరింత కాలం పొడిగించే అవకాశాలు ఉన్నాయని ఆ రిపోర్టులో పేర్కొన్నారు. 2024లో టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలు.. ఆ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేశారు. కేవలం రెండు ఫార్మాట్లు ఆడేందుకు మాత్రమే ఆసక్తి చూపారు. అయితే చాంపియన్స్ ట్రోఫీ తర్వాత మళ్లీ జూన్‌లో ఇంగ్లండ్‌లో ఇండియా పర్యటిస్తుంది. ఆ తర్వాత భారత్ పాల్గొనే అతిపెద్ద వన్డే టోర్నమెంట్ దగ్గర్లో ఏదీ లేదు. మళ్లీ 2027లో వన్డే వరల్డ్‌కప్ జరగనున్నది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**